సంపుటము - VIII
నెం. 3

22 డిసెంబరు, 1993
బుధవారము,
(శక సం. 1915,
పుష్య - 1)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక

పేజి.నెం.

1. ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు .. 173

2. సభా కార్యక్రమము. .. 199

3. సభా సమక్షంలో ఉంచిన పత్రం .. 200

4. ప్రభుత్వ ప్రతిపాదనలు: .. 200

1. ప్రభుత్వ లెక్కల సమితిలో ఏర్పడిన ఖాళీని భర్తీ చేయుటకు ఒక సభ్యుని ఎన్నిక .. 200

2. ప్రభుత్వ సంస్థల సమితిలో ఏర్పడిన ఖాళీని భర్తీ చేయుటకు ఒక సభ్యుని ఎన్నిక. – (ప్రతిపాదించబడినది) .. 200

5. సభా కార్యక్రమము. .. 201

6. రూలు–76 క్రింద మాజీ వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (డా॥ డి.ఎల్. రవీంద్రారెడ్డి) ప్రకటన – తన రాజీనామాకు దారితీసిన పరిస్థితుల గురించి. .. 202

సభా కార్యక్రమము. .. 223

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1993.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉప సభాపతి | : |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : డా॥ టి. వెంకయ్య |
| | : శ్రీ బి. వేదవ్యాస్ |
| | : శ్రీమతి మేరీ రవీంద్రనాధ్ |
| | : శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| కార్యదర్శి | : శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : శ్రీ ఎ. సత్యనారాయణ మూర్తి |
| | : శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ ఎస్. స్టెలాస్ |
| | : శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : శ్రీ బి. సుబ్బారావు |
| | : శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : కుమారి ఓ. ఇందిరాదేవి |
| | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : శ్రీ సి. విద్యాసాగర్ |
| | : శ్రీ టి.వి. శర్మ |
| | : శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | : శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఛీఫ్ రిపోర్టరు | : శ్రీ టి.వి. సత్యనారాయణ |

పేజీ·నెం·

ప్రభుత్వ బిల్లులు: .. 250

1· 1993, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సుంకం (సవరణ) బిల్లు .. 250
– (ప్రవేశపెట్టబడినది)

2· 1993, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు సవరణ బిల్లు: .. 250
– (ప్రవేశపెట్టబడినది)

3· 1993, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల రికార్డు మరియు పట్టాదారు పాసు పుస్తకముల (సవరణ బిల్లు) .. 250
– (ప్రవేశపెట్టబడినది)

4· 1993, ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసుకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధము చేయు బిల్లు: .. 251
– (ప్రవేశపెట్టబడినది)

ప్రభుత్వ తీర్మానం· .. 252

"భారత రాజ్యాంగంలోని 368వ పరిచ్ఛేదం యొక్క (2) ఖండపు ప్రతిబంధంలోని (బి) ఖండము యొక్క పరిధి క్రిందకు వచ్చునట్టి, 1992, భారత రాజ్యాంగ (డెబ్బై ఏడవ సవరణ) బిల్లు ద్వారా చేయ తలపెట్టిన సవరణను, పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన రూపంలో ఈ సభ ధృవీకరిస్తున్నది·"
– (ఆమోదించబడినది)

| | | | |
|---|---|---|---|
| | | | పేజి.నెం. |
| 10. | 1993, ఆంధ్రప్రదేశ పురపాలక శాసనాల (రెండవ సవరణ) బిల్లు (1993 సం॥పు 10వ నెం.ఎల్.ఎ.బిల్లు) (ఆమోదించబడినది) | .. | 253 |
| 11. | ప్రకటన: 23-12-93న చేపట్టబోవు బిల్లుల గురించి. | .. | 271 |
| 12. | సభా కార్యక్రమము. | .. | 271 |
| 13. | లఘు చర్చ: రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి గురించి. | .. | 272 |

బుధవారము, 22 డిశంబరు, 1993

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### దేవాదాయ భూముల అక్రమ ఆధీనం

11–

*8922–శ్రీ సింహాద్రి సత్యనారాయణ రావు (అవనిగడ్డ):– దేవాదాయశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్‌లో దేవాదాయశాఖకు చెందిన రెండువందల కోట్ల రూపాయల విలువ గల 60 వేల ఎకరాల భూమి ఇతరుల అక్రమ ఆధీనంలో నున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వారి ఆధీనం నుండి సదరు భూమిని స్వాధీనం చేసుకొనటానికి తీసుకొన్న చర్య లేమి?

దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి (శ్రీ కె· యానాదిరెడ్డి):– (అ) లేదండి·

(ఆ) రాష్ట్రంలో దేవాదాయ, ధర్మాదాయ సంస్థలకు చెందినట్టి అక్రమ స్వాధీనంలో వున్న భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చట్ట ప్రకారం చర్య తీసుకోవడమువుతున్నది·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– అచ్చమైన తెలుగులో చెప్పారు· 'అ' బిట్‌కి ఏదీ లేదు, ఏమైనా ఉంటే నిర్దుష్టమైన నోటీసు ఇస్తే ఏక్షన్ తీసుకుంటామని చెప్పారు·

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు:– మీ ద్వారా నేను దేవాదాయ శాఖ మంత్రిగారిని అడుగుతున్నాను· రాష్ట్రములో దేవాదాయ భూములు కాని, దేవాదాయ స్థలాలు కాని

*An asterisk before the name indicates confirmation by the Member.

ఇతరుల అన్యాక్రాంతములో మాట నిజమేనా? వారు చెప్పిన మాట నిజమేనా? నేను చెపుతాను – కొన్ని వేల ఎకరాల భూములు ఇతరుల స్వాధీనములో ఉన్నాయి. అక్రమ స్వాధీనములో ఉన్నాయి. వాటిని స్వాధీనము చేసుకోడానికి ప్రయత్నం ఏమైనా చేస్తున్నారా, లేదా?

శ్రీ కె. యానాదిరెడ్డి:– నన్ను అడిగిన ప్రశ్న రెండు వందల కోట్ల రూపాయల విలువగల ఆస్తి 60 వేల ఎకరాల భూమి అక్రమ స్వాధీనములో ఉందా అని ప్రశ్న వేశారు. నేను లేదని చెప్పాను.

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు:– ఎన్ని ఎకరాలు ఉంది.

శ్రీ కె. యానాదిరెడ్డి:– అది స్పెసిఫిక్‌గా తమరు మరల ప్రశ్న వేస్తే నేను సమాధానం చెప్పగలను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I request all the Members not to make noise, so that you may hear.

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- You are not allowing me to raise a supplementary question. He has to answer it.

మిస్టర్ స్పీకర్:– సత్యనారాయణరావుగారు చెపుతారు. స్పెసిఫిక్ క్వశ్చన్ మాట్లాడ తారు. సత్యనారాయణరావుగారి మీద నాకు నమ్మకం ఉంది.

శ్రీ సింహాద్రి సత్యనారాయణరావు:– మంత్రిగారు 60 వేల ఎకరాలు లేదని చెప్పారు. ఎంతయినా, ఏ విస్తీర్ణము అయినా ఇతరుల అక్రమ స్వాధీనములో ఉందా, లేదా?

శ్రీ కె. యానాదిరెడ్డి:– వారు లోగడ మంత్రిగా ఇదే శాఖకు పనిచేశారు. వారు నాకు సహకరిస్తే వారి సహకారం తీసుకొని నేను వారికి సమాధానం మరల చెపుతాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– మొన్ననే ఛార్జి తీసుకున్నారు. మీరు ఇట్లా హడావిడి చేస్తే ఎట్లా తెలుస్తుందో చెప్పండి. యతిరాజారావుగారు, సత్యనారాయణరావుగారు ఎండోమెంట్స్ అమాత్యవర్యులే అప్పుడు. ఇప్పుడు కొద్దిగ ఓపిక పట్టండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్):– మా వైపు నుంచి సమాధానం చెప్పాలా? మంత్రిగారు సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. మా యతిరాజారావుగారు దేవాదాయ శాఖ మంత్రిగా చేశారు. ఇప్పుడే సమాధానం చెపుతారు కావాలంటే.

మిస్టర్ స్పీకర్.– అది అవసరం లేదు. ఆయన చెప్పేస్తాడు.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట):– మంత్రిగారి సమాధానం గురించి మేము ఏమీ తప్పు పట్టుకోవలసిన పనిలేదు. సహజముగా అనుభవములో ఉండే తేడాని బట్టి ఉంటుంది. అది సహృదయంతోనే అర్థం చేసుకున్నాము. కాని సమస్య జటిలత్వాన్ని బట్టి ముఖ్య మంత్రిగారే దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఈ శాసనసభలో అనేక సంవత్స రాలుగా ఈ దేవాదాయ భూముల విషయం వస్తోంది. ఈ భూములు అన్నీ కూడా భూస్వాములు, పెద్ద పలుకుబడి గలిగిన వారి చేతిలో ఉన్నాయి. వారు కౌళ్లు ఇవ్వడం లేదు. వారు ఒక రకంగా దురాక్రమణ జరుపుకొని స్వంత భూములుగా అనుభవిస్తున్నారు, అమ్ముకొంటున్నారు కూడా. ఇలాంటి పరిస్థితులలో ఈ భూములను రెండు రకాలుగా చెసి (1) భూమిలేని పేదలు, చిన్నకారు సన్నకారు రైతుల స్వాధీనములో ఉన్న వాటిని ఉచితముగా ఇచ్చెయండని (2) భూస్వాముల క్రింద ఉన్న భూములను, వాటిని కూడా తీసి ఏదైనా సరసమైన రేట్లకు హరిజన, గిరిజన, ఇతర పేదలకు ఇవ్వాలని చాలా కాలంగా ప్రతిపక్షాలు అన్నీ కూడా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ ప్రతి పక్షములో ఉన్నప్పుడు కూడా ఈ డిమాండ్ చేసింది. దీని విషయములో అప్పుడు ఉన్నటు వంటి మంత్రులు అంతా మేము ఆలోచిస్తాము, మేము ఆలోచిస్తాము అంటూ వచ్చారు. ఇప్పుడు ఏమైనా నిర్దుష్టముగా చర్య తీసుకుంటారా?

ముఖ్యమంత్రి (శ్రీ కె. విజయభాస్కరరెడ్డి):– ఇది ఈవేళ సమస్య కాదు, మొదటి నుంచీ ఉన్న సమస్యే. చట్టప్రకారం జరుగుతున్నది. భూస్వాముల చేతిలో ఉన్న వాటిని తీసు కోడానికి ప్రయత్నం చేస్తామనే మాట మాత్రం చెప్పగలుగుతాను. దాని గురించి ఇంకా వివరాలు పూర్తిగా తెలియవు కాబట్టి మళ్లీ తమరికి వ్రాస్తాను చర్య తీసుకున్న తరువాత. ఉద్దేశం మాత్రం మీరు చెప్పినదే మా ఉద్దేశం. ఈవేళ బీద వారికి ఇవ్వడమే కాని, పేద వారికి ఇవ్వాలని, పెద్ద రైతుల దగ్గర ఉన్న భూమిని తీసుకోవాలనే మా ఉద్దేశం.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రేకల్):– ముఖ్యమంత్రిగారు ఏమో సరిగా తెలియదు అంటున్నారు ఎంత ఉన్నది అన్న సంగతి. చల్లా కొండయ్యగారి నివేదికలోనే 30 వేల ఎకరాలు ఇట్లా ఆక్రమణలో ఉన్నట్లుగా ఉంది. ఇందులో పేద వారు ఉన్నారు, పెద్ద వారు ఉన్నారు. కౌలుకి తీసుకొని సబ్‌లీజ్‌కి పేద వారికి ఇవ్వడం, రెండు మూడు రకాలుగా ఉన్నాయి. అందుకని సబ్‌లీజ్‌కి చేస్తున్నటువంటి పేద వారిని తొలగించము అని ఇది వరకు శాసనసభ వేదిక మీద హామీ ఇవ్వడం కూడా జరిగింది. అట్లాంటి వారిని మేము రెగ్యులరైజ్ చేసి వారికి ఒక న్యాయబద్ధమైన కౌలు నిర్ణయించి – కనీసం నాలుగోవంతు కౌలు నిర్ణయించి ఈ పేద వారిని అట్టి భూముల మీద ఉంచుతూ పేద వారిని తొలగించకుండా అట్లాంటి భూములు పేద వారికి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? ఎందుకంటే 30 వేల ఎకరాల భూమి గురించి ఇంతవరకు, 5 ఏళ్ళ నుంచి ప్రభుత్వం ఏమీ పట్టించుకోలేదు. అయిదు సంవత్సరాలుగా ఎన్ని ఎకరాలు బేదఖలు చేసినది మంత్రిగారిని అడుగుతున్నాము.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:– చిన్న రైతులను ప్రొటెక్ట్ చేయడానికి కౌలుదారులను ప్రొటెక్ట్ చేయడానికి తప్పకుండా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):- చల్లా కొండయ్యగారి రిపోర్టులో 20 వేల ఎకరాల భూమి దురాక్రమణలో ఉందని నిర్దుష్టముగా చెప్పడం జరిగింది. అయితే దాని తరువాత మనము 1987లో ఒక అక్టు చేసుకొన్నాము. ఆ ఏక్టులో చెప్పడం జరిగింది. ఇది లాండ్‌లెస్ పూర్ ఎవరైతే ఉన్నారో, ఆరు సంవత్సరాల నుంచి టినంట్‌గా ఉన్నట్లయితే, వారి అక్రమణలో ఉన్నట్లయితే వారికి ఇవ్వాలి. అది మార్కెట్ రేటు కన్నా 75 శాతం తక్కువ దాని మీద ఇవ్వాలి. అదే విధంగా మరి చట్టం అన్ని పక్షాల వారితో సంప్రదించి చేసిన చట్టం. చాలా దీర్ఘంగా, సుదీర్ఘంగా ఆలోచించి, దీనిలో సుప్రీం కోర్టు జడ్జీలు ఇచ్చిన అభిప్రాయాలు కూడా పొందుపరచడం జరిగింది చల్లా కొండయ్యగారి రిపోర్టులో. దానిని బట్టి ఏదయితే ఉందో అది చేయడం జరిగింది. ఇంత పెద్ద రిపోర్టు, అక్టు ఉన్న తరువాత దీనిని గురించి పరిశీలించవలసిన అవసరం లేదని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను ఇప్పటికైనా దీనిని గురించి పరిశీలించండి. దీనిపైన మీ విధానం ఏమిటో తెలియజేయండి. మీరు ఏ ప్రకారంగా ఇస్తారు? తరువాత ట్రైబల్ ఏరియాస్‌లో ఉన్న ల్యాండ్స్ కూడా దానికి నిర్దుష్టముగా చెప్పడం జరిగింది. ఆ భూములు తీసుకొని ప్రభుత్వం వారు దానిని స్వాధీనం చేసుకొని, అవి కొని వాటిని ట్రైబల్స్‌కి ఇవ్వాలని చెప్పి చెప్పడం జరిగింది. అందుకని మరొకసారి నేను ముఖ్యమంత్రిగారికి అపీల్ చేస్తున్నాను. ఈ విషయములో మీ విధానం ఏమిటి, పూర్తిగా చట్టాన్ని అమలుపరుస్తారా, లేదా?

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:- చట్టాన్ని - 30 వేలు, 20 వేలు ఎకరాలు
8.40 ఉ. నిర్దుష్టముగా నాకు తెలియదు కాని, అది సమస్య కాదు. ఎంత పొలం వున్నా పేదవారికి ప్రొటెక్షన్ ఇచ్చి వారికి ఇవ్వడంలో భేదాలేమీ లేవు. తప్పకుండా చట్టం వుంటే అమలు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

## రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంపు డ్యూటీలను పెంచుట

12-

*8953-శ్రీ కె.వి. నర్సిరెడ్డి (గురజాల):- రెవిన్యూ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఛార్జీలను, స్టాంపు డ్యూటీని పెంచిందా;

(ఆ) అయినచో, ఎంత, ఏ ప్రాతిపదికపై;

(ఇ) ప్రజా ప్రయోజనాల నిమిత్తం సేకరించిన భూములకు, భూమి రిజిస్ట్రేషను నిమిత్తం నిర్ణయించిన రేట్లతో సమానంగా నష్టపరిహారాన్ని చెల్లించుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదా;

(ఈ) లేనిచో, అందుకు కారణాలేమి?

రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ కె. రామిరెడ్డి):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) అవునండీ. రిజిస్టరయిన అమ్మకాల ప్రకారంగా గల మార్కెటు విలువను ముఖ్యమైన ప్రాతిపదికగా చేసుకుని నష్టపరిహారపు మొత్తాన్ని లెక్కకట్టడం జరుగుతున్నది.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, రిజిష్ట్రేషన్ ఛార్జీలు బాగాపెంచు తున్నారు. దీనివల్ల హరిజనులు, గిరిజనులు, పేద ప్రజలు స్టాంప్ డ్యూటీ చెల్లించలేక వారికి ఇచ్చిన భూమిల్ని కూడా రిజిష్ట్రేషన్ చేయించుకోలేక స్వాధీనం చేసుకోలేకపోతున్నారు. అందువల్ల అలాంటి వారికి తగ్గించాలి. ఇక ప్రభుత్వ పనుల నిమిత్తం తీసుకొన్న భూముల్ని ప్రభుత్వానికి స్వాధీనం చేయవలసివుంటుంది. రిజిష్ట్రేషన్ ఫీజు పెంపుదల వల్ల అనేక ఇబ్బందులు వస్తున్నాయి. ఉదాహరణకు ఆర్.టి.సి. వారు ఉన్నారనుకోండి, వారు ప్రైవేటు వ్యక్తులనుంచి భూముల్ని తీసుకొనేటప్పుడు మీరు రిజిష్ట్రేషన్ చేయించి ఇస్తే తప్ప మేము తీసుకోము అంటున్నారు. ఆ డ్యూటీని కూడా భూమి యజమానులైన గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజానీకం చెల్లించలేకపోతున్నారు. ఇలాంటి వాటికి ఏమైనా మిన హాయింపు ఇచ్చే ఆలోచన ఉందా?

శ్రీ కె. రాంరెడ్డి:– భూముల్ని కొన్నవారే రిజిష్ట్రేషన్ ఫీజ్ కడతారు. అందువల్ల పేదవారి మీద భారం ఏమీ పడదు. అయినా మేము రిజిష్ట్రేషన్ ఫీజునూ, స్టాంప్ డ్యూటీని పెంచలేదు. కేవలం ల్యాండ్ వాల్యుయేషన్‌ను పెంచడం జరిగింది.

శ్రీ డి. చినమల్లయ్య:– ప్రజోపయోగం కోసం ప్రభుత్వం తీసుకొనే భూములపై అయినా స్టాంప్ డ్యూటీ తగ్గిస్తారా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– అధ్యక్షా, ప్రస్తుతం రాష్ట్ర వ్యాపితంగా రిజిష్ట్రేషన్స్‌ను ఆపినట్లు తెలిసింది. అంటే ఇకముందు రిజిస్ట్రేషన్ ఫీజును పెంచే ఆలోచన ఉందా?

శ్రీ కె. రాంరెడ్డి:– ప్రస్తుతానికి లేదు. కార్పొరేషన్, మునిసిపాలిటీ, గ్రామ పంచాయితీలలో స్టాంప్ డ్యూటీ 8 పర్సెంట్, 7 పర్సెంటీ, 6 పర్సెంటీ ఉంది. 1986 లో తప్ప ఇప్పటివరకూ రిజిష్ట్రేషన్ ఫీజును పెంచడం జరగలేదు. ఒక వాల్యూయేషన్ విషయానికి వస్తే సంవత్సరానికి ఒకసారి రీవాల్యూ చేయవలసివుంది. కాని ప్రస్తుతం మూడు సంవత్స రాలకు ఒకసారి చేస్తున్నాం. స్థానిక పరిస్థితులను బట్టి 1–9–93 నుంచి వాల్యుయేషన్‌ను మాత్రం పెంచడం జరిగింది. ఆ మేరకు స్టాంప్ డ్యూటీని కలక్ట్ చేయడం జరుగుతోంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– భూముల విలువను పెంచి ఆ తరువాత స్టాంప్ డ్యూటీ పెంచుతారా? భూముల విలువను పెంచుతారా ఏమిటి అనేది నాకు అర్థం కావడం లేదు.

శ్రీ కె రాంరెడ్డి.- 1-9-93 నుంచి భూముల విలువను పెంచడం జరిగింది తప్ప స్టాంప్ డ్యూటీని మాత్రం పెంచే ఆలోచన లేదు.

శ్రీ యం ఓంకార్.- అధ్యక్షా, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవాలన్న ఉద్దేశంతో రిజిష్ట్రేషన్ పర్పస్ కొరకు భూముల యొక్క మార్కెట్ వాల్యూను పెంచామని మంత్రిగారు సెలవిచ్చారు. ప్రశ్న అడిగిన ఉద్దేశం కూడా అదే. అయితే మీరు భూముల విలువను పెంచినప్పుడు ఏ కొలబద్ధ ఆధారంగా పెంచారు? ఇక రిజిష్ట్రేషన్ పర్పస్ కొరకు ఏ మేరకైతే మార్కెట్ వాల్యూను పెంచారో ఆ మేరకైనా ప్రభుత్వ అవసరాల కోసం ప్రైవేటు వ్యక్తులనుంచి తీసుకొన్న భూముల విషయంలో నష్ట పరిహారం ఇస్తారా? ఆ విషయాన్ని చెప్పండి.

శ్రీ కె. రాంరెడ్డి.- ఎక్కడెక్కడ భూములు ఏ ఏ రేట్లకు అమ్ముడు పోతున్నాయో లెక్కకట్టి ఆ ప్రకారంగా నిర్ణయం చేయడం జరుగుతుంది. ఇక వారు అడిగిన రెండవ ప్రశ్నకు సంబంధించి నేను చెప్పేది ఏమిటంటే ఎవరైతే భూముల్ని కొంటారో వారే స్టాంప్ డ్యూటిని భరించవలసివస్తోంది కాబట్టి అమ్మినవారిపై భారం పడదు.

శ్రీ యం. ఓంకార్.- మీరు స్టాంప్ డ్యూటీ పర్సెంటేజీను పెంచలేదు, కాని వాల్యుయేషన్‌ను పెంచినందువల్ల ఆటోమెటిక్‌గా స్టాంప్‌డ్యూటీ, రిజిష్ట్రేషన్ ఫీజులు కూడా పెరిగాయి. మీరు వాల్యుయేషన్‌ను పెంచారు, బాగానే ఉంది. అయితే ప్రైవేటు వ్యక్తుల నుంచి పబ్లిక్ పర్పస్ కొరకు భూముల్ని తీసుకొన్నప్పుడు ఆ రేట్ల ప్రకారమే మీరు డబ్బు చెల్లిస్తారా?

శ్రీ కె రాంరెడ్డి - ఇలాంటి రిక్వెస్ట్లు ఉన్నాయి. దీనిగురించి హుడావారు ఎగ్జామిన్ చేస్తున్నారు. తరువాత నేను చెపుతాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మార్కెట్ వాల్యూను నిర్ణయించేటప్పుడు కొన్ని ప్రాంతాలలో అన్యాయం జరుగుతోంది. ఎందుకంటే ప్లాట్ల బిజినెస్ చేసేవారు ఎక్కువ రేటుకు కొనుగోలు చేయడం, రిజిష్ట్రేషన్ చేయడం వల్ల మార్కెట్‌వాల్యూ కూడా దానినిబట్టి నిర్ణయించడం వల్ల సామాన్య రైతులపై భారం పడి చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైతులు భూముల్ని అమ్ముకొంటే పది వేలు కూడా రావు, కాని మార్కెట్ వాల్యూచూస్తే లక్ష రూపాయలు ఉంటోంది. అలాంటప్పుడు లక్ష రూపాయల వాల్యూపై రిజిష్ట్రేషన్ ఖర్చులు భరించాలంటే చాలా భారం పడుతోంది. ఇక ఇటీవలి కాలంలో వాల్యుయేషన్‌ను పెంచడంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రిజిష్ట్రేషన్ ద్వారా వచ్చే ఆదాయం ఏ మేరకు పెరిగింది?

శ్రీ కె. రాంరెడ్డి.- 10 కోట్లు అని అంచనా, ఇక మాధవరెడ్డిగారికి తెలియంది కాదు, ఒక భూమిని లక్ష రూపాయలకు అమ్మినా రిజిష్ట్రేషన్ 50 వేలకు, 60 వేలకు చేయిస్తున్నారు. ఎక్కడ ఏ ధరకు భూములు అమ్ముడుపోతున్నాయో చూసి కలక్టరు మార్కెట్ వాల్యూను నిర్ణయించడం జరుగుతోంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– రాష్ట్ర ప్రభుత్వం రెండు, మూడుసార్లు వాల్యుయేషన్‌ను పెంచడంవల్ల ప్రభుత్వానికి ఏ మేరకు ఆదాయం పెరిగింది?

శ్రీ కె. రాంరెడ్డి:– దాదాపు 10 కోట్లు పెరిగిందని అంచనా అని చెప్పాను కదా?

డాక్టర్ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):– శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద కాలువల నిర్మాణం కొరకు ప్రభుత్వం భూములను సేకరించడం జరిగింది. ప్రభుత్వం ఇది వరకు పేదలకు భూముల్ని ఇవ్వడం జరిగింది, అయితే ఆ భూముల్ని తిరిగి ప్రభుత్వం సేకరించడం జరిగింది. కాని వారికి పూర్తి నష్టపరిహారం ఇవ్వకుండా 50 పర్సెంట్ మాత్రమే ఇస్తామంటున్నారు. అలాకాకుండా ఇప్పుడు మంత్రిగారు చెప్పిన జవాబు ప్రకారంగా వారికి కూడా పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా?

శ్రీ కె. రాంరెడ్డి:– అసలు వారు ఎప్రిషియేట్ చేయాలి. ఎందుకంటే ప్రభుత్వం ఎవరికైనా భూములను ఇచ్చినట్లయితే ఆ భూముల్ని తిరిగి పబ్లిక్ పర్పస్ కొరకు సేకరించ వలసివస్తే ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండానే తీసుకొనే అవకాశం ఆక్టులో ఉంది. అయినప్పటికీ 50 పర్సెంట్ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. దానిని గౌరవ సభ్యుడు ఎప్రిషియేట్ చేయాలని మనవిచేస్తున్నాను.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– తప్పకుండా అప్రిషియేట్ చేస్తాను. కాని ఇంతకు ముందు ఆక్టులో ఉన్నదానిని మార్చి పూర్తిమేరకు నష్టపరిహారం చెల్లించాలని కోరు తున్నాను.

శ్రీ కె. రాంరెడ్డి:– ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు సెంట్ పర్సెంట్ ఇచ్చేందుకు ఒప్పుకోవడం జరిగింది.

شری ابراھیم بن عبداللہ مسقطی۔ جناب اسپیکر صاحب میں آپکی توسط سے مسٹر رام ریڈی صاحب سے گذارش کرتا ہوں کہ اولڈ سٹی کے اندر رجسٹریشن کے لئے جو فیس قائم کی گئی ہے وہ زمین جو عوام خریدتے ہیں تو اسکی فیس ۳۰۰ روپیہ اور ۲۵۰ روپیہ فی گز ہوتی ہے۔ جب گورنمنٹ یہ زمین سڑکیں چوڑی کرنیکی غرض سے جب لیتی ہے تو اس کا معاوضہ صرف ۱۶۹ روپیہ فی گز دے رہی ہے۔ یہ کہاں کا انصاف ہے دارالشفاء سے بی بی بازار تک سڑک کو وسیع کرنے کیلئے فی گز ۱۷۰ روپیہ دی ہے۔ جبکہ وہاں کی زمین کی قیمت ۲۵۰۰ روپیہ فی گز کے حساب سے بیچی جارہی ہے۔

مسٹر اسپیکر صاحب۔ اوسکار اور راجیشور راؤ صاحب وہی پوچھ رہے ہیں۔

شری ابراہیم بن عبداللہ مسقطی۔ ڈی آر ڈی ایل کے پاس ۵۰۰ روپیہ فی گز لے رہی ہے۔ جبکہ رجسٹریشن کے لئے فیس ۳۵ لاکھ روپیہ فی ایکڑ لے رہی ہے۔ یہ کہاں کا انصاف ہو رہا ہے۔ عوام کو وہاں کے قیمت کے حساب سے روپیہ نہیں دیا جا رہا ہے۔

شری کے رام ریڈی۔ آپ نے جو فرمایا ہے کہ رجسٹریشن کے وقت ڈاکیومنٹ اور وہاں کے قیمت کو مدنظر رکھتے ہوئے
انھیں معاوضہ دیا جاتا ہے۔ وہاں کا کرائٹیریا کو بھی مدنظر رکھا جاتا ہے۔ ان سب چیزوں پر کلکٹر بھی غور کر رہے ہیں۔

شری ابراہیم بن عبداللہ مسقطی۔ آپ جو بھی بول رہے ہیں وہ بالکل غلط ہے۔

شری کے رام ریڈی۔ مسقطی صاحب جو بول رہے ہیں کہ میں غلط کہہ رہا ہوں۔ یہ بات غلط ہے معاوضہ
وہاں کے کرائٹیریا کو مدنظر رکھتے ہوئے دیتے ہیں۔

شری ابراہیم بن عبداللہ مسقطی۔ کرائٹیریا کو مدنظر رکھتے ہیں۔ رجسٹریشن کے وقت عوام سے ایک لاکھ سے دو لاکھ
روپیہ اسٹامپ ڈیوٹی کے طور پر لے رہے ہیں۔

شری کے رام ریڈی۔ میری گذارش ہے کہ آپ کے جو خیالات ہے میونسپل منسٹر صاحب کے علم میں لا دونگا۔

مسٹر اسپیکر۔ یہ جو سبجکٹ ہے اسمیں میونسپل اور ریونیو دونوں شامل ہیں دونوں کو ملکر غور کرنا چاہئے۔

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, నేను గౌరవమంత్రి వర్యులకు రెండు యాస్పెక్ట్సు గురించి అడుగుతున్నాను. స్టాంపు డ్యూటీ పెంచలేదు, లాండు వాల్యును పెంచారని చెప్పారు. నేను మనవిచేసేది ఏమిటంటే కొంతమంది ఇండస్ట్రీస్ పెట్టుకునేవారు ఎక్కువ సబ్సిడీ మొత్తాన్ని పొందడానికి లాండు వాల్యూ తక్కువ అయినప్పటికీ కూడా ఉదా - 20 వేలు వుంటే రెండు లక్షలకు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు They get more benefit on that from the Government. లాండు వాల్యూ ఫిక్సు చేసేటప్పుడు బేసింగు ఆన్‌ది ట్రాన్‌సాక్షన్సునుబట్టి ఫిక్సు చేస్తున్నారు. యిది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా, వస్తే దాని మీద ఏమి నిబంధనలు చేస్తున్నారు. రెండవది - ఏదైనా సరె గవర్నమెంటు లాండు ఇండస్ట్రియలిస్టులకు యిచ్చేటప్పుడు కలక్టరుగారు రెకమెండ్ చేసి, ఇన్‌వెస్టిగేషన్ చేసి వాల్యూను ఫిక్సు చేస్తారు. ప్రైవేటు భూములు, 10 వేలది 4 లక్షలకు తీసుకుంటూ, కేవలం సబ్సిడీ రావడానికి మొత్తం కలపడానికి ఉపయోగపడు తుంది. చిన్న చిన్న ఇండస్ట్రీస్ పెట్టుకోవడానికి ప్రైవేటు భూములు కొనుక్కుంటె, బేసింగు ఆన్ రిజిస్ట్రేషన్ వాల్యూ వాళ్ళకు ప్రమాదం జరుగుతుంది; మోసాలు జరిగే అవకాశం వుంది. వీటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది?

మిస్టర్ స్పీకర్:- తక్కువ వాల్యూయేషన్ చేస్తే, నోటీసుకు వస్తే ఏక్షన్ తీసుకుంటారు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- యిది సర్వసాధారణంగా జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీసుకు తెస్తే ఏక్షన్ తీసుకుంటారు.

**BANNING OF TODDY IN MUNICIPAL AREAS**

13-

*9008-Q-Sarvasri D. Chinamallaiah, P. Nageswara Rao (Khammam) and K. Biksham (Burgampahad):- Will the Minister for Excise and Prohibition be pleased to state:

(a) whether it is a fact that the Government have prohibitted the Toddy also along with the Arrack in Municipalities, Municipal Corporations and villages where there are no palm and date trees with in the distance of 5 Kms; and

(b) if so, whether the Government propose to provide any alternative livelihood to the toddy tappers?

Minister for Excise and Prohibition (Sri G. Venkata Reddy):- (a) No Sir.

(b) Does not arise.

శ్రీ డి. చినమల్లయ్య:- వాస్తవంగా యిది గతంలో వేసిన ప్రశ్న. యీ ప్రశ్న వేసిన తరువాత ఐఎంఎఫ్ఎల్ గురించి మాట్లాడే సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు యీ 5 కి.మీ. తగ్గించేసి ఒకటి రెండు విషయాలు చెప్పారు. నేను బోగసను అరికడతాను, కార్మికుల ఉపాధిని కాపాడతామని చెప్పారు. వాస్తవంగా అది చేసారు. కాని యిప్పుడు జరిగింది ఏమిటంటే, టౌన్లు, కార్పొరేషన్స్, మునిసిపాలిటీల యొక్క పరిధిలో బోగసు సొసైటీలకు యిచ్చారు. దాని వల్ల కల్తీ మళ్ళీ పెరుగుతూ వుంది. ఎవరు అయితే వాస్తవంగా కార్మికులు వున్నారో వారికి ఇక్కడ సొసైటీలలో మెంబరుషిప్ లేకుండా పోయింది. బోగస్ సభ్యత్వం జరుగుతున్నది. టౌన్, మునిసిపల్ కార్పొరేషన్‌లలో అసలు గీత పని చేయగలుగుతున్నారా? టౌన్, మునిసిపల్‌లలో సభ్యత్వాలను పరిశీలించి అసల్కైన వారికి యివ్వడానికి మరియు బోగస్ తగ్గడానికి తగిన చర్య తీసుకుంటారా?

శ్రీ జి. వెంకటరెడ్డి:- అధ్యక్షా, సొసైటీలు బోగస్‌గా వున్నాయనే మాట యధార్థం కాదు. సొసైటీల్లో బోగస్ సభ్యత్వం, బోగస్ సభ్యులు వుంటే, ఫిర్యాదులు చేస్తే సక్రమంగా దానిపై ఎంక్వయిరీ జరిపించి తగిన చర్య తీసుకుంటాము అధ్యక్షా.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు; చాలా సంతోషం. హైదరాబాదు సొసైటీకి సంబంధించి మేము ఒక కంప్లయింటు యిచ్చాము. ఆ సొసైటీలో చేరిన సభ్యులు, అందులో అర్హత లేని బోగస్ సొసైటీకి సంబంధించిన సభ్యులని అభిప్రాయపడుతున్నాము. అట్లాగే, వేరియస్ సొసైటీస్‌లలో జరుగుతున్నది. దాని మీద ఏమి చర్య తీసుకుంటారు? కల్తీ కల్లు కూడా అమ్మేవాడిపై చర్య తీసుకుంటామని అన్నారు. కల్తీ కల్లును ఆపగలగినందుకు మా వేపులు బద్దలు కొట్టించారు ద్రోణాచలంలో. మా ఆఫీసు మీద కూడా దాడి చేయించారు. యిటువంటి వారి మీద ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ జి. వెంకటరెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదు, సికిందరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినంతవరకు యీ కల్లు దుకాణాలను ఏర్పాటుచేయడం జరిగింది. దీనిలో బోగస్ సభ్యత్వం వుందని, యివి అన్ని న్యాయంగా, ధర్మంగా సభ్యత్వం కల్పించాలని ఆరోపణలు పేపర్‌లో చూస్తున్నాము. స్పెసిఫిక్‌గా ఫలానా వారు బోగస్ మెంబర్‌షిప్ చేర్చారని, స్పెసిఫిక్‌గా వుంటే తప్పకుండా దాని మీద చర్య తీసుకుంటాము – మా ప్రభుత్వ

సిద్ధాంతంకూడా బోగస్ మెంబర్‌షిప్ ఇంక్రీస్‌చేసే సొసైటీలు పెట్టే అభిప్రాయం ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను. ఎక్కడో కల్తీ కల్లు జరుగుతోంది అంటే, కంప్లయింట్ యిస్తే చర్యతీసుకున్నారా అని అడుగుతున్నారు. Let the Hon'ble Member write me a letter, I will immediately take action and I will see something is done.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అన్యాయం సార్.

మిస్టర్ స్పీకర్:- సంతోషం అన్నప్పుడే న్యాయం చేకూర్చారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకు ఏమీ అభ్యంతరం లేదండి. చాలా స్పష్టంగా చెప్తున్నారు - ఎక్కడైనా వుంటే ఏక్షన్ తీసుకుంటామంటున్నారు. హైదరాబాదులో ఒక సొసైటీకి సంబంధించింది; చెట్టు ఎక్కనివారు, కోటీశ్వరులు చేరారు. పేదవారు బాగుపడాలి కదా? గీత కార్మికులు బాగుపడాలి. ప్రభుత్వ ఉద్దేశ్యం చాలా మంచిది. ఆ సదుద్దేశ్యంకు దురుద్దేశ్యం ఆపాదిస్తున్నారు. కోటీశ్వర్లు, చెట్లు ఎక్కనివారు సభ్యులుగా ఉన్నారు. అది ఆలోచన చేయాలని అడుగుతున్నాను. స్పెసిఫిక్ కంప్లయింటు అన్నారు - ద్రోణాచలంకు సంబంధించి కంప్లయింటు ఇచ్చాము. కల్తీకల్లు అమ్ముతుంటే మేము పట్టుకున్నాం. దానికి మా ఆఫీసు మీద, మా వారి మీద దాడి చేశారు. కంప్లయింటు యిచ్చాం; మీకు సహకరిస్తే మాకు తన్నులా? దెబ్బలు తగిలే పరిస్థితి వస్తే ఏమి ఏక్షన్ తీసుకుంటారు? ప్రొటెక్టు చేయాలి కదా ప్రభుత్వం?

Sri G. Venkata Reddy:- I did not come across anything in so far as that complaint is concerned. Let the Hon'ble Member give me a complaint, I will get it examined; I will not take more than two or three days. So far as Hyderabad Municipal Corporation is concerned, there were about 20 Societies organised. If there is anything in a particular society like bogus members being enrolled, those who are not eligible have been enrolled as members, I am prepared to take action.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, క్లోరోహైడ్రేట్ కలిపిన పర్యవసానంగా కొన్ని దుకాణాలను రద్దుచేశారు. అక్కడ ఆ దుకాణాలను తరిగి సంఘాలుగా చేయడానికి ఆదేశాలు యిచ్చారండి? దుకాణాలు, గీతకార్మిక సంఘాలు ఏవి అయితే వున్నాయో వాటిలో కొన్ని క్లోరోహైడ్రేట్ కలపడంవల్ల ఆ దుకాణాలను రద్దు చేశారు; మళ్లీ వాటిని తిరిగి పున:రుద్ధరణ చేయడానికి ఆదేశాలు యిచ్చారా?

శ్రీ జి. వెంకటరెడ్డి:- ఎక్కడయితే కల్తీకల్లు అమ్మారని కంప్లయింట్ వస్తే కొన్ని దుకాణాలను రద్దుచేయడం ప్రభుత్వ విధానం అధ్యక్షా. ఆ విధంగానే అమలుపరుస్తున్నాం

రెండవది ఏమిటంటే, ఎక్కడ అయితే ట్యాపర్స్ కొపరేటివ్ సొస్కైటీస్ రద్దు చేసి ... We have given permission to form a new society. ... అధ్యక్షా, ఇంకా చెప్పేది ఏమీ లేదు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, ... అప్లికేషన్స్ యివ్వమని మంత్రిగారు అంటున్నారు. అది సాధ్యం కాదు. ఈ ... విధానం వలన కొంత మంది ట్యాపర్స్‌కు మెంబర్‌షిప్ దిలే కావడం, ... కొంత మంది ట్యాపర్స్ ఈ సొస్కైటీలన్నిటిని వారి చేతులలో పెట్టుకోవడం వలన, మెంబర్‌షిప్ లేని ట్యాపర్స్ దీనికి వ్యతిరేకంగా హైదరాబాదులో సచివాలయం ముందు హంగర్ స్ట్రైక్ చేస్తున్న విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? రెండవ ప్రశ్న హైదరాబాదులో కల్లు ... నా నియోజకవర్గంలో కొన్ని గ్రామాలను ఎలాట్ చేశారు. మీ నియోజకవర్గంలో కూడా కొన్ని గ్రామాలు ఎలాట్ చేసిన విషయం బహుశ మీకు తెలియకపోవచ్చు. ... కానీ, మిగతా జిల్లాల ట్యాపర్స్ కానీ ఈ సొస్కైటీలో మెంబర్‌షిప్ చేయకపోవడం ఈ ట్యాపర్స్ అంతా ఎక్స్‌ప్లాయిట్ కాబడుతున్నారు. కల్లు దుకాణంలో పని చేస్తున్న వారికి సభ్యత్వం యివ్వడం లేదు. ట్యాప్ చేస్తున్న వారికి సభ్యత్వం యివ్వలేదు. వారికి సభ్యత్వం ఇచ్చే అవకాశం వున్నదా? మూడవ ప్రశ్న ప్రభుత్వం ఈ సొస్కైటీలు ఏర్పరచడం వలన కొంత నష్టపోయినప్పటికి కూడా ఆ నష్టాన్ని గూర్చి సొస్కైటీలు వేశారు. వాళ్లు రెంటల్స్ కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి బాకీ పడినప్పటికి కూడా ప్రభుత్వం వసూలు చేసే పరిస్థితిలో లేదు. వాళ్లందరు బోగస్ మెంబర్స్. ఈ కల్లును మరల కల్తీ చేసి కోట్లాది రూపాయలు ఆర్జించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ఒక ఎంక్వయిరీ పెట్టించాలి. కమీషనర్‌తో కానీ, లేకపోతే వున్నతమైన కొంత మంది అధికారులతో విచారణ చేయిస్తే తప్ప నష్టాన్ని నివారించలేము. అదే విధంగా బోగస్ సొస్కైటీలు రద్దు పరచాలంటే ప్రభుత్వం విచారణ చేయించడానికి సిద్ధంగా వున్నదా?

శ్రీ టి. వెంకటరెడ్డి:- ట్యాపర్స్ కో ఆపరేటివ్ సొస్కైటీకి ప్రభుత్వం ఇది వరకే స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చింది. కమీషనర్ కూడా స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. బోగస్ మెంబర్స్ వున్నట్లు, సక్రమంగా చేయడం లేదని, సొస్కైటీలు యివ్వడంలో గోల్‌మాల్ జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి వస్తే సత్వరమే ఎంక్వయిరీ చేసి, యాక్షన్ తసుకోవలసిందనే ఇన్‌స్ట్రక్షన్ ఇదివరకే వున్నాయి.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు సొస్కైటీలో పని చేసే వర్కర్స్‌కు కూడా దీనిలో మెంబర్‌షిప్ యివ్వడం లేదు. అలాంటిది ఏమయినా వుంటే యాక్షన్ తీసుకుంటారా?

శ్రీ టి. వెంకటరెడ్డి:- ఆ పాయింట్ క్లారిఫై చేస్తాను. స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించినంతవరకు బోగస్ మెంబర్‌షిప్ మీద చర్య తీసుకోడానికి స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ వున్నాయి. సభ్యత్వం కావాలనుకున్న వారు కో ఆపరేటివ్ యాక్టు క్రింద చేసుకోవాలి. కో ఆపరేటివ్ చట్టం ప్రకారం ఏ రూల్స్ అయితే వున్నవో వాటిని అమలుపరిచే బాధ్యత ప్రభుత్వం మీద వున్నది. సొస్కైటీ మెంబర్ కావాలంటే అప్లికేషన్ పెట్టుకోవాలి.

రు. 11 లతో సభ్యత్వం పొందాలి. రెండు మాసాల లోపల ఆ సొసైటీ ప్రెసిడెంట్ అడ్మిట్ చేయకపోతే మెంబర్‌షిప్ రాదు. ఇప్పుడు స్పెసిఫిక్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. ఎలిజిబుల్ మెంబర్ అప్లికేషన్ పెట్టుకుంటే వెంటనే వారిని సభ్యత్వంలో చేర్పించుకోవలసిందిగా ఇ.ఎస్.లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. కమీషనర్‌గారు ఇచ్చారు. ప్రభుత్వం ఆదేశాలు యిచ్చింది. వాటిని స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేస్తున్నామనే మాట మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రభుత్వం ఇచ్చిన సొసైటీలు వేరే వారి చేతులలోకి పోయి మొనాపలి చేస్తున్నారు. వాళ్ళు గుత్తాధిపత్యం చేస్తున్నారు. అందులో పని చేసే వాళ్ళకు కానీ, ట్యాపర్స్‌కు కానీ సభ్యత్వం యివ్వలేదు. మూడవది డబ్బు చెల్లించవడం లేదు. ఇట్ ఈజ్ ఎ ఫ్యాక్ట్ ఆన్ ద రికార్డ్.

శ్రీ డి. వెంకటరెడ్డి:- నేను ఇంతకు ముందే క్లారిఫికేషన్ ఇచ్చాను. ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. ధర్మంగా ఎలిజిబుల్ ట్యాపర్స్ డెఫినేషన్ ప్రకారం ఎవరు వస్తారో, ఎవరయితే అప్లికేషన్ పెట్టుకుంటారో వారికి సొసైటీలో సభ్యత్వం యివ్వడానికి అభ్యంతరం లేదు.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో టి.ఎఫ్.టి. సంఘాలలో మెంబర్‌షిప్ చేసుకుంటున్నారా? మెంబర్‌షిప్ చేసుకున్నవారిని టైమ్ అయిపోయిందని చెప్పి చేర్చుకోకుండా చాలా ఇబ్బంది పెడుతున్నారు. ఐడెంటిఫికేషన్ కార్డ్ వున్న వారినే చేర్చుకుంటామని చెప్పిన మంత్రివర్యులు ఇవాల ఐడెంటిఫికేషన్ కార్డ్ వున్నా, చెట్టు ఎక్కి కల్లు గీసే వాళ్ళు వున్నా ఇప్పుడు టి.ఎఫ్.టి.లో చేర్చుకోము, టైమ్ అయి పోయిందని చెబుతున్నారు. దీని మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? రాష్ట్రంలో కల్లు గీసే వాళ్ళను అలౌవ్ చేయడం లేదు కాబట్టి సత్వరమే వారిని ఎంక్వయిరీ చేసి ఆ సొసైటీలో చేర్చుకోవలసిందిగా మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ వేయవలసింది పోయి సజెషన్స్ ఇస్తున్నారు.

శ్రీ డి. వెంకటరెడ్డి:- సీతారామమ్మగారు టి.ఎఫ్.టి.కి, టి.సి.ఎస్.కు వ్యత్యాసం తెలుసుకోకుండా చెప్పారనే అభిప్రాయం నాకు వున్నది. టి.ఎఫ్.టి. అంటే ట్రీ ఫార్ టాపర్. టి.సి.ఎస్. అంటే మెంబర్‌షిప్ వుంటుంది. దీనిలో సభ్యత్వం చేర్చుకోవాలనేది పాయింట్. టి.సి.ఎస్.కు సంబంధించినంత వరకు స్పెసిఫిక్‌గా ఫలానా సొసైటీలో సభ్యులను చేర్చుకోలేదు అనే కంప్లయింట్ నాకు ఇస్తే విచారిస్తాను. ఎలిజిబులిటీ ఉన్న వాళ్ళు టాపర్స్ డెఫినేషన్ ప్రకారం వస్తే తప్పకుండా వారిని చేర్చుకోడానికి ఎలాంటి అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అబ్కారీ పాలసీ ఈ సంవత్సరం ఎలా వున్నదంటే ప్రభుత్వం ఆత్మ వంచన, పరవంచన చేసే ఉద్దేశ్యంతో మద్యనిషేదాన్ని ఆలోచిస్తున్నది. నూటికి తొమ్మిది అయిదు మంది కేవలం గీసే వారికి మాత్రమే సభ్యత్వం వుండాలని జి.ఓ. వున్నది. అసలు 95 మంది గీయని వాళ్ళకు అప్పజెప్పారు. హైదరాబాదు పట్టణంలో గీత పారిశ్రామిక సహకార సంక్షేమ సంస్థకు గీయని వాళ్ళను అప్పజెప్పారు. చిలకలగూడాలోని

కల్లు దుకాణంలో 5 శాతంలో ఒక శాతం కల్తీ కలిసిందని మూత వేశారు. ఆ ఎం.డి. మీద కేసు పెట్టలేదు. దానికి జవాబు చెప్పలేదు. పట్టణంలో వున్న వాటి మీద విచారణకు సిద్ధం అయితే మంత్రిగారు సభా కమిటీని వేయాలి. లేదా అక్కడ గీసే వాళ్ళు వున్నా, కాంట్రాక్టర్లు వున్నా రుజువు చేస్తారా? దయచేసి మంత్రిగారు జవాబు చెప్పాలి. ఈ కేసు పారిశ్రామిక సహకార సంక్షేమ సంఘానికి అప్పజెబుతారు. వాళ్ళు ఏమో కాంట్రాక్టర్లకు ఇస్తారు. అసలు ఈ కేసు ఎవరికి ఇస్తారు?

శ్రీ జి. వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఇది క్వశ్చన్‌కు సంబంధం లేకపోయినా రాఘవ రెడ్డిగారు రెయిజ్ చేశారు కాబట్టి నేను సమాధానం చెప్పదలచుకున్నాను. 95 శాతం ట్యాప్‌కు సంబంధించిన వాళ్లకు సభ్యత్వం యివ్వాలి. 5 శాతం ఇతరులకు ఇవ్వాలి. టి.సి.ఎస్. ఫార్మ్ అయిన తరువాత దాని సిద్ధాంతం అది. డిఫినేషన్ ఆఫ్ ట్యాపర్ క్రింద చెట్టు గీసే వాడు కాదు. కల్లు సప్లయ్ చేసే వాళ్ళు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నేను స్పెసిఫిక్‌గా రెండు ప్రశ్నలు అడిగాను. ఫలానా షాపులో కల్తీ అని తేలినప్పుడు షాపు ఓనర్ మీద కేసు ఎందుకు పెట్టలేదు? ఈ శాసన సభలో కనీసం కమిటీ వేసిన వాళ్ళు గాకున్నా ఈ హౌస్ లీడర్స్‌ము, మంత్రిగారు బయలు దేరి షాపును చూద్దాము. హైదరాబాదులో కల్లు గీసే వాళ్ళు వున్నారు, గీయని వాళ్ళు వున్నారు ఇవన్నీ పరిశీలించడానికి మంత్రిగారు సిద్ధమేనా?

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ 5 కిలో మీటర్ల దూరం వున్న దాని గురించి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మొదటిది 5 కిలో మీటర్ల లోపే. ఇప్పుడు 5 కిలో మీటర్లు తీసి వేశారు. అన్ని రూల్స్‌ను 'తుంగ' లో త్రొక్కుతున్నారు.

శ్రీ జి. వెంకటరెడ్డి:- 95 శాతం, 5 శాతం రెండు వున్నాయి. 95 శాతం అంటే చెట్టు ఎక్కి గీసే వాడు కాదు. కల్లు దుకాణంలో పని చేసే వాడు, కల్లు అమ్మే వాడు, కల్లు ట్రాన్స్‌ఫోర్ట్ చేసేవాడు, వాళ్లందరు సభ్యులుగా నమోదు కావచ్చు. అది 95 శాతం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఎంత మంది కల్లు అమ్ముతున్నారు? ఒక మనిషి కల్లు గీస్తే ఎంత కల్లు వస్తుంది? ఎంత మంది గీస్తారు? తమరి నియోజకవర్గంలో కూడా తమరికి తెలిసే వుంటుంది.

మిస్టర్ స్పీకర్:- రాఘవరెడ్డిగారు నేను కల్లు తీయలేను, మోయలేను. నాకు తెలుసు అంటే ఎలా? నాకు సబ్జెక్టు తెలుసు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అయ్యా తమరు చేశారు, తమరు మోసుకు పోయారని నేను చెప్పలేదు. ఒక మెంబర్ కల్లు తీస్తే మోసే వాళ్ళు ఎందరు? అమ్మే వాళ్ళు ఎంత మంది వుంటారు? భర్త గీస్తే భార్య అమ్ముతుంది. ఎవరెవరో ఈ ట్యాపర్ డిఫినిషన్ క్రింద సభ్యులు కావడం ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ జి. వెంకటరెడ్డి.- వివరంగా చెప్పాలనే అభిప్రాయం నాకు వున్నది చెబుతున్నాను ట్యాపర్స్ డెఫినిషన్‌ను ముందు తెలుసుకోవాలి అబ్కారి క్రింద హైదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన విషయం మనవిచేస్తున్నాను. ట్యాపింగ్ ప్రొఫెషన్ మీద ఆధారపడే వారికి సభ్యత్వం యివ్వాలని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. దాని ప్రకారం సభ్యత్వం ఇన్‌క్రీజ్ అయింది అవకతవకలు వుంటూనే వుంటాయి. మా నోటీసుకు ఏదయినా స్పెసిఫిక్‌గా తీసుకువస్తే తప్పక చర్య తీసుకుంటాము దీనిని ఎంకరేజ్ చేసే పరిస్థితి లేదు. Our Government headed by Sri Vijayabhaskar Reddy is taking all steps in this direction.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి - కల్తీ సారాను హైదాబాద్‌లో తయారు చేస్తున్నారు. ప్రభుత్వానికి నిజాయితీ వుంటే నలుగురిని తీసుకొని బయలుదేరి అక్కడికి వెళ్ళి చూస్తే వాస్తవం తెలుస్తుంది 'ఉష్ట్రపక్షిలా యిసుకలో తలదూర్చి అసలు లేనే లేదనే' పద్ధతిగా ప్రభుత్వ వ్యవహారం వున్నది. వారే కల్తీకి కారకులు అవుతున్నారు. ఇలాంటి వాటిని వారె ప్రోత్సహిస్తున్నారు.

Sri G. Venkata Reddy:- What is the actual complaint of Mr. Raghava Reddy, is he states specifically, I am prepared to answer.

శ్రీ ఎ. మాధవరెడ్డి.- సర్ ముఖ్యమైన ప్రశ్న

Mr. Speaker:- He may give that in writing so that he takes action. I have already given 22 minutes.

శ్రీ జి ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు).- హైదాబాద్‌లో మొన్న ఈ సారా నిషేధం తరువాత ఇక్కడ ట్రీస్ లేకపోయినా, కల్లు గీసే వారు లేకపోయినా కొత్తగా సొస్సైటీల సంఖ్యను పెంచి వాళ్ళకు కావలసిన వాళ్ళకు, కల్లు గీతకు సంబంధం లేని వారికి లైసెన్స్‌లు ఇచ్చిన మాట వాస్తవమేనా? భారీ ఎత్తున ట్యాపర్స్ అసోసియేషన్ మీద ఎలిగేషన్స్ వచ్చాయి. దీని మీద ప్రభుత్వం హౌస్ కమిటీని వేసి విచారణ జరిపిస్తుందా? హైదాబాద్‌లో ఎందుకు సొస్సైటీల సంఖ్య పెంచవలసి వచ్చింది? ఇక్కడ ఎన్ని చెట్లు వున్నాయి? ఎంత మంది ట్యాపర్స్ వున్నారు? చెట్లు లేని చోట సొస్సైటీలను పెంచడం ఏమిటి?

Sri G. Venkata Reddy:- The supplementary asked does not relate to the main question. There are baseless allegations that these people have taken some kind of. ముద్దు కృష్ణమనాయుడుకి *** విషయంలో క్వశ్చన్‌గా వేయడం అలవాటు అయిపోయింది I am specifically denying this. It is very very false. Please do not repeat such allegations.

XXX Expunged on ordered by the Chair.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, ఇక్కడ చెట్లు లేకపోయినా సొసైటీల సంఖ్య పెంచిన మాట వాస్తవమా, కాదా అని మంత్రిగారిని ముద్దు కృష్ణమ నాయుడు స్పష్టంగా అడిగారు. ఇక్కడ చెట్లు లేకపోయినా సొసైటీలు పెంచడానికి కారణం ప్రభుత్వం *** తీసుకున్నది అన్నారు. *** తీసుకోలేదని చెప్పడానికి సొసైటీల సంఖ్య ఎంతో చెప్పమనండి. గతంలో ఎన్ని సొసైటీలు వున్నాయి? ఇప్పుడు ఎన్ని సొసైటీలు వున్నాయి?

Sri G. Venkata Reddy:- Previously there was no question of forming any society here.

Mr. Speaker:- That is the answer you get. మీరు క్వశ్చన్ వేసిన దానికి స్పెసిఫిక్‌గా జవాబు చెబుతున్నారు. Do you want that no other question is taken up.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రాఘవరెడ్డిగారు స్పష్టంగా ప్రశ్న అడిగారు. ఇప్పుడు కో ఆపరేటివ్ వెల్‌ఫేర్ ఫెడరేషన్‌ను *** తీసుకుని మాచెర్ల జగన్నాథంగారికి అప్ప జెప్పారు.

మిస్టర్ స్పీకర్:- నో, నో *** అనేది రికార్డులోకి పోదు.

శ్రీ జి. వెంకటరెడ్డి:- *** అనే మాటను విత్‌డ్రా చేసుకోమనండి.

మిస్టర్ స్పీకర్:- *** అనేది ఇక్కడ రాదు. అది రికార్డులలోకి పోదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారిని నేను ఆరోపించడం లేదు. I am not at all accusing the Hon'ble Minister. ప్రభుత్వం సొసైటీని ఛైర్మన్‌కు అప్పజెప్పారు. వారి ప్రవర్తన చాలా స్పష్టంగా వున్నది. హైదరాబాద్‌లో షాప్ మూసి వేశారు. మరి ఎవరి మీద కేసు పెట్టాలి? గౌరవనీయ మంత్రిగారు రాఘవరెడ్డిగారి సజెషన్‌ను అంగీకరిస్తే శాంపుల్‌గా ఇవాళ వెళ్లి చూడవచ్చు. మరి మంత్రిగారు ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు? సొసైటీల బోగస్ మెంబర్‌షిప్ బయటపడుతుంది. *** అన్నీ బైట పడతాయి. 10 నిమిషాలు టైమ్ ఇస్తే అంతా చూపిస్తాము. నా నియోజకవర్గంలో మూడు గ్రామాల నుంచి కల్లు హైదరాబాద్‌కు వచ్చింది.

మిస్టర్ స్పీకర్:- మీరు వాళ్లకు సమయం ఇస్తే వారు మీ ఛాంబర్‌లో చర్చిస్తారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- శాసనసభలో స్పీకర్‌గారికి మనవిచేస్తున్నాను.

Mr. Speaker:- Let them give in writing they will take action.

---

XXX Expunged as ordered by the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:- హైదరాబాద్‌లో 20 హాస్పిటల్లు వున్నాయని అన్నారు. 20 హాస్పిటల్లు ఏ విధంగా వున్నాయో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- వారు 10 నిమిషాల సమయం మీరు అడిగిన ప్రకారం ఇస్తారు.

Sri G. Venkata Reddy:- I am prepared to spare even 100 minutes but after the session is over.

Mr. Speaker:- The subject is over.

**చేనేత పనివారలకు వైద్యసదుపాయాల నిమిత్తం ఆర్థిక సహాయం**

14-

*8518-సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి, పి. రామయ్య (నిడుమోలు), బి. వెంకటేశ్వర రావు, కె. బొజ్జి (భద్రాచలం):- చేనేత, జౌళి పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) చేనేత పనివారలకు వైద్యసదుపాయం నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కల్పించ టానికి మన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఏదైనా మొత్తాన్ని కేటాయించిందా;

(ఆ) అయినచో, గత మూడు సంవత్సరాలలో ఎంత మొత్తాన్ని ఇచ్చినారు; ఆ మొత్తాన్ని ఏ రూపంలో ఖర్చు చేసినారు?

చేనేత, జౌళి, పట్టుపరిశ్రమల శాఖామంత్రి (శ్రీ పి. వీరన్న):- (అ) అవునండీ.

(ఆ) ఈ పద్ధతి 1993వ సంవత్సరం నుంచి అమలుజరుగుతున్నది కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రు. 50 లక్షల వరకు మొత్తాన్ని మంజూరు చేసింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- చేనేత కార్మికులకు క్షయ వచ్చినా, అస్తమా వచ్చినా, నేత్ర పరీక్ష, కళ్ల జోళ్లు, స్త్రీలకు ప్రసూతికి సంబంధించిన ఖర్చులకు, అలాగే మంచి నీటి వసతి కల్పించాలని కేంద్ర ప్రభుత్వం రు. 50 లక్షలు ఇచ్చిందని చెబుతున్నారు. ఇప్పటి వరకు ఈ రు. 50 లక్షలు ఎంత మందికి ఇచ్చారు? ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? అసలు జిల్లాల వారీగా ఇస్తున్నారా? ఏ రకంగా ఇస్తున్నారు? ఆ వచ్చిన దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరు ఏమిటి? దరఖాస్తులు వచ్చిన వాటి అన్నిటికి ఇస్తారా? ఎందుకంటే ఈ వీవర్స్ తెల్లవారినప్పటి నుంచి రాత్రి వరకు దాని మీదనే దృష్టి కేంద్రీకృతం చేయడంతో దూది కడుపులోకి వెళ్లి క్షయ, అస్తమా అలాగే కళ్లు కనిపించకుండాపోవడం జరుగు
·20 తున్నది. ఈ సమస్యలన్ని సాధారణంగా ఎదుర్కొంటున్నారు. రూ. 1320 కోట్లతో కొత్త మగ్గాలను ఏర్పాటు చేయడానికి వాటికి కావలసిన వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వడం అలాంటివన్ని చేస్తామన్నారు. అటువంటి అప్పు ఇచ్చారా? ఎంతమందికి మగ్గాలు ఇచ్చారు? ఎంతమందికి వర్కింగ్ క్యాపిటల్ ఇచ్చారు? వైద్యం ఎంతమందికి కలుగజేశారు? ఏ విధంగా కలుగ జేశారు? డబ్బు ఇస్తున్నారా? లేకపోతే వైద్యం చేయించుకుని సర్టిఫికేట్ తెచ్చుకుంటె ఆ సర్టిఫికేట్ ప్రకారం ఇస్తున్నారా? ఏ పద్ధతిలో డబ్బు ఇస్తున్నారు?

శ్రీ పి. వీరన్న:– రాఘవరెడ్డిగారు చెప్పినట్లు ఈ రోజు ప్రతి జిల్లాలో ఏ జిల్లాకు సంబంధించి ఆ జిల్లాకు మెడికల్ ఫెసిలిటీస్ బిల్స్ మొట్టమొదటిగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫీసులో ప్రొడ్యూస్ చేస్తే దానిని రీఇంబర్స్ చేయడం జరుగుతోంది. ఇప్పటివరకూ అన్ని జిల్లాలకు కలిపి టి.బి., అస్తమా దానికి రీ ఇంబర్స్‌మెంట్ కొరకు 11928 మందికి ప్రపోజల్స్ పంపిస్తే ఇవాళ్టి వరకూ 1500 మందికి శాంక్షన్ చేయడం జరిగింది. దాని విలువ రు. 22 లక్షల 50 వేలు. కళ్ల టెస్టింగ్ కొరకు అద్దాల కొరకు 12019 మంది బెనిఫిషరిస్ సబ్మిట్ చేస్తే 4 వేల మందికి శాంక్షన్ చేయడం జరిగింది. దానికి గానూ రు. 7 లక్షల 60 వేల మిగతా కార్యక్రమాలన్ని మెటర్నిటీ బెనిఫిట్ కోసం 3385 మంది స్త్రీలు బిల్స్ దాఖలు చేస్తే 1000 మందికి మంజూరు అయింది. అది రు. 5 లక్షలు. కాంపెన్సేషన్ ఫర్ స్టెరిలైజేషన్ కోసం 24 వేల మంది అప్లికేషన్స్ పెట్టుకున్నారు. దాదాపు 1000 మందికి ఇవ్వడం జరిగింది. దాదాపు దానికి లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ రకంగా మిగతా కార్యక్రమాలన్నిటికి ఇప్పటివరకూ రు. 50 లక్షలు రిలీజ్ అయింది. అతి త్వరలో బిల్స్ రీపెమెంటు చేయడం జరుగుతుంది. మొత్తం రాష్ట్రంలో ఇంకా కొన్ని ప్రతిపాదనలు మేము తెప్పిస్తున్నాము. ఈ ప్రతిపాదనల కొరకు డబ్బు మంజూరు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం తయారుగా ఉంది. వెల్ఫేర్ మెజర్స్ చాలా స్ట్రింజెంట్‌గా తీసుకోవడం జరుగుతోంది. అది కూడా ఈ సంవత్సరమే మొదలయింది కాబట్టి కొంత ప్రొసిజరల్ డిలే అయింది. తప్పకుండా ఈ నెలాఖరి వారంలో చేస్తాము. వారు చెప్పిన ప్రకారం కేంద్ర ప్రభుత్వం వారు గ్రామీణాభివృద్ధి పథకం క్రింద రు. 1351 కోట్లు కాదు రు. 1531 కోట్లు ఇచ్చారు. దానిని గ్రామీణాభివృద్ధి పథకం క్రింద వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అవి తప్పకుండా అమలుచేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– క్యాటగారికల్‌గా అడిగాను. సమాధానం రాలేదు. రూ. 1351 కోట్లు కాదు రూ. 1531 కోట్లు అన్నారు. దాని క్రింద ఎంతమందికి రన్నింగ్ క్యాపిటల్ ఇచ్చారు. వారు చెప్పలేదు. రు. 50 లక్షలు మీరు చెప్పిన దాని ప్రకారం ఏదయితే వచ్చిందో అది అభ్యర్థులందరికీ సరిపోదు. రు. 22 లక్షలు ఒక సబ్జక్టుకే పోయింది. ఇంకా పరిష్కరించవలసినవి చాలా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వాన్ని ఎక్కువ డబ్బు అడగడానికి ఈ ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేసింది?

శ్రీ పి. వీరన్న:– ఏవయితే ప్రతిపాదనలు పంపించామో అవి మొత్తం శాంక్షన్ చేయడం కోసం ప్రయత్నం చేస్తాము. మొదటి విడతగా రు. 50 లక్షలు రావడం జరిగింది.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– చేనేత పారిశ్రామికుల సంక్షేమ కార్యక్రమాలలో భాగం గానే ఇంకా కొన్ని సంక్షేమ కార్యక్రమాల కోసం ప్రకటించిన పథకాలు కొన్ని ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ టెక్స్‌టైల్ మినిస్టరుగారు ప్రకటించిన దానిలో 8వ ప్రణాళికలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చేనేత పారిశ్రామిక కార్మికుల యొక్క పరిస్థితి మెరుగుపరచడానికి 3 లక్షల 27 వేల మందికి మగ్గాలు లేని కార్మికులకు సహాయం చేయడానికి అనే పేరుతో పెద్ద స్కీమును ప్రకటించారు. ఇందులో ఒక భాగంగా మన రాష్ట్రంలో ఉన్నటువంటి చేనేత కార్మికులకు ఎంతమందికి, ఈ లూమ్‌లెస్ కార్మికులున్నారో వారిలో ఎంతమందికి ఈ

సహాయం ప్రకటించారు? అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ఎస్.సి., ఎస్.టి. వారు చేనేత వృత్తి మీద బ్రతికే వారికి సంబంధించినంతవరకూ జె.ఆర్.వై., ఐ., ఏ.వై. ప్రకారంగా వాళ్ళకు ఇళ్ళు కట్టించి ఇవ్వడానికి ప్రకటించారు. అందులో ఎంత మందికి మన రాష్ట్రంలో ప్రకటించారు? దీనికి ఏ మాత్రం డబ్బు కేటాయించారు? ఆ వివరాలు కూడా చెబుతారా?

శ్రీ పి. వీరన్న:- ఏ కార్యక్రమం అయినా గ్రామీణాభివృద్ధి పథకం క్రింద తీసుకున్న కార్యక్రమం కోఆపరేటివ్ సొసైటీస్ బేస్ చేసుకుని కోఆపరేటివ్ సొసైటీలలో సభ్యులుగా కానివారి ఎవరయినా ఉంటే వారిని అందులో చేర్చుకుని వాళ్ళకు లాభాలు వర్తింప చేయాలని దానికి గానూ ఈ సంవత్సరానికి 53756 మంది మెంబర్స్‌ని ఐడెంటిఫై చేయడం జరిగింది. చేనేత సంఘాలలో సభ్యులుగా కాని వారిని ఐడెంటిఫై చేయడం జరిగింది. దానికి ప్రతిపాదనలు పంపాము. దానికి రు. 2151 లక్షలు సబ్సిడీ రూపంగా పంపడం జరిగింది. మొత్తం రు. 6263 లక్షలు అవసరం ఉంది కాబట్టి ఆ అవసరం నిమిత్తం రు. 2150 లక్షల కొరకు సబ్సిడీ రూపంగా ప్రతిపాదన పంపడం జరిగింది. ఆ మొత్తం వచ్చిన తరువాత ఈ సొసైటీల ద్వారా వాళ్ళకు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. ఇంకా ఐ.ఏ.వై. క్రింద ఈ మొత్తం సబ్సిడీ క్రింద రు. 29 లక్షల 26 వేలు ప్రకటించి 266 మంది బెనిఫిషరీస్‌కు ఐడెంటిఫై చేయడం జరిగింది. నూటికి నూరు పాళ్ళు వాళ్ళకు ఇళ్ళు కట్టించడం జరుగుతుంది. ఎంతమందికి ప్రపోజల్స్ వస్తే అంత మందికి ఎస్.సి.ఎస్.టి. లను తీసుకోవడం జరుగుతుంది. ఇంకా ఏమయినా ప్రతి పాదనలు ఉంటే చెప్పండి. తప్పకుండా నేను చూస్తాను.

శ్రీ పి. రామయ్య:- ఇప్పుడు మంత్రిగారు సెలవిచ్చినట్లు దేశవ్యాప్తంగా ఉన్న న్యూ ప్యాకేజీ స్కీము క్రింద ఇవన్నీ చెప్పారు. వారు ఎంతమందికి ఈ సదుపాయాలు అందాయని స్పష్టంగా అడిగితే ఆ సంఖ్య చెప్పలేదు ఎంతమందికి ఇవ్వగలిగారో చెప్పండి. వర్కింగ్ షెడ్స్, నివాస గృహాలు వాటితోబాటు ఆగిపోయిన మగ్గాలు, పని చేయకుండా ఉన్న చోట అటువంటి మగ్గాలకు వర్కింగ్ క్యాపిటల్ రన్నింగ్ క్యాపిటల్ ఈ స్కీము క్రింద సహాయం చేస్తామని కేంద్ర మంత్రిగారు చెప్పారు. దాని ప్రకారం వీరికి వస్తుంది. కనీసం 5 వేల రూపాయలయినా పని లేకుండా ఉన్న మగ్గానికి బ్యాంకు నుంచి అప్పు ఇప్పించడం కోసం చేపడతారా? లేదా? ఎంతమందికి ఆ విధంగా ఈ స్కీము క్రింద చేశారు? ఇప్పుడయినా ఆ పథకాన్ని అమలు జరుపుతారా? ఈ ఎస్.సి., ఎస్.టి. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఈ స్కీము ఉంది. వారిలో ఎంతమందికి ఈ వర్కింగ్ షెడ్స్ ఇచ్చారు? ఎంతమందికి ఆరోగ్య వసతులు కల్పించారు? ఎంతమందికి వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వ గలిగారు? హౌసింగు ఇవ్వగలిగారు?

శ్రీ పి. వీరన్న:- ఈ కేంద్ర ప్రభుత్వం ద్వారా స్పాన్సర్డ్ అయిన స్కీమ్స్ ప్రత్యేకంగా ఎస్.సి., ఎస్.టి.లకు కాకుండా డెస్టిట్యూటెడ్ వీవర్స్ కొరకు కొన్ని సొసైటీస్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది. ఆల్‌రెడీ రు. 22 లక్షల 80 వేలు విడుదల చేయడం జరిగింది. బిలో పావర్టీ క్రింద ఉన్న మెంబర్స్‌ను ఎన్‌రోల్ చేసి ఆ సొసైటీ ద్వారా

వారికి ఒక లక్ష రూపాయలకు తక్కువ కాకుండా ఒక్కొక్క సొసైటీకి గవర్నమెంటు మార్జిన్ మనీ సబ్సిడీ రూపంగా ఇవ్వడం జరిగింది. అది కాకుండా ఇంటిగ్రేటెడ్ డెవలప్ మెంట్ స్కీమ్స్, ప్రాజెక్టు ప్యాకేజ్ స్కీమ్స్ క్రింద హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంట్ స్కీమ్ కూడా ఈ సంవత్సరం మొదలయింది కాబట్టి ఒక్కొక్కటి మంజూరు అవుతోంది. గౌరవ 9.30 సభ్యులకు వివరాలు తరువాత కమ్యూనికేట్ చేస్తాను. ఎస్.సి., ఎస్.టి.కు ఇందిరా ఆవాస ఉ. యోజన పథకం క్రింద 226 మందిని ఐడెంటిఫై చేసి, శాంక్షన్ చెయ్యడం జరిగింది. ఇంకా ఏదయినా ప్రతిపాదన ఉంటే తప్పకుండా ఇళ్ళు కట్టించే ప్రయత్నం చేస్తాము. దాంతో పాటు ప్రతి సభ్యుడికి వీవింగ్ షెడ్ మంజూరు చేయాలనే ప్రతిపాదన పెట్టాము. ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం చేనేత కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను చేపడు తున్నాము.

శ్రీ టి. ముద్దుకృష్ణమనాయుడు:- వీవర్స్ ఎక్కువగా ఉండే ప్రాంతంలో సెపరేట్ హాస్పటల్స్ కడతారా? వారి పిల్లలు విద్యా బోధన కోసం సెపరేట్‌గా రెసిడెన్షియల్ స్కూల్స్ పెడతారా? పవర్ లూమ్స్‌కు స్లాబ్ సిస్టం మీద కరెంటు ఛార్జెస్ వసూలు చేస్తారా? పవర్ లూమ్స్‌కు ఛార్జెస్ బాగా పెంచేశారు. ఇబ్బంది పడుతున్నారు. హెచ్.పి.కి, రు. 50 చొప్పున చేస్తారా?

శ్రీ పి. వీరన్న:- చేనేత కార్మికుల పిల్లల కోసం విద్యాబోధనకుగాను ప్రత్యేకంగా స్కూలు పెట్టే ప్రతిపాదన ఇంతవరకూ లేదు. గౌరవ సభ్యుని సూచనను నోట్ చేసుకుని ప్రయత్నిస్తాను. పవర్ లూమ్స్‌కు స్లాబ్ సిస్టం గురించి అడిగారు. అది ఆలోచనలో ఉంది. తప్పకుండా వారి సమస్యలను తీర్చడానికి ప్రయత్నిస్తాను.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ నెం. 9067 (15) పోస్ట్‌పోన్డ్.

**ఆర్.ఆర్. జిల్లా, లక్ష్మీగూడ వద్ద ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ మండలిచే ఇండ్ల నిర్మాణం**

16-

*8747-సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు, ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్), టి. రాజేశ్వరరావు:- గృహనిర్మాణశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎం.ఐ.జి. 1, ఎం.ఐ.జి. 11 ఎల్.ఐ.జి 11 క్వార్టర్ల నిర్మాణం కోసం ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ మండలి, రంగారెడ్డి జిల్లాలోని లక్ష్మీగూడ వద్ద భూమిని సేకరించిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ మండలి 1989 సంవత్సరంలో కేటాయింపు పొందిన వారి నుండి డిపాజిట్లు తీసుకొన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) లబ్ధిదారులకు ఇంతవరకు క్వార్టర్లను కేటాయించకపోవడానికి గల కారణాలేవి;

(ఈ) సదరు క్వార్టర్ల నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగిన విషయం కూడా వాస్తవమేనా; అయినచో, ఆ విషయంలో తీసుకొన్న చర్యఏమి?

గృహనిర్మాణ శాఖామాత్యులు (శ్రీ పి. పెంచలయ్య):- (అ) అవునండీ.

(ఆ) అవునండీ;

(ఇ) ఇళ్లను నవంబరు 1992 సంవత్సరంలో కేటాయింపుదార్లకు కేటాయించడమయింది;

(ఈ) లేదండీ;

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:- అధ్యక్షా, 1992 నవంబరులో ఇళ్లు కేటాయించినట్లు చెప్పారు. పేపర్ మీదనే ఎలాట్ చేశారు. వాస్తవంగా మెంబర్స్‌కు అప్పగించలేదు; లక్ష్మిగూడాలో 400 ఇళ్లలో ఇన్‌కం గ్రూపు వారు తీసుకున్నారు. వీటి ఎస్టిమేషన్ రూ. 3 కోట్లు, రూ. 1 కోటి 85 లక్షలు మెంబర్స్ నుంచి వసూలుచేశారు. కాని ఇంతవరకు రిపోర్టులో మాత్రం ఇళ్లు పూర్తియినట్లు ఉంది; విండోస్, డోర్స్, సెప్టిక్ ట్యాంక్‌లు, ఎలక్ట్రిసిటీ కనెక్షన్స్ లేవు; నేషనల్ హైవే నుంచి లక్ష్మిగుడాకు రోడ్డు లేదు; ఇంటర్నల్ రోడ్స్ లేవు; మెంబర్స్ వడ్డీకి అప్పు తెచ్చుకుని డబ్బు కట్టారు. 4 సంవత్సరాలు అయిన తరువాత కూడా వారికి ఇళ్లు ఎలాట్ కాకపోతే, అటు వడ్డీ కట్టుకోవడం, ఇటు అద్దె ఇళ్లలో ఉంటూ అద్దె కట్టడం అంటే బోర్డు ఏ విధంగా పని చేస్తుందో తెలుస్తుంది. నిర్లక్ష్య వైఖరి, లేజీనెస్, ల్యాండ్ లిటిగేషన్స్ ఉన్నాయి. ల్యాండ్ లిటిగేషన్స్ ఉన్నప్పటికీ ల్యాండ్ ఎక్విజిషన్ కాకముందే డబ్బు వసూలు చేసి బోర్డు వారు తమ వద్ద ఉంచుకున్నారు లక్ష్మిగుడా వర్క్స్ పూర్తి చేసి ఎప్పటిలోగా మెంబర్స్‌కు హ్యాండోవర్ చేస్తారు? లక్ష్మిగుడా మాదిరిగా ఎన్ని కాలనీస్ హౌసింగ్ బోర్డుని ఉన్నాయి? ప్రైమరీ స్టేజ్‌లో డబ్బు కలెక్టు చేసి ఇప్పటివరకు ల్యాండ్ ఎక్విజిషన్ కానివి ఎన్ని ఉన్నాయి?

శ్రీ పి. పెంచలయ్య:- లక్ష్మిగుడా హౌసింగ్ బోర్డు కాలనీలో టోటల్‌గా మూడవ వంతు కాస్ట్‌ను మూడు వాయిదాలలో కట్టాలి; ఫస్టు ఇన్‌స్టాల్‌మెంట్ మే నెల, 1989లో, రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ డిసెంబరు, 1989లో, మూడవది ఆగస్టు, 1990లో కట్టారు. ఆ వెంటనే లాటరీ వెయ్యడము, హౌసెస్ కన్‌ఫర్మ్ చెయ్యడం జరిగింది. వెంటనే నిర్మాణం మొదలయి, 90 ఆగస్టులో 75 శాతం పని అయిన తరువాత 1992లో ఎలాట్‌మెంట్ ఇచ్చాము. వారు చెప్పినట్లు రు. 1 కోటి 85 లక్షలు డిపాజిట్ చేస్తే, హడ్కో నుంచి రు. 1 కోటి 85 లక్షల 72 వేలు లోన్ క్రింద ఇచ్చాము; ఎం.ఐ.జి. I, II, ఎల్.ఐ.జి. I అని మూడు ఫేజెస్ ప్రోగ్రాం ఇది; చాలా వరకూ కంప్లీట్ అవుతోంది. కాంట్రాక్టర్స్ వల్ల డిలే కావడం వాస్తవం. హార్డ్ స్టోన్స్ ఉంది; దాని వల్ల లేట్ అయింది. ఎలక్ట్రిఫికేషన్‌ను ఎలక్ట్రిసిటీ బోర్డుకు ఇచ్చాము; వాటర్ వర్క్స్‌కు హైదరాబాద్ మెట్రోవాటర్‌కు పని ఇచ్చాము; వారు ఇతరులకు కాంట్రాక్టుకు ఇచ్చారు; దాని వల్ల కూడా కొంత ఆలస్యం అవుతోంది; 1994 ఫిబ్రవరి సెకెండ్ వీక్‌లో మెంబర్స్‌కు హ్యాండోవర్ చెయ్యడం జరుగుతుంది. రాష్ట్రంలో ఎన్ని గృహాలు ఏ ఏ దశలలో ఉన్నాయి అన్నారు; ఆ వివరాలు చాలా ఉన్నాయి. వారు ఉత్తరం వ్రాస్తే సమాధానం పంపుతాను.

## తుమ్మలపల్లెలో యురేనియం నిక్షేపాలు

17-

*8841-సర్వశ్రీ పి. అశోక గజపతిరాజు, వై. రామకృష్ణుడు (తుని):- చిన్న తరహా పరిశ్రమలు, గనులు, భూవిజ్ఞాన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్‌లోని తుమ్మలపల్లెలో యురేనియం నిక్షేపాలను కనుగొన్న విషయం, ఈ విషయమై అన్వేషణాత్మకమైన గని తవ్వకం జరిపిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దాని ఫలితములెవ్వి?

గనులు, చిన్న తరహా పరిశ్రమల శాఖమంత్రి (శ్రీ సి.హెచ్. వెంకట హరరామ జోగయ్య):- (అ) అవునండీ.

(ఆ) హైదరాబాదులోని ఆటమిక్ ఎనర్జీ శాఖవారు మెటలర్జికల్ పరీక్ష నిమిత్తం పెద్ద మొత్తంలో ముచ్చలను సేకరించారు. గని త్రవ్వకం పనులు పూర్తిచేసినందున గనిని మూసివేయడమయింది. ఆర్థికపరంగా నిక్షేపాల విలువ నిర్ధారణ పని జరుగుతున్నది.

Sri P. Ashoka Gajapathi Raju:- When was this discovery of this metal has taken place? When is the economic evaluation report accepted? If there is an undue time-lag why and what is the reason for it?

శ్రీ సి.హెచ్. వెంకటహరరామ జోగయ్య:- 1987వ సంవత్సరంలో ఎక్స్‌పెడిషన్ మొదలయింది. యురేనియం డిపాజిట్స్ వేల సంఖ్యలో ఉన్నాయని తెలుపడం జరిగింది. యురేనియం కంటెంట్ .05 శాతం మాత్రం ఉన్నట్లు ప్రాథమికంగా అయిన పరిశీలన వల్ల తేలింది. డోలమైట్ లైం స్టోన్‌లో మిక్స్ అయి ఉండడం వల్ల, యురేనియంను సెపరేట్ చేసి తీసుకురావడానికి ఖర్చు ఎక్కువగా ఉంటుందని ప్రాథమికంగా నిర్ధారణ చెయ్యడం జరిగింది. ఏ విధంగా ఎక్స్‌ప్లాయిట్ చెయ్యగలము అనే దానికి రీసెర్చి చేస్తున్నారు. దాని రిజల్ట్ ఇంతవరకూ రాలేదు. ప్రస్తుతం బాబా అటామిక్ రీసెర్చి సెంటర్ ల్యాబరేటరీకి మెటలర్జికల్ స్టడీ కోసం పంపారు. ఆ రిపోర్టు ఎప్పటికి వస్తుందనే దానికి సరైన సమాధానం లేదు.

## PAYMENT OF COMPENSATION BY M.C.H. FOR LANDS ACQUIRED FOR WIDENING OF ROADS

18-

*8299-(M)-Q.- Sri Mohd Virasat Rasool Khan (Charminar):- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that several people of twin cities have surrendered their costly lands for road widening by Municipal Corporation of Hyderabad;

(b) how many roads were taken up and how many roads are proposed to be taken up;

(c) whether it is a fact that compensation has not been paid to the persons who have surrendered their lands in 1985-90;

(d) whether it is also a fact that in some cases the High Court has given orders for payment of compensation; but the Municipal Corporation has failed to pay the compensation; and

(e) if so, the reasons therefor?

Minister for Municipal Administration and Urban Development (Sri M. Narasimha Reddy):- (a) Yes, Sir.

(b) 123 roads have been taken up and 15 roads are proposed to be taken up.

(c) Compensation has been paid to all those claimants who have produced valid documents.

(d) and (e) In certain cases due to non-production of title deeds/ownership documents compensation could not be paid.

,·40 Sri Mohd. Virasat Rasool Khan:- Mr. Speaker Sir, it is a very important matter and I want your kind attention in this matter. All the road wideniq work in the twin cities has been stopped since three years. Lot of road widening work has taken place in 87, 88 and after that no road widening work has been done in the twin cities and compensation has to be paid to the parties. There are some parties who have surrendered their costly land of about five acres. There is a single party who has surrendered five acres of costly land to Municipal Corporation of Hyderabad in 86. Till date no compensation has been paid to the party. In the old city a number of parties have surrendered their costly land. Till date no compensation has been paid. The Municipal Corporation has to pay lakhs and lakhs of rupees to the parties from whom they have taken the land. The same municipal officers are entering their houses and snatching their T.Vs and sofa sets saying that they have not paid municipal taxes, whereas the Municipal Corporation of Hyderabad has to pay lakhs and lakhs of rupees to the owners of land. They are not paying

inspite of repeated requests. There is also a High Court judegment. Till date they have not paid. I don't understand what is the reason for this. It is a very important matter and the Municipal Corporation of Hyderabad is taking land for road widening. They are making less payment per sq.yard. When such is the case how the parties will come forward? How they will surrender their costly land to the Corporation? In this connection I want an assurance from the Minister. The minister is very kind. He has taken a number of steps in this regard. He has inspected the old city area. He has given instructions to the officers. I request that the Minister should issue orders to make payment to the persons who have surrendered their costly land for road widening especially in old city.

మిస్టర్ స్పీకర్:- సభ్యుడు చెబుతున్నాడు. స్టేటుమెంటుకు సంబంధించినది I am not allowing it. స్టేటుమెంటు ఇచ్చిన తరువాత శ్రీ నాగేశ్వరరావుగారు, శ్రీ విద్యాధరరావుగారు వేళ్ళు అందరు కలసి మాట్లాడినా స్టేటుమెంటు ఇచ్చిన తరువాత ఎవరూ మాట్లాడినా అటువంటి మాటలు రికార్డులోకి పోరు.

(సభ ఉదయం 10.59 గం.లకు తాత్కాలికముగా వాయిదా పడినది)

(సభ తిరిగి ఉదయం 11.25 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ రోజు రాయలసీమ మొత్తంలో కూడ ఇల్లీసిట్ సారాయి, దొంగ సారా విచ్చలవిడిగా రావడం వల్ల యిటీవల మైదుకూరులో 24 మంది చనిపోవడం జరిగింది. అంతేగాకుండా యీ రోజు కేబినెట్‌లో ఎవరైతే మంత్రులుగా వున్నారో, వారందరికి కూడ సంబంధాలు వున్నవనే వాస్తవాలు వున్నవి.

Mr. Speaker:- Unless you have a specific proof, you are not supposed to.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- దానివల్ల కొన్ని వందల పేద ప్రజల ప్రాణాలు తీసుకుంటున్నారని తమకు నేను తెలియచేస్తున్నాను. ఈ విషయములో ముఖ్యమంత్రిగారికి కూడ అనేక సందర్భాలలో యీ అన్ని విషయాలు చెప్పడము జరిగింది. పేపరు ద్వారా మేము డిమాండ్ చేశాము. ప్రొహిబిషన్ అని ఏదైతే చెప్పారో ఆ ప్రొహిబిషన్ అంతా కూడ ఒక ఫార్స్‌గా తయారు అయిందని కూడ నేను మీకు తెలియచేస్తున్నాను. అంతేకాకుండా యిటీవల జరిగిన మైదుకూరు యిన్సిడెంటు గురించి ఆలోచన చేసి ఒక జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేస్తే, ఆ జ్యుడిషియల్ ఎంక్వయిరీ కూడ....

(ఇంటరప్షన్స్)

Sri T. Jeevan Reddy:- What is going on? What is it?

***Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- స్టేటుమెంటుకు కన్సర్న్ కాదు. జీరో అవర్‌లో మాట్లాడుతున్నారు.

Sri T. Jeevan Reddy:- I am asking a particular point. అంతేగాని but it is not a discussion.

Mr. Speaker:- No discussion on the statement.

శ్రీ ఏ. మాధవరెడ్డి:- ఆయన ఎవరు అడగడానికి?

Mr. Speaker:- He is a Member. వారెవరు అంటే మీరెవరు? మీరు కూడ అడగకూడదు. కూర్చోండి. ఇల్లిసిట్ లిక్కర్ మీద కూడ 304 వుంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మేము కూడ యిచ్చాము 304.

మిస్టర్ స్పీకర్:- మీరు ఇవ్వలేదు అనలేదు. నేను చెప్పేది - రేపు డిస్కషన్‌లో వస్తుంచి గనుక అది డ్యుప్లికేట్ అవుతుంది, మీరు మాట్లాడుతున్నారు అని - ఇల్లిసిట్ లిక్కర్‌కు సంబంధించిన 304 రేపు వుంది. దానిమీద మాట్లాడితే రేపు డ్యుప్లికేట్ అవుతుంది. మీరు ఏమ్మైనా చెప్పండి నేను వద్దు అనడం లేదు. కాని అది అయిపోయింది స్టేటుమెంటుకు సంబంధించింది - Do not attribute such a thing. ఏమ్మైనా వుంటే ప్రూఫ్ ఇచ్చి చెప్పవలసింది చెప్పాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అదే చెబుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మేము ఎట్రిబ్యూట్ చేయడం లేదు. వారి సభ్యులే ఎట్రిబ్యూట్ చేశారు. ముఖ్యమంత్రిగారిని మేము అభినందించాము. వారు ఎట్రిబ్యూట్ చేస్తే, దాని నుండి బయటపడమని చెబుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- దానికి దీనిని సంబంధం లేదు, జీరో అవర్‌కు సంబంధం లేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- జీరో అవర్‌లో ఒక సభ్యుడు ఎన్ని నిమిషాలు మాట్లాడాలో చెప్పండి.

11.00 ఉ. మిస్టర్ స్పీకర్:- నేను మూడు నిముషములకన్నా ఎక్కువ ఇవ్వదలచుకోలేదు. నా పర్మిషను లేకుండా ఇప్పుడు మీరు లేచి అడిగారు. నేను ఏమి చేస్తాను? అందరూ అంతే.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, మేము కూడా అలాగే చేస్తాము.

మిస్టర్ స్పీకర్:- అది మీ విజ్ఞత. I do not object. That is left to you. That is left to the people.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్‌లో అత్యవసరమైన సమస్యను మాత్రమే ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావాలి.

మిస్టర్ స్పీకర్:- అది కూడా నా పర్మిషను తీసుకొని చెబితే బాగుండేది. మీరు కూడా అంతే కదా? మీకు హక్కులేదని అన్నాను, అలాగే వారికి హక్కు లేదని అన్నాను. మీరు ఎందుకు అనిపించుకుంటారు, మీరు కూర్చోండి. జీరో అవర్‌లో 3 నిముషముల కన్నా ఎక్కువ సమయం తీసుకుంటే, I have to cancel the zero hour and go to the next subject. అందరికీ అవకాశం రావాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను చెప్పేది కొత్తది ఏమీ కాదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- జీరో అవర్‌లో సమస్యను క్లుప్తంగా చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- నేను కూడా అదే చెబుతున్నాను. ఇప్పుడు మిమ్ములను ఎవరు మాట్లాడనిచ్చారు? నా పర్మిషను లేకుండా మాట్లాడుతున్నారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- మీరు ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు కూడా అంటున్నాను. నేను చెప్పిన తరువాత ఇట్లాగ నిలుచుంటాను అంటే ఎలాగ? మిమ్ములను కూర్చోమని అంటే కూర్చోను అంటే ఏమి చేస్తాను. కూర్చోవలసిన ధర్మం మీ మీద ఉంది, కూర్చోండి. నాట్ టు టేక్.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మెదుకూరు ఇన్సిడెంటులో ఒక ప్రక్కన జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తే మరొక ప్రక్క ఎవరైతే దోషులు ఉన్నారో వారిలో ఒక మంత్రికి సంబంధం లేదని ముఖ్యమంత్రిగారే చెప్పి జుడీషియల్ ఎంక్వయిరీని డైల్యూట్ చేసారని మీకు నేను తెలియచేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఏ విధంగా రాయలసీమలో దొంగ సారా ప్రవహిస్తున్నదో దానికి కాంగ్రెస్ నాయకులు ఏ విధంగా బాధ్యతవహించారో చెబుతున్నాను. ఇవన్నీ కొత్త విషయాలు కాదు. నేను చీఫ్ మినిస్టరుగారి స్టేట్‌మెంట్ చెబుతున్నాను. మెదుకూరు ఇన్సిడెంటులో చీఫ మినిస్టరుగారు జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తూ అయనే ఆ జుడీషియల్ ఎంక్వయిరీ డైల్యూట్ చేసే విధంగా ఒక మాజీ మంత్రికి సంబంధం లేదని క్లీన్ చిట్ ఇచ్చారు. ఎవరిమీద అయితే ఆరోపణలు

ఉన్నాయో వారిమీద ఏ ఆరోపణలు లేవని ఆయన క్లీన్ చిట్ ఇచ్చారు ఇది చాలా అన్యాయం. ఇది ఆ జుడిషియల్ ఎంక్వయిరీని డైల్యూట్ చేస్తున్నదని మీకు తెలియ చేస్తున్నాను. ***

(ఇంటరప్షన్స్)

**Mr. Speaker:-** It will not go into the record.

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-** ***

**Mr. Speaker:-** It is not important. అటువంటి విషయాలు చెప్పడం మంచిది కాదు.

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-** ఇది మేము చెప్పడం కాదు.

**మిస్టర్ స్పీకర్:-** ఎవరు చెప్పినా చెప్పకపోయినా ఆ సబ్జెక్టు జీరో అవర్‌లో చెప్పేది కాదు. It is not important. *** ఎవరిని అన్నా రికార్డులోకి పోకూడదు. It will not go into the record.

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-** రాయలసీమలో దొంగసారా ఉత్పత్తిచేసి అమాయకులైన వారి ప్రాణాలు తీస్తున్నారని మనవిచేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్:-** మీరు ఇలిసిట్ లిక్కర్‌వల్ల అమాయకుల ప్రాణాలు పోయాయని చెప్పవచ్చు కాని ఫలానా వారివల్ల అని ఎట్లాగ అంటారు? It will not go on record.

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-** ఈ రోజున ఒక మాజీ మంత్రి స్టేట్‌మెంట్ ఇచ్చారు, మీరు చూసారు.

**మిస్టర్ స్పీకర్:-** మాజీ మంత్రి స్టేట్‌మెంట్ రిఫరెన్సు రాదు.

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-** అది రాకపోవచ్చు.

**మిస్టర్ స్పీకర్:-** రాదు.

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-** అధ్యక్షా, మీరు ఆలోచించవలసిన విషయం ఏమిటంటే....

---

***Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- దీనిమీద యాక్షన్ తీసుకోమని అంటాను కాని స్టేట్మెంట్ ఎట్లాగ ఇచ్చారని ఎలాగ అడుగుతాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఏవి అసెంబ్లీ రికార్డులోకి పోకపోతే మీరెందుకు, మేము ఎందుకు ఇక్కడ.

మిస్టర్ స్పీకర్:- ఎవరి పేరు లేకుండా మీరు ప్రభుత్వం దృష్టికి ఏమైనా తీసుకొని వస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ***

Mr. Speaker:- In the Zero Hour, there cannot be any demand. I am not allowing.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ***

Mr. Speaker:- It does not go to the record; I am not allowing.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ***

(ఇంటరప్షన్స్)

***

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I am not allowing all these things. It does not go into the record. జీరో అవర్ ఎట్లాగ వాడాలో తెలియకపోతే ఏమి చేస్తారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఎందుకు ఇవ్వరు?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్లో ముఖ్యమంత్రి రావాలని మీరు మాట్లాడతారా? యు కెన్ ఇంటిమేట్ దెమ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ***

---

***Expunged as ordered by the Chair.

Mr. Speaker:- I am not allowing all these things.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది నగ్నసత్యం, మీరు దాచిపెట్టినా దాగదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఏ. మాధవరెడ్డి:- ***

మిస్టర్ స్పీకర్:- దయచేసి అంతాకూర్చోండి. టి.డి.పి. సభ్యులను కూర్చోమని చెప్పమని వారి డెప్యూటీ లీడరును కోరుతున్నాను. అదే విధంగా I ask the Chief Whip also to ask them to take their seats.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, ***

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ప్రొవోకేషను వద్దు అంటే ప్రొవోకేట్ చేస్తున్నారు. Nothing will go on the record.

(Interruptions)

Sri Gali Muddukrishnam Naidu:- ***

Mr. Speaker:- I do not allow anything. Mr. Nageswara Rao, second one. జీరో అవర్‌కు స్టేట్‌మెంట్ లేదు. I do not allow. మీరు జీరో అవర్‌లో చీఫ్ మినిస్టర్ వచ్చి స్టేట్‌మెంట్ చేయమని అడగలేరు. You cannot claim.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఆ నోటికి తాళాలు లేవా? వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడ తారేమిటి?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి, take your seats, again I am saying take your seats, resume your seats. మర్యాద తెలియకపోతే ఎలాగ? resume your seats.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. తమరు జీరో అవర్ బిజినెస్ టేకప్ చేసారు. చాలా అవసరమైనటువంటి విషయం, సమాజం అంతా ఆవేదనతో ఎదురుచూసే

***Expunged as ordered by the Chair.

విషయం అని భావించినప్పుడు ప్రస్తావించడానికి సంపూర్ణమైన హక్కు ఉండి టీటివంటి రూలు ప్రకారం తగు నోటీసు ఇచ్చి ప్రస్తావించవచ్చు. ఈ సభలో ఉన్నటువంటి ఒక సభ్యుని పైన కాని ఇంకొక సభ్యుడిపైన కాని తీవ్రమైన అభియోగం చేయాలని అన్నప్పుడు రూల్సు స్పష్టంగా ఉన్నాయి. ఎస్టాబ్లిష్డ్ కన్వెన్షన్స్ కూడా వున్నాయి. ఆ సభ్యుడికి నోటీసు ఇచ్చి నేను ఈ విషయం పైన మీ మీద ఆరోపణ చేస్తున్నానని చెప్పడం సాంప్రదాయం. అట్లా కాకుండా జీరో అవర్‌లో అవకాశం తీసుకుని చాలా సీరియస్ టైప్ ఆఫ్ ఎలిగేషన్స్ చేసుకుంటూ - ముఖ్యమంత్రిగారు సభకు రావాలని డిమాండు చేయడం అనేది Can it become a part of the Zero Hour? I want a ruling on this.

Mr. Speaker:- It will not become a part of the Zero Hour ఏదైనా ఉంటే జీరో అవర్‌లో వాడుకోవాలి కాని - జీరో అవర్‌ను జీరో అవర్‌గా వాడుకునే సౌమ్యం లేకుండా మేము అట్లాగ వాడుకుంటాము. అట్లాగే మాట్లాడుతాము అని అంటే ఎట్లాగు? That does not go to the record. I have already said it.

శ్రీ పి. ధర్మారావు:- అధ్యక్షా, నాది ఒక సబ్‌మిషన్ చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు మెదుకూరు ఇన్సిడెంట్‌లో జుడిషియల్ ఎంక్వైరీ డైల్యూట్‌చేయాలనే ఉద్దేశ్యముతో స్టేటుమెంటు యిచ్చినారు అని అన్నారు. Most unfounded, uncharitable statement. With all sincerity and seriousness, the Chief Minister has appointed the Judicial Enquiry even before anybody demanded for it. He himself suo motto appointed the Judicial Enquiry with all sincerety. వారి స్టేటుమెంటు గురించి చెప్పాలంటే ప్రభుత్వానికి ప్రిలిమినరీ సమాచారం అందిన తరువాత ఆ సమాచారాలను బట్టి జుడిషియల్ ఎంక్వైరీ వేస్తారు. ఆ సమాచారంలో ఉన్న మాటకు ముఖ్యమంత్రిగారు చెబితే తప్పుగాని - జుడిషియరీ ఎంక్వైరీ డైల్యూట్ చేయడం గానీ, సబ్‌జుడీస్ గాని లేదు. ముందు వారికి ప్రిలిమినరీ సమాచారం వచ్చింది కాబట్టి ఆ సమాచారం సంగతి బయట చెప్పవచ్చు. దానికి ఏదో తప్పు చేసినట్లుగా ముఖ్యమంత్రిగారు సభకు రావడం లేదు అని అంటే ఎట్లాగు. ప్రతి రోజూ సభకు ముఖ్యమంత్రిగారు వస్తున్నారు. మిగతా అందరి చీఫ్ మినిస్టర్స్ కంటే ఎక్కువగానే వస్తున్నారు. అసలు ఈ హౌస్‌కు రాని ప్రతిపక్ష నాయకులు సంగతి ఏమిటని అడుగుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- చర్చలో కాంట్రవర్సీస్ వచ్చినప్పుడు వేడిగా వాడిగా జరిగిన సందర్భాలు ఎన్నో వున్నాయి. ఈ హౌస్‌లోనే చూసినాము.....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- *** అనే మాట ఏమిటండి? Let him withdraw that word *** అనే పదము అన్‌పార్లమెంటరీ వర్డు అనే వారికి తెలియదేమో....

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఎవరు పేర్లు తీసినా రికార్డులోకి పోదు అని నేను యిందాక రూలింగు యిచ్చాను. వారు మాట్లాడినా, వీరు మాట్లాడినా రికార్డులోకి పోదు అని చెప్పినాను. వారిని చెప్పనివ్వండి.... వారు చాలా సౌమ్యంగా చెబుతున్నారు. హాట్ డిస్కషన్స్ అయితే రికార్డులోకి పోకూడదు అని వారు కూడా చెప్పే పద్ధతి లాగ కనపడుతున్నది....

శ్రీ ఏ. చెంగారెడ్డి:- నా మీద ఎలిగేషన్స్ చేస్తున్నారు.... నోటీసు యివ్వమనండి.

మిస్టర్ స్పీకర్:- రికార్డులోకి పోదు అని నేను చెప్పిన తరువాత మీరు అట్లాగ అంటే ఎట్లాగు? మీరు రికార్డులో పోవాలని ఉద్దేశ్యము ఉందా? ఉద్దేశ్యము ఉంటే చెప్పండి. You are a Minister.

శ్రీ ఆర్ చెంగారెడ్డి:- *** చూసుకుని అనవసరంగా మాట్లాడుతున్నాడు.

మిస్టర్ స్పీకర్:- అటువంటివి పోవు అని చెప్పిన తరువాత మరల ఏమిటండి? I request all the Members to study the rules and come to the House. What is this?

శ్రీ కె. విద్యాధరరావు:- యిక్కడ ఒక విషయం గుర్తించవలసిన అవసరం ఉంది. చర్చ మీద వెంటనే ప్రభుత్వము స్పందించవలసిన అవసరం ఉంది. చర్చ యొక్క సారాంశము - స్టేటుమెంట్సు పరంపరంగా అధికారపక్షం సభ్యులు యిచ్చిన సందర్భాలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌కు సంబంధించినది కాకపోతే రికార్డులోకి పోదు అని చెప్పినాను. రోశయ్యగారు ఎందుకు మాట్లాడినారు. ధర్మారావుగారు ఎందుకు మాట్లాడినారు, జీరో అవర్‌లో ఎందుకు మాట్లాడినారు అని అంటే - There are some precedents also.

శ్రీ కె. విద్యాధరరావు:-పరంపరంగా ముఖ్యమంత్రిగారు యిచ్చిన స్టేట్‌మెంట్స్, కాంగ్రెస్ పార్టీవారు యిచ్చిన స్టేట్‌మెంట్స్ - I am not at all talking about Zero Hour I am talking about the shouting by the Ministers. దానికి స్పందనగా మాట్లాడు తున్నాను ముఖ్యమంత్రిగారు చేసిన స్టేట్‌మెంట్స్, శాసనసభ్యులు చేసిన స్టేట్‌మెంట్స్ తీసుకుని మిత్రులు చంద్రబాబునాయుడుగారు చెబుతున్నారు. మీరు *** అదుపులో పెట్టుకుంటే -

***Expunged as ordered by the Chair.

ఎదుటివాడు *** అదుపులో పెట్టుకుంటారు. యిక్కడ యిందాక దగ్గుబాటిగారు ముఖ్య మంత్రిగారి స్టేటుమెంటు అవసరం అన్నట్లు చెప్పారు ఎట్లాగు అవసరమో చెప్పాలి . .

మిస్టర్ స్పీకర్:- చేయవలసిన ధర్మం.... అది అవసరం.

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనలో - ***

మిస్టర్ స్పీకర్:- మీరు జీరో అవర్‌లో మాట్లాడవలసినది కాకుండా మొత్తం ఎడ్వాంటేజ్ తీసుకుని మాట్లాడితే ఎట్లాగు? మీరు మాట్లాడినది రికార్డ్సులోనికి పోదు.... .

శ్రీ కె. విద్యాధరరావు:- ఎడ్వాంటేజ్ వారి పార్టీ వారు చేసిన ప్రకటనలు, ముఖ్య మంత్రిగారు చేసిన ప్రకటన వలన మాకు అవకాశం కలిగింది. జుడిషియల్ ఎంక్వైరీ వేశారు. హైకోర్టు జడ్జితో ఎంక్వైరీ వేయాలి. అటువంటిది డిస్ట్రిక్ట్ జడ్జితో జుడిషియల్ ఎంక్వైరీ వేశారు. *** తరువాత చెబుతారు అని అంటే - యిది డైల్యూట్ చేయడం కాదా.

మిస్టర్ స్పీకర్:- వెంగారెడ్డిగారి మీద నోటీసు యివ్వకుండా మాట్లాడితే అది రికార్డులోనికి పోదు. It will not go into the record.

శ్రీ కె విద్యాధరరావు:- ***

Mr. Speaker:- This will not go into the record.

Sri K. Vidyadhara Rao:- Kiran Kumar Reddy made the allegations.

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావుగారూ మీరు మాట్లాడండి.... యిందాకటినుంచి వారు చెప్పిందే చెబుతూ 40 నిముషాలు తీసుకున్నారు....

శ్రీ కె. విద్యాధరరావు:- యిది జీరో అవర్ కాదు. ***

మిస్టర్ స్పీకర్:- ఆయన రేపు వచ్చి ఏదో యిస్తారు యిది జీరో అవర్‌కు సంబంధం కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- ***

మిస్టర్ స్పీకర్:- మీరు ఏమి చెప్పినా రికార్డులోనికి పోదు అని చెప్పిన తరువాత ఏమిటండి యిది.... నేను నాగేశ్వరరావుగారిని పిలుస్తున్నాను. మీరు జీరో అవర్‌ను యుటిలైజ్

***Expunged as ordered by the Chair.

చేసుకోండి. లేకపోతే నేను లేకుండా డిసిషన్ తీసుకుని ఆ తరువాత మీకు చెప్పి తీసుకుంటాము. జీరో అవర్‌ను సరిగా ఉపయోగించుకొనకపోతే ఎట్లాగు? ఏమైనా అంటే ఒకేసారి 10 మంది సభ్యులు లేస్తారు 40 నిముషాలు సమయం తీసుకుంటారా?

**Sri P. Nageswara Rao:-** With due respect to the Chair, I want to raise in the Zero Hour, if you protect me. జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేసినారు. వారు రైజ్‌చేసినారు. వీరు రైజ్‌చేసినారు. యిప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉంటుందా? జీరో అవర్‌లో ఉంటుందా? చెప్పండి.

**మిస్టర్ స్పీకర్:-** 40 నిముషాలు టైము తీసుకున్నారు. జీరో అవర్ యుటిలైజ్ చేసుకోవడం లేదు. లేనిపోని ప్రొవొకేషన్స్‌కు పోతున్నారు.

(ఇంటరప్షన్స్)

**శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:-** ***

(ఇంటరప్షన్స్)

**శ్రీ పి. నాగేశ్వరరావు:-** హౌస్‌ను ఆర్డరులో పెట్టి అప్పుడు చెప్పండి.

**మిస్టర్ స్పీకర్:-** హౌస్ ఆర్డరు లేనప్పుడు ఎడ్జర్న్ చేస్తాను. నేను ఏమీ చేయలేను. నేను ఒక్కడినే నోరు మూసుకోలేను.

(ఇంటరప్షన్స్)

11.50 ఉ. **మిస్టర్ స్పీకర్:-** కూర్చోమని పదే పదే అన్నాకూడా కూర్చోలేదు. ఇప్పుడు మాట్లాడింది, ఇంతకు ముందు మాట్లాడింది ఏదీ కూడా రికార్డులోకి పోదు. జీరో అవర్‌లో మాట్లాడవలసింది ఇప్పుడు మాట్లాడుతున్నారు కాబట్టి ఏదీకూడా రికార్డులోకి వెళ్లదు

(ఇంటరప్షన్స్)

**శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:-** ఎవరు చెబితే మీరు వింటారు సార్. ప్రభుత్వానికి పరిపాలించే హక్కు లేదు....

(ఇంటరప్షన్)

---

***Expunged as ordered by the Chair.

శ్రీ పి నాగేశ్వరరావు:- ఈ ప్రభుత్వము స్పందించవలేదు....

---

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నేను ఎంతో ఓపికతో బతుతున్నాను. నా ఓపికను పరీక్షిస్తే బాగుంటుంది. ఇంత ఓపిక ఎవరికీ ఉండదు. మీరు ఇంకా 5 రోజులు ఎక్కువగా మీటింగులు నడవాలని అన్నారు. ఇందుకేనా మీరు కోరింది?

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈవాళ చర్చించవలసిన సమస్యలు ఎన్నో వున్నాయి. రైతులు వేసిన పంటలకు నీరు అందక సతమతమవుతున్నారు ఎన్నో ఇష్యూసిని మేము సభ దృష్టికి తేవలసివుంది మమ్ములను మీరు ప్రొటెక్టు చేయండి బి.ఏ.సి.లో మిమ్ములను కూడా అడిగాము. దేరార్ యాంపుల్ ఇష్యూస్.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌ను మీరు నడవనీయరు. అసెంబ్లీని నడవనీయరు. ఏదీ రికార్డులోనికి పోదని చెప్పాను. మన డిస్కషన్స్ ఏవిధంగా జరుగుతున్నాయో ప్రజలు చూస్తారనేది ఒకసారి గమనించండి. హుందాగా సభ జరిగేటట్లు చూడండి. వారు ఇంతకు ముందు మాట్లాడింది రికార్డులోకి పోదని మరల చెబుతున్నాను జీవన్‌రెడ్డిగారు మీరు కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:- చాలా సంతోషం. ఈనాడు రాయలసీమలో కల్తీ లిక్కరుతో అనేక మంది చావుకు గురవుతున్నారు. కొంతమందిని రక్షిస్తున్నది ఈ ప్రభుత్వము అని ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వము ఈ విషయంలో ఏమి చర్యలు తీసుకుంటున్నదో చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:- మీరు జీరో అవర్‌లో అడగండి.

Sri K. Vidyadhar Rao:- I am raising an issue, that arose out of a discussion in the House.

Mr. Speaker:- No discussion Now. I am not allowing any discussion.

Sri K. Vidyadhar Rao:- Allegations and counter allegations have been made. Many a person has lost life in Rayalaseema. What action has the Government taken in this regard?

మిస్టర్ స్పీకర్:- ఇంతవరకు జరిగింది ఏదీ రికార్డులోకి వెళ్లదు మీరు జీరో అవర్‌లో మాట్లాడాలి. ఇప్పుడు కాదని పదే పదే చెబుతున్నాను కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- You may inform the Government, in Zero Hour, what is the subject and point you want to raise.

Sri K. Vidyadhar Rao:- ***

మిస్టర్ స్పీకర్:- మీకు వినే ఓపిక వుంటే కూర్చోండి మీరు కూర్చున్న తరువాతనే, ఒకరు మాత్రమే మాట్లాడండి. అందరు కూర్చోండి. దయచేసి కూర్చోండి. హౌస్‌లో సభ్యులు ఎట్లా నడుముకోవాలో తెలుసుకోండి. ఇట్లా అడ్డుపడితే ఎట్లా. You have taken undue advantage of the mike being given. Please resume your seat. I am not going to yield. జీరో అవర్‌లో రిప్లయి చేయాలని లేదు.

శ్రీ కె విద్యాధరరావు:- జీరో అవర్‌లో మాట్లాడడం లేదు.

మిస్టర్ స్పీకర్:- అట్లయితే విడిచిపెట్టండి. అందరూ దయచేసి కూర్చోండి మీరు కూర్చుంటేతప్ప, మైకు ఇవ్వను.

(టి.డి పి. సభ్యులందరు నిలుచుని వున్నారు)

అసలు సబ్జెక్టును తప్పించి, వేరేది మాట్లాడి, 'మా హక్కులను కాపాడండి' అని అంటే అర్థమేమి? I am not going to yield. There are other subjects too.

శ్రీ ఏ. మాధవరెడ్డి: ఏమి మాట్లాడాలో చెప్పండి మాట్లాడుతాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- వాళ్ళనందరిని సస్పెండ్ చేయండి... లేకపోతే....

Mr. Speaker:- Nobody can dictate. I am not allowing any subject.... నేను మిమ్ముల్లను సబ్జెక్ట్ తరువాత ఇది తీసుకోమన్నాను. మళ్ళా తీసుకోండి మీరు స్పందించవలసిన అవసరం లేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇక్కడ ముఖ్యంగా ఒక విషయం తమరికి చెప్పాలి. సబ్జెక్ట్ మేటరే చెపుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- చెప్పారు, అయిపోయింది.

Sri K. Vidyadhara Rao:- ***

***Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- మీరు నోటీసు ఇచ్చి రండి. మీరు గవర్నమెంటుకి చెప్పారు. అయిపోయాక మళ్ళా ఎందుకు?

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారి నుంచి క్లారిఫై కావాలి. ***

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- నేను నాలుగు సార్లు చెప్పాను. మెయిన్ అపోజిషన్‌లో ఉండి మీ డెప్యూటీ లీడర్‌కి ఇమ్మని 50 మంది 10 సార్లు చెప్పగా ఇచ్చాను. లేచి మళ్ళీ మా డిప్యూటీ లీడర్‌కి మైక్ ఇమ్మంటున్నారు. ఒకసారి నోటీసుకి తేవడం ఉంటుంది. జీరో అవర్‌లో జీరో అవర్ లేదని ఇంకో సబ్జక్టు మాట్లాడితే వితౌట్ నోటీస్ - మంచిది కాదని మీకు తెలుసు. అందుకే రికార్డులోకి పోదని చెపుతున్నాను. ఎవరి మీద కోపం కాదు. మంచి మాట చెపు తున్నాను. రూల్ ప్రకారం నోటీసు ఇవ్వండి, మాట్లాడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ***

Mr. Speaker:- This will also not go on record. Any such thing also I would not allow. నన్ను ప్రెయిజ్ చేసినది కూడా రికార్డులోకి పోదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మౌలిక విలువలు, ప్రజాస్వామిక మౌలిక విలువలు మరచిపోతున్నాము.

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారు నేను క్వశ్చన్ వేస్తున్నాను. పోతే పోయింది. అకడమిక్ డిస్కషన్‌కి అయినా చెప్పండి. మీరు శాసనసభలో మాట్లాడవలసినవి ఉపవాసాలు, దీక్షలా? అసెంబ్లీ దాని కోసం పెట్టలేదు. నన్ను ఏదో ప్రెయిజ్ చేయమని చెప్పలేను. మిమ్ములను పబ్లిక్ సమస్యలు ఉన్నాయి, మాట్లాడమంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రతి నిముషానికి ప్రతి క్షణానికి వేల రూపాయలు ఖర్చు పెడుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- లక్షలు, కోట్లు....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ***

***Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- నేను ఇటువంటి మాటలు మాట్లాడవద్దన్నాను. ప్రజా సమస్యలు తప్ప ఇటువంటి సమస్యలు మాట్లాడితే రికార్డులలోకి పోవు. జీరో అవర్ ఎట్లా వాడలారో మీరు చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రాష్ట్రాన్ని పరిపాలించేటటువంటి ప్రభుత్వానికి సంబంధించిన మాజీ మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తే మేము దానిని గురించి మాట్లాడితే....

మిస్టర్ స్పీకర్:- మీరు స్టేట్‌మెంట్ గురించి పోదని రూల్ ఎందుకు పెట్టుకున్నారని నేను అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు వద్దన్నారు పోదు సార్. జీరో అవర్‌లో అవకాశం ఇచ్చినప్పుడు....

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో అవకాశం ఇచ్చినప్పుడు ఎవరి పేర్లతోనో నేను మిమ్మల్ని అంటాను, ఓర్చుకుంటారా? మరల మీకు సమాధానం ఇచ్చి మీ పేరు వచ్చాక మీరు మాట్లాడితే ఇది అసెంబ్లీ నడవడానికి.... You do not defend like that. మీరు దానికొరకు కాదు. మీరు డిఫెండ్ చేస్తే సక్రమంగా చేయండి. రూల్ 76 తెలిసి....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్, రాష్ట్ర ప్రభుత్వం వారు చేసేటటువంటి దుష్కార్యాలు అన్నీ జీరో అవర్లో మా సబ్జెక్ట్లు. వాటిని రానివ్వను, మాట్లాడనివ్వనంటే మేము ఏమి తీసుకోవాలి. మీ గురించి మాట్లాడితే కూడా వద్దంటారు.

మిస్టర్ స్పీకర్:- తెలిసిన వారు మీరు ఇది మాట్లాడితే....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను బయటి నుంచి వస్తున్నాను. ఇన్ని గంటల తరబడి వద్దు వద్దు అని మీరు అనడం ఇంత సేపు....

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పాను. విద్యాధరరావుగారిని, చంద్రబాబునాయుడుగారిని కోరాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీకు అధికారం ఉంది. మీరు ఒకసారి ప్రభుత్వాన్ని అడగండి, జవాబు చెప్పమనండి. విద్యాధరరావుగారు చెప్పిన అంశం మీద వారి రియాక్షన్ చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- రియాక్షన్ తరువాత, నేను ఇప్పుడు అడగను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Do not go beyond the subject. In three minutes you have to close.

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా....

మిస్టర్ స్పీకర్:- మీకు ఇప్పుడు ఇచ్చినట్టుంది. మీరు ఇంకను కొన్ని చెప్పాలి, చెప్పండి.

శ్రీ జె.కె. రెడ్డి:- ఈ సబ్జెక్టు మీద అర్ధగంట అవకాశం ఇస్తారా?

మిస్టర్ స్పీకర్:- 304 సబ్జెక్టు మీద రేపు వచ్చినాక మాట్లాడవచ్చు అంటే మేము ఇదే మాట్లాడతాము అంటే నేను ఏమి చేయాలి.

శ్రీ జె.కె. రెడ్డి:- మేము వేరేది మాట్లాడతాము, అవకాశం ఇవ్వండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరు మూడు నిముషాలలో క్లోజ్ చేయండి. ఆ సబ్జెక్టు రానియ్యకుండా.....

శ్రీ జె.కె. రెడ్డి:- ఇప్పటికి 30 నిముషాలు అయ్యింది. ఇంకా ఏమి ఇస్తారు మూడు నిముషాలు.

మిస్టర్ స్పీకర్:- అది మీకు తెలుసు, వారికి తెలుసు.

శ్రీ జె.కె. రెడ్డి:- మీకు తెలుసు, మాకు తెలుసు, వారికి తెలియడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- జె.కె. రెడ్డిగారి గురించి మాకు బాగా తెలుసు, ఆయన మాకు చెప్పవలసిన అవసరం లేదు. దయచేసి కూర్చోమని చెపుతున్నాను. చాలా సంతోషం. మీరు ఇంతకు మునుపు మా మిత్రుడు విద్యాధరరావుగారు మాట్లాడినప్పుడు, మిగతా విషయాలు వద్దు, ప్రజా సమస్యల మీద మాత్రమే మాట్లాడమని చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- ఈ ధన్యవాదాలు కూడా రికార్డులలోకి పోవు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు ఆలోచించాలి మానవతాదృక్పధముతో. ఈ రోజు రాయలసీమలో జరిగే మారణకాండ గురించి.....

మిస్టర్ స్పీకర్:- రేపు 304 ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ప్రభుత్వాన్ని పరిపాలించమంటే ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- రేపు 304 వుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ***

మిస్టర్ స్పీకర్:- నేను ఎలా చేయను. I am not allowing. There are other issues.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ***

Mr. Speaker:- This does not go to records.

శ్రీ కె. రోశయ్య:- సభను నడవడానికి అడ్డు తగులుతున్నటువంటి వారి మీద చర్య తీసుకోవాలని ప్రతిపాదించండి.

మిస్టర్ స్పీకర్:- మీరు ముందు రండి.

శ్రీ కె. రోశయ్య:- [illegible], మీరు ఆదేశం ఇస్తే రెడీ, మీరు ఆదేశం ఇవ్వండి.

శ్రీ ఎన్. యతిరాజారావు:- భయపెడతారా?

(తెలుగుదేశం గౌ. సభ్యులు ఒకేసారి లేచినుంచున్నారు)

Mr. Speaker:- You must hear me first, Mr. Yethiraja Rao. భయం కాదు. ఇప్పటికైనా కూర్చోండి. మీరు మళ్లీ సమయం తీసుకుంటే లాభం లేదు. ఆయన రూల్ ప్రకారం నడవనివ్వమన్నారు. ఏక్షన్ తీసుకోవద్దు, మీరు అసెంబ్లీ నుంచి కదలరు. యతిరాజారావుగారు మీరు అనుభవజ్ఞులు. పొరపాటు చేయకూడదు. నేను ఆ సబ్జెక్టు వద్దన్నాను. యు మస్ట్ హియర్ మీ...

శ్రీ ఎన్. యతిరాజారావు:- భయపెడతారా?

***Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- మీకు మీ అనుభవమే భయం లేకుండా చేసింది. మరొకసారి రానివ్వకండి. అసెంబ్లీ నడిచేటట్లు నేను ఎంతో ఓపికగా 10 సార్లు చెప్పాను, ౨౦ సార్లు చెప్పాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- వారి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారు మీరు ఏదో మాట్లాడబోతున్నారు. నేను జీరో అవర్‌ని ఉపయోగించుకోడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- దీనికి చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు, అధికారపక్షం గౌ. సభ్యుల మధ్య వాగ్వివాదం) 12-10 మ.

(Repeated interruptions)

మిస్టర్ స్పీకర్:- ఏదీ రికార్డులోకి పోదు. సభను పది నిమిషాల పాటు వాయిదా వేస్తున్నాను.

(సభ మ. 12-11 గంటలకు వాయిదాపడినది)

సభ తిరిగి మధ్యాహ్నం 12 ౨౬ గంటలకు సమావేశమైనది

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

శ్రీ కె. విద్యాధరరావు:- స్పీకర్‌గారు, పదే పదే పదిసార్లు మీచేత రూలింగ్ యిప్పించాలని, శ్రమ పెట్టాలని మా తెలుగుదేశం పార్టీ ఉద్దేశ్యం మటుకు కాదు. తెలుగు దేశం పార్టీ ఉద్దేశ్యం, ప్రజాస్వామ్య పద్ధతుల్లో జరుగుతున్న వాస్తవాలు, సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి ప్రభుత్వం నుండి స్పందన, దానికి జవాబు కోసం పోరాడాలని, పట్టుపట్టాలని ఉద్దేశ్యం మాత్రమే. మంత్రివర్యులుగా పనిచేసిన వ్యక్తి స్పష్టమైన ఆరోపణలు చేస్తూ ముఖ్యమంత్రిగారి మీద ఒక మంత్రి మీద ఆరోపణలు చేస్తూ ఆయన స్టేట్‌మెంట్ చేస్తే ఇక్కడ దానికి ఎటువంటి స్పందన కాకుండా సమాధానం చెప్పకుండా అది కూడా 24 గంటలు ముందు నోటీసు యిచ్చి కూడా, అదే కాపీ ముఖ్య మంత్రిగారికి అందచేసినప్పటికి కూడా దానిమీద స్పందన లేకుండా, శాసనసభలో లేకుండా

వెళ్ళిపోయినందుకు నిరసనగా యీ నిరంకుశ విధానానికి నిరసన తెలియచేస్తూ, తెలుగుదేశం పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగు దేశం పార్టీ గౌరవ సభ్యులు వాకౌటీ చేశారు)

శ్రీ కె. రోశయ్య:- ఇప్పుడు చేసినటువంటి ప్రసంగంలో ఒక్కమాట కూడా రికార్డ్సు రోకి పోవడానికి వీలులేదు. వాకౌట్ అనే మాట చెప్పమనండి. అదర్ అబ్జెక్టివ్స్ ఏవి అయితే వున్నాయో అవి ఏవి కూడా పోవడానికి వీలులేదు. దీనిపై రూలింగ్ కావాలి.

Mr. Speaker:- It does not go to the records.....

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్, యీ ప్రభుత్వానికి పదే పదే హైకోర్టుల నుంచి ఆదేశాలు వస్తున్నా స్పందించడం లేదండి. మిత్రులు రోశయ్యగారు వారిని ఎందుకు ఉదహరిస్తున్నారంటే, వారు ఒక కమిటీకి ఛైర్మన్‌గా వున్నారు. వెనకటికి లెజిస్లేచర్ కౌన్సిల్‌లో ఉన్నప్పుడు నిజాంపట్నం, గుంటూరుకు సంబంధించిన అంశంమీద, మాజీ సైనికులకు లాండు యిచ్చారండి. దీనిమీద 1956 నుంచి తగాదా జరుగుతూవుంది. మన రాష్ట్రం ఏర్పడిన దగ్గరనుంచి ఎన్నో తీర్పులు వచ్చినా యీ ప్రభుత్వం దాన్ని అమలుజరపడానికి చిత్తశుద్ధి లేకుండా, యీ మాజీ సైనికులకు చాలా బాధలకు గురిచేస్తున్నారు కోళ్ళ వెంకటయ్యగారు మాజీ లోకసభ సభ్యులు మీ దృష్టికి కూడా తెచ్చారు హైకోర్టు తీర్పు కూడా వచ్చింది. మధ్య 17.11.1993న. దాన్ని అమలుజరపాలని లాండు రెవిన్యూ కమీషనరుగారు 1984లో తీర్పు ఇచ్చారు. తరువాత, రోశయ్యగారితో ఒక కమిటీ వేశారు.
12.30 మ. లెజిస్లేటివ్ కౌన్సిల్ రద్దు అయిందనుకోండి. తరువాత లోకాయుక్తకు రెఫర్‌చేశారు. వారు కూడా జడ్జిమెంటు యిచ్చారు. మొన్న 19.11.93న హైకోర్టు జడ్జిమెంటు యిచ్చారు. మాజీ సైనికులను కాపాడాలని, వారికి యిచ్చిన లాండును కాపాడాలని, వారు ఇళ్ళు కూడా కట్టుకున్నారు, వాటిని తొలగించడానికి ప్రయత్నం జరుగుతూ వుంది. ప్రొటెక్టు చేయడానికి కావలసిన ప్రయత్నం చేయమనండి, యీ ప్రభుత్వం తీర్పులన్నిటిని అమలుజరపడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. తతిమ్మా తీర్పుల లాగా దీన్ని భావిస్తే రోశయ్యగారు చాలా బాధతో చెప్పుతున్నారు. ఆయన కూడా ఇతర హైకోర్టు తీర్పులను అమలుజరుపుతారో లేదో నాకు తెలియదండి. యీ తీర్పు అయినా అమలుజరుపుతే అయాం వేరే హాపీ.

(పిటిషన్ స్పీకర్‌గారికి పంపించారు)

శ్రీ డి. రాజగోపాల్:- నేను ప్రస్తావించబోయే అంశం న్యాయశాఖామాత్యులకు సంబంధించింది. ఈ రోజున సుమారు రెండు మూడు నెలలనుంచి రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా హైకోర్టు బెంచి అక్కడ రాయలసీమలో ఒకటి పెట్టాలని, కోస్తా జిల్లాలో ఒకటి పెట్టాలని అడ్వకేట్స్ పోరాటం చేస్తున్నారు. రాష్ట్ర చరిత్రలోనే - ప్లీడర్స్ రోడ్ల మీదకు వచ్చి డిమాండు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రెండవ విషయం ఏమిటంటే, యీనాడు

1954లో కర్నూలు రాజధానిగా వుండగా గుంటూరులో హైకోర్టు పెట్టడం జరిగింది· అప్పుడు పెద్దల ఒప్పందం ప్రకారంగా, – యీనాడు రాష్ట్రంలో హైకోర్టు బెంచి అనేది కొత్త అంశం కాదు ఉత్తర్‌ప్రదేశ్‌గాని, మధ్యప్రదేశ్‌గాని, తమిళనాడుగాని, బీహారులోగాని రెండు బెంచీలు ఉన్నాయి· ఇక్కడ మొత్తం మీద హైకోర్టు బెంచీలు రాయలసీమ, కోస్తా జిల్లాలలో పెట్టాలని ఉద్యమం చేస్తున్నారు· యీ మధ్య హైకోర్టు నుంచి ప్లీడర్స్ వెళ్ళక పోతే కేసులను కొట్టివేశారు·

మిస్టర్ స్పీకర్:– ఐ నో యిట్·

శ్రీ డి· రాజగోపాల్:– ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయశాఖామాత్యులు స్పందించి రాష్ట్రంలో హైకోర్టు బెంచి పెట్టాలని డిమాండు చేస్తున్నాము· న్యాయవాదులు రోడ్లమీద పడకుండా ఆలోచించి హైకోర్టు బెంచిని పెట్టాలని కోరుతున్నాను·

(పిటిషన్ పంపించారు)

శ్రీ ఏ· ధర్మారావు:– హైకోర్టు బెంచి కావాలని చెప్పి విశాఖపట్నంలో ఒకటి, గుంటూరు, విజయవాడ మధ్యలో ఒకటి, రాయలసీమలో రెండు, మూడు ప్రదేశాలలో కావాలని ఆందోళన రెండు, మూడు మాసాలుగా జరుగుతున్న మాట వాస్తవమే· అడ్వకేట్స్ ఆ సందర్భంగా కోర్టులను బాయికాట్ చేసి డిమాండు చేస్తున్నారు· వారితో చర్చించడం జరిగింది· ముఖ్యమంత్రిగారితో కూడా చర్చించడం జరిగింది· ఆ విషయంలో గవర్నమెంటు స్టాండు వారితో స్పష్టంగా వివరించాము· యిప్పుడు సభ్యులు ప్రస్తావించారు కాబట్టి గవర్నమెంటు స్టాండును చెప్పదలచుకున్నాను· వివిధ ప్రాంతాలనుంచి అడ్వకేట్స్ అసోషియే షన్స్ వారు చేస్తున్నటువంటి యీ డిమాండును హైకోర్టు చీఫ్ జస్టిస్ వారికి నిర్ణయం నిమిత్తం సబ్‌మిట్‌చేయడం జరుగుతుంది· వారు చేసిన నిర్ణయానికి ఫాలో అప్ ఏక్షన్ గవర్నమెంట్ తీసుకుంటుంది· యీ రాష్ట్ర ప్రభుత్వంలో జరిగేది కాదు· హైకోర్టు నిర్ణయం తీసుకోవాలి· అలాగే సుప్రీం కోర్టు – ఫైనల్‌గా గవర్నమెంటు ఆఫ్ ఇండియా తీసుకొనవలసిన విషయం ఇటువంటి విషయంలో ఒకేసారిగా యిప్పటికిప్పుడు నిర్ణయం చేయలేం· కాబట్టి దాదాపుగా ఎస్యూరెన్స్ యివ్వాలంటే కష్ట సాధ్యమైన విషయం· యీ పరిస్థితిని గమనించి వివిధ ప్రాంతాలలో బాయికట్టు అడ్వకేట్సు విరమించుకొని కోర్టులకు హాజరు కావలసినదిగా – పబ్లిక్‌కు ఇన్‌కన్‌వినియెంటుగా వుండకుండా వుండాలని కోరు తున్నాను· యీ విషయాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో వున్నది· ప్రతిపక్షాలు కూడా ఎడ్వకేట్స్‌కు యీ బాయికట్‌ను విరమించుకొని కోర్టులకు వెళ్ళేందుకు సలహా ఇవ్వ వలసిందిగా వారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మంత్రిగారు యిప్పుడు చెప్పారు· 120 రోజులు అయింది· వారు దీన్ని ముఖ్యమంత్రిగారిని కలిసినప్పుడు మీ యిష్యూ కాదు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము; ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ చీఫ జస్టిస్ లేరు కాబట్టి, వారు

వచ్చిన తరువాత ప్రాసెస్ చేస్తామని చెప్పడం జరిగింది. న్యాయమైన కోరిక – ఉత్తరప్రదేశ్‌లో 5 బెంచీలు ఉన్నాయి. మహారాష్ట్రలో మూడున్నాయి; ఇంకా వివిధ రాష్ట్రాలలో 3, 4 బెంచీలున్నాయి. మన రాష్ట్రం కంటె చిన్న రాష్ట్రాలలో ఎక్కువ బెంచీలు ఉన్నాయి. కేంద్రములో మన ముఖ్యమంత్రిగారు న్యాయమంత్రిగా ఉన్నప్పుడు యీ విషయం ఒప్పుకున్నారు. ఇంకా కాలయాపన చేయకుండా న్యాయవాదుల హక్కులకు, సామాన్య ప్రజానీకం చాలా యిబ్బందులపాలు అవుతున్నారు. మీరు ఒక టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ చెప్పండి? 5, రోజులా వారం రోజులా?....

మిస్టర్ స్పీకర్:– హైకోర్టు, సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకోవాలి....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ముందు గవర్నమెంటు రెకమండు చేయాలి. తరువాత హైకోర్టు రెకమెండు చేయాలి. కేంద్రానికి వెళ్ళేముందు రెకమెండు చేయాలి. క్యాబినెట్ ఇంకా డెసిషన్ తీసుకోలేదు. గుంటూరులో, వైజాగ్‌లో, రాయలసీమలో, తిరుపతి సెంటర్‌లో కావాలని ఆందోళన చేస్తున్నారు. త్వరలో ఒక డెసిషన్ తీసుకుని హైకోర్టు బెంచెస్ ఏర్పాటుచేయాలని, కోరుతున్నాను. అదే మాదిరిగా సుప్రీం కోర్టు బెంచి హైదరాబాదులో పెట్టవలసిందిగా కోరుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సుప్రీం కోర్టు బెంచ్‌ని హైదరాబాదులో పెట్టడం కోసం జూబిలీహాలును యివ్వడం కోసం ఆనాడు నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. ఇది చాలా కాలంగా పెండింగ్‌లో వున్నందున సత్వరచర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మేము అపీలు చేస్తున్నాము. ధర్మారావుగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఈ రాష్ట్ర శాసనసభలో లెజిస్లేషన్ వస్తే తప్ప యిది సాధ్యంకాదు. ఎస్టాబ్లిష్‌మెంట్, మనం ఒప్పుకున్నంతమాత్రాన అయ్యేది కాదు, ధర్మారావుగారు, ముఖ్యమంత్రిగారు ఒప్పుకొని, లెజిస్లేషన్ తీసుకువస్తే తప్ప యిది సాధ్యం కాదు. డిసెంట్రలైజేషన్ అవసరం అనే సంగతి ఆల్‌రెడీ చీఫ్ జస్టిస్ వెంకటాచలంగారు చెప్పారు. మీరు లెజిస్లేషన్ తీసుకురావడానికి ప్రయత్నం చేస్తారా? అంతా ధర్మారావుగారి ఎస్యూరెన్స్ మీద ఆధారపడి వుంటుంది. You must have provision through legislation to meet the expenditure. You have to allot some money for the establishment.

శ్రీ ఏ. ధర్మారావు:– అధ్యక్షా, ఈ సబ్జెక్టు మీద డిబేట్, డిస్కషన్ సాధ్యంకాదు.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా, మంత్రిగారు హామీ యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:– ధర్మారావుగారే అపోజిషన్ వారిని అప్పీలు చేయవలసిందిగా కోరారు. ఈ సబ్జెక్ట్‌పైన జీరో అవర్‌లో యింత డిస్కషన్ అనవసరం. నేను ఆల్‌రెడీ చెప్పాను. జీరో అవర్‌లో ఆన్సర్ రాదు. ఆ విషయం కూడా ఎన్నోసార్లు చెప్పాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఏమిటి యిదంతా? ఇది చాలా సీరియస్ యిష్యూ.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో సమాధానం రాదు. దాన్ని అంతటితో వదలివేయండి. వారు చెప్పేది వారు చెప్పారు. హామీ అంటూ ఏమీ వుండదు. రాజేశ్వరరావుగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, స్ట్రయిక్ కాల్ ఆఫ్ కావాలంటే ఎస్యూరెన్స్ వస్తేనే కాల్ ఆఫ్ అవుతుంది. ప్రభుత్వం కూడా రెడీగా వుంది. నేను మంచి కోసమే చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- రూల్స్ ఫాలో అయి, దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ ఏ. ధర్మారావు:- ముందు హైకోర్టు బెంచ్ విషయం, రాష్ట్రంలో ఒక శాసనం పాస్ చేయడం అంటే హైకోర్టు, సుప్రీం కోర్టు, సెంట్రల్ గవర్నమెంట్ ఒప్పుకోవడం. అన్నీ అథారిటీస్ ఒప్పుకున్న తరువాత అవసరం అయిన లెజిస్లేషన్ పాస్ చేయడం జరుగుతుంది. ప్రొసీజర్ ప్రకారం స్టెప్స్ తీసుకోవడం జరుగుతుంది. ఇన్ని రోజుల లోపల నిర్ణయం తీసుకోవడం అని అంటే, ఆ విధంగా సాధ్యం కాదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే – రెగ్యులర్ చీఫ్ మినిస్టర్ వచ్చారు కనుక – ఈ డిమాండ్స్‌ను ముఖ్యమంత్రికి నివేదించడం జరుగుతుంది. ఆ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సంకోచం లేదు. ఎంతో కాలం నుండి కొనసాగుతున్న సమస్య విషయంలో రోజుల్లోనో, గంటల్లోనో నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాదు.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, నా సమస్య వినండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- 140 రోజులుగా లాయర్లు స్ట్రయిక్‌లో వున్నారు.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఈ సమస్య ఎక్సయిజ్ శాఖామంత్రి మరియు రెవిన్యూ శాఖామంత్రికి సంబంధించినట్టిది. ప్రపంచం మొత్తం మీదనే మత్తు పదార్థాల విషయంలో ఎంతో ఆందోళన జరుగుతున్నది. యువత ఈ మత్తు పదార్థాల మూలంగా పెడత్రోవ పడుతోంది. మన రాష్ట్రంలో, ముఖ్యంగా వరంగల్ జిల్లాలో గంజాయి ఎక్కువగా పండిస్తున్నారు. నేను గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ విషయం ప్రస్తావించాను. వరంగల్ జిల్లాలో లెక్కలేనన్ని ఎకరాల భూమిలో, వేలాది ఎకరాల భూమిలో గంజాయి పంటను పండిస్తున్నారు. గతంలో గంజాయిని వేరే పంటలో కలిపి మిక్స్డ్ క్రాప్‌గా పండించేవారు. ఇప్పుడు గంజాయిని ప్రధాన పంటగా వేసి, కంది, మిరప, ప్రత్తి మిక్స్డ్ క్రాప్‌గా వేస్తున్నారు. గత మూడు రోజులుగా డ్రగ్స్ క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ వారు దాడిచేసి దాదాపు రూ. 60, 70 కోట్ల గంజాయిని కేవలం కొన్ని గ్రామాల నుండి స్వాధీనం చేసుకున్నారు. ఎన్ని వందల కోట్ల రూపాయల విలువైన గంజాయి పంటను ఈ జిల్లాలో

సాగుచేస్తున్నారో గమనంచవలసిందిగా కోరుతున్నాను. ఈయొక్క గంజాయి వరంగల్ జిల్లాలో నుండి రాష్ట్రంలోని యితర జిల్లాలకు, దేశంలోని యితర రాష్ట్రాలకు, ముఖ్య పట్టణాలకు, వివిధ దేశాలకు కూడా కోట్ల రూపాయల మేరకు రవాణా జరుగుతోంది. వీటివల్ల యువత పెడత్రోవ పట్టడమే కాకుండా మాఫియా గ్యాంగ్స్ క్రిమినల్ యాక్టివిటీస్‌కు దిగడం, యాంటీ సోషల్ ఎలిమెంట్స్ కూడా మన రాష్ట్రంలో ప్రవేశించడానికి అవకాశం ఏర్పడుతోంది ఈ యొక్క గంజాయి పంట పండించడానికి 6 నెలల కాలం పడుతుంది. గత ఆరు నెలలుగా ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్ వారు కానివ్వండి, రెవిన్యూ డిపార్ట్‌మెంట్ వారు కానివ్వండి పట్టించుకోకుండా ఏమిచేస్తున్నారు?

(బెల్)

ఆరు నెలలుగా ఈ పంట సాగువేయబడుతూ వుంటే పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ పంట పండించుతూ వుంటే పట్టించుకునే అధికారులపై కఠిన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారిని హామీ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో సమాధానం రాదు.

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ కె. రాంరెడ్డి):- అధ్యక్షా, నోట్ చేసుకున్నాను.

శ్రీ సి నర్సిరెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం. అధ్యక్షా, గుంటకల్‌లో కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ ఒకటి వుంది. అది దాదాపుగా రెండు సంవత్సరాల కాలం నుండి మూతపడి వుంది తద్వారా 1400 మంది కార్మికులు తమ ఉపాధిని కోల్పోయి వున్నారు. గత ఆగస్టు నెలలో శ్రీ డి డి. సూర్యబాబు, మాదాల రంగారావు మరొక యిద్దరు పదునాలుగు రోజులు నిరాహారదీక్ష చేశారు. అప్పుడు ముఖ్యమంత్రి చొరవ తీసుకొని, మూడు నెలల కాలంలో ఆ మిల్లును తెరిపిస్తామని వాగ్దానం చేయడం జరిగింది. మూడు నెలల కాలం దాటిపోయింది. ఏ కారణం వల్లనో తెలీదు కాని యింతవరకు ముఖ్య మంత్రిగారు ఆ మిల్లును తెరిపించలేదు. దాన్ని ఆధారంగా చేసుకొని శ్రీ కె.వి. సెట్టి ఒకటవ తేదీ నుంచి అమరణ నిరాహారదీక్షకు పూనుకున్నారు. 1వ తేదీ నుండి చేస్తూ వున్నారు. 21 రోజులు అవుతోంది ఇంతవరకు ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన కనిపించడం లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఆయన చనిపోయే పరిస్థితి వుంది. ప్రభుత్వం యిప్పటికైనా సమస్య తీవ్రతను గమనించి మిల్లును త్వరగా తెరిపించినట్లయితే ఒక నిండు ప్రాణాన్ని రక్షించిన వారు అవుతారు. అంతే కాకుండా 1400 మంది కార్మికులకు ఉపాధికల్పించిన వారు అవుతారు. ప్రభుత్వం తప్పక స్పందించాలని తమద్వారా కోరుతున్నాను. మంత్రిగారిని కనీసం నోట్ చేసుకున్నట్లు చెప్పమనండి.

شری ابراہیم بن عبداللہ مسقطی:- جناب اسپیکر صاحب چنا ریڈی صاحب کے زمانے میں اولڈ سٹی کے اندر ایک سٹ ون ڈپارٹمنٹ قائم کیا گیا تھا وہاں پر بیروزگار لڑکوں کو ہنر سیکھنے کا موقعہ ملتا تھا۔ جسے سیکھ کر اپنی بیروزگاری کو دور کر لیتے تھے۔ اسپیکر صاحب یہ بڑا اہم

مسئلہ ہے جسوقت اسکو قائم کیا گیا تھا اسمیں ہنر سیکھنے کے کئی شعبہ قائم تھے ۔ وہاں پر ۱۲ سو آدمی کام کرتے تھے نئے چیرمن آنیکے بعد ۳۰۰ لوگوں کو نکال دیا گیا انھیں بیروزگار کر دیا گیا ۔ حکومت کہتی ہے کہ کسی کو بھرتی نہیں کرینگے کسی کو نوکری سے نہیں نکالینگے ۔ جو لوگ ۶، ۷ سال سے کام کر رہے تھے ۔ ۳۰۰ لوگوں کو سٹ ون سے نکال دیا گیا ۔ ۳۰۰ لوگوں کو بیروزگار کر دیا گیا ۔ یہ بیروزگاری کا محکمہ ہو گیا ہے ۔ آپ جانتے ہیں کہ سٹ ون میں چھپائی کا کام ہوتا تھا ۔ ٹائیپ رائیٹنگ سیکشن میں تقریباً ۲۰۰ آدمی کام کرتے تھے ۔ اب وہاں پر صرف ۳۵ یا ۳۶ آدمی کام کر رہے ہیں ۔ ہم جب کبھی بھی وہاں پر جاکر پوچھتے ہیں تو کہا جاتا ہے کہ بجٹ نہیں ہے ۔ مارجن منی سے لاکھوں روپیئے وصول کر رہے ہیں ۔ محکمہ والے کہتے ہیں کہ وہ صرف انکے تنخواہوں پر ختم ہو جاتا ہے ۔

مسٹر اسپیکر :۔ مسٹر ایم نرسمہا ریڈی صاحب نوٹ کر رہے ہیں ۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ لوگوں کو ہنر سکھانے کا معاملہ ہے ۔ اولڈ سٹی میں غریب اور مسلمان بچوں کو سکھانے کیلئے یہ بہترین محکمہ ہے سابقہ چیرمن مسٹر قادری ان پر کوئی الزامات لگا رہے ہیں ۔ ٹائیپ رائیٹنگ انسٹیٹیوٹ کو کوئی کام نہیں دے رہے ہیں ۔

مسٹر اسپیکر :۔ آپ بیٹھیے ۔

شری ایم نرسمہا ریڈی :۔ کسی وجہ سے رکا ہوا ہوگا میں معلوم کرونگا ۔

شری ابراہیم بن عبداللہ مسقطی :۔ ۳۰۰ لوگوں کو بیروزگار کر دیا گیا پورا ڈپارٹمنٹ ٹھپ ہو کر رہ گیا ہے ۔

مسٹر اسپیکر :۔ منسٹر صاحب نوٹ کر لیئے ہیں ۔

శ్రీ జె. కె. రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో ఎలిమెంటరీ స్కూల్ నుంచీ కాలేజీ చదువుల 12.50
వరకూ ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితి మీకు బాగా తెలుసు. చాలా కాలం నుంచీ ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా వున్నాయి. సుమారు 30 వేల పోస్టులు ఉన్నాయని మూడు సంవత్సరాల నుంచీ అంటున్నారు. అనేకమార్లు విద్యాశాఖమంత్రిగారు ఇక్కడ హామీలు ఇవ్వడం జరిగింది. క్వాలిఫైడ్ టీచర్లను గాలికి వదిలేశారు. ఉన్న ఖాళీలను భర్తీ చేయడం లేదు. ఎలిమెంటరీ స్కూలు పిల్లలను చాలా ఇబ్బంది పెడుతున్నారు. ఈనాడు రాష్ట్రంలో జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీలలో సుమారు 3 వేల వేకెన్సీలున్నాయని ఈ మూడు సంవత్సరాల నుంచీ చెబుతూనే వున్నాము. 1000 మంది పార్ట్ టైం లెక్చరర్స్ 6, 7 సంవత్సరాల నుంచీ పనిచేస్తున్నారు. వారిని రెగ్యులరైజ్ చేయడం కానీ, ఖాళీలను భర్తీ చేయడం కానీ ఈ ప్రభుత్వం చేయడం లేదు. వొకేషనల్ పార్ట్ టైం లెక్చరర్ల విషయం కూడా అలాగే వదిలేశారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల అడ్హాక్ పార్ట్ టైం లెక్చరర్లను, టీచర్లను రెగ్యులరైజ్ చేయకుండా విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించారు. ఈ ప్రభుత్వం దానిని సరిదిద్ది పార్ట్ టైం లెక్చరర్లను రెగ్యులరైజ్ చేస్తూ, ఉన్న ఖాళీలను భర్తీ చేస్తారని ఆశిస్తున్నాను. నేను ప్రభుత్వానికి డైరెక్షన్ ఇవ్వవలసిందిగా, ఖాళీలను

భర్తీచేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. విద్యాశాఖామంత్రిగారు ఇప్పుడు ఇక్కడ లేరు. పి.వి. రంగారావుగారు స్కూలు ఎడ్యుకేషన్ విషయంలో మూడు సంవత్సరాల నుంచి ఈ సభలో చర్చలు జరుపుతున్నా ఆయనకి స్పందన లేదు.

శ్రీ ఎం.కె. బేగ్:- నేను నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, ఇది వైద్య శాఖామంత్రిగారికి సంబంధించిన సమస్య. యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, విజయవాడ వారు జూన్ 6న పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ స్టూడెంట్లుకు ఎంట్రెన్సు ఎక్జామ్ నడిపారు. 7వ తేదీన రిజల్ట్సు ప్రకటించారు. ఆ రిజల్ట్సు చూసిన తరువాత విద్యార్థులందరూ ఆందోళన చేశారు. సబ్జెక్టులకు సంబంధం లేని యూనివర్శిటీ వారు యిచ్చిన సమాధానాలు కూడా వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయని కాబట్టి ఎక్జామినేషన్సు ఆపుచేయాలని లేకపోతే ఎక్స్‌పర్టు కమిటీతో విచారణ జరిపించాలని త్వరపడి రిజల్ట్సు ప్రకటించడం మంచిది కాని దాని ద్వారా ప్రొసీడ్ కావద్దని అన్నారు. అయినా యూనివర్సిటీ వారు ఖాతరు చేయకుండా ప్రొసీడ్ అవుతుంటే 8వ తేదీన విద్యార్థులు కోర్టులో రిట్ పిటిషన్ వేశారు. అయినప్పటికీ వారు 12 వ తేదీన మొదటి లిస్టు వేశారు. 200 క్వశ్చన్స్‌లో కోర్టుకి యూనివర్శిటీ వారు సమర్పించింది 106 క్వశ్చన్సే. ఆ 106 క్వశ్చన్స్‌లో 52 ఏ విధంగా తప్పు ఉన్నాయో అన్ని విధాలుగా రుజువు చేశారు. మిగతా 94 క్వశ్చన్స్‌కు వారు ఏమీ పంపలేదు. అందులో ఇంకా ఎక్కువ తప్పులుండేదానికి అవకాశం ఉంది. యూనివర్శిటీ తరఫున ఉన్న అడ్వకేటు వాయిదాల మీద వాయిదాలు వేస్తూ తీర్పు రానివ్వకుండా ఆటంకపరుస్తున్నారు. మంత్రి గారి దగ్గరకు కూడా విద్యార్థులు వచ్చారు. చివరకు ఒక ఎక్స్‌పర్టు కమిటీ వేశారు. 200 క్వశ్చన్స్ పరిశీలించడానికి గానూ ఎక్స్‌పర్టు కమిటీకి రిఫర్ చేసినవి కేవలం ఇచ్చిన 106లో కూడా విద్యార్థులు ఏ విధంగా 52 క్వశ్చన్స్ తప్పుగా ఉన్నాయని చెప్పినవి మాత్రమే ఎక్స్‌పర్టు కమిటీ విచారణ జరపాలి అన్నారు. అలా కాకుండా 200 క్వశ్చన్స్ పరిశీలన జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయని విద్యార్థులు కోరుతున్నారు. నేను మంత్రిగారిని కోరేది మూడు విషయాలు. (1) ఎక్స్‌పర్టు కమిటీ యొక్క పరిధిలోకి మొత్తం 200 క్వశ్చన్స్ రావాలి. కేవలం 52 పెట్టడం మంచిది కాదు. (2) కోర్టు తీర్పు చాలా త్వరగా జరిగేట్లుగా ఉండాలి. మరీ ఆలస్యం చేయవద్దు. (3) ఇచ్చేటువంటి కోర్టు తీర్పు కానీ, ఎక్స్‌పర్టు కమిటీ తీర్పుగాని ఎక్జామినేషన్స్‌లో పాల్గొన్న మొత్తం విద్యార్థులందరికీ వర్తించాలి కానీ కొద్ది మందికే పరిమితం చేసే విధంగా కోర్టుకు వెళ్లిన వారికే పరిమితం అయ్యేలా కాకుండా ఉండాలి. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయం సీరియస్ విషయం కాబట్టి మంత్రిగారు శ్రద్ధ తీసుకుని చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- నేను నోట్ చేసుకున్నాను. నేను ఇప్పుడే యాక్షన్ కూడా ప్రారంభించాను. ఐ షల్ లుక్ ఇన్ టు ఇట్.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, నేను లేవనెత్తే ప్రశ్న కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగారిని గురించి మాట్లాడుతున్నాను. 1991-92 మధ్య కాలంలో మాటీ

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిగారు మొత్తం అసెంబ్లీ శాసనసభ్యులకు ఒక్కొక్కరికి రూ. 50 లక్షలు కేటాయించి వారి నియోజకవర్గాలలో వాళ్ళ ఇష్టం వచ్చిన పనులు చేయించుకోమని చెప్పిన విషయం తమకు తెలుసు. ఆ రోజు బియ్యం ధరను రూ 3.50 లకు పెంచి దానిద్వారా వచ్చే రూ. 147.50 కోట్లను శాసనసభ్యులకు ఇస్తాను దానిని మీ ఇష్టం వచ్చినట్లుగా మీ ప్రాంతాల అభివృద్ధికి కేటాయించుకోమన్నారు. కానీ 1991-92 పోయింది. 1992-93 పోయింది. 1993-94 పోతోంది. మూడు సంవత్సరాలు అవుతున్నా, కానీ ఈ ప్రభుత్వానికి కనీసం చీమ కుట్టినట్లు లేదు. కమిటీలు వేస్తామన్నారు. ఆ కమిటీలలో శాసన సభ్యులను మెంబర్లుగా వేయమన్నారు. మెంబరు నగురుని ప్రపోజ్ వేయమంటే ప్రపోజ్ చేసి, ఆ తరువాత యిద్దరినే ప్రపోజ్ చేయమంటే అలాగే వేశాము. ఆ తరువాత ముఖ్యమంత్రిగారు తన ఛాంబర్‌లో ఈ విషయాలు మాట్లాడి, తరువాత అసెంబ్లీకి హామీ కూడా ఇచ్చారు. ఆగస్టులో హామీ యిచ్చినప్పటికీ యింతవరకు అమలుజరుగలేదు.

(బెల్)

అధ్యక్షా, ఇది మనందరికీ సంబంధించిన విషయం. కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.లకు సంబంధించినంతవరకు బాగానే జరుగుతోంది. ప్రతిపక్ష సభ్యుల విషయంలో అమలుజరగడం లేదు. మేము హైకోర్టుకు కూడా పోయేము. ఈనాటికీ మా నియోజకవర్గంలో కమిటీ ఏర్పడలేదు. నియోజకవర్గ అభివృద్ధి కమిటీ అనేది యింతవరకు ఏర్పడలేదు. మేము ప్రతిపాదించిన పనులు ఆగిపోయాయి. కాంగ్రెస్ పార్టీ సభ్యుల విషయంలో అభివృద్ధి కమిటీలు వేస్తున్నారు. వారి పనులు తప్ప, మా పనులు జరగడం లేదు.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో యింకా ఎంత మాట్లాడతారు? రామమోహనరావుగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, యిన్ చార్జి మినిస్టర్‌గారిని సమాధానం చెప్పమనండి. 1992 సంవత్సరం పోయింది. 1993 సంవత్సరం పోయింది. 1994 సంవత్సరం కూడా పోతోంది.

మిస్టర్ స్పీకర్:- వెరీ గుడ్, ఎక్సలెంట్. నేను నోట్ చేసుకోవలసిందిగా చెప్పాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- ఆ విషయం మంత్రిగారినే చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- వారు నోట్ చేసుకున్నారు. సి.ఎం.గారితో మాట్లాడతాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- 1992, 1993 కూడా దాటిపోయింది. ఇది ఏమన్నా న్యాయమా?

మిస్టర్ స్పీకర్:- అన్యాయం అనేది వుంటే కదా, న్యాయం లేకపోవడానికి. వారు పాయింట్స్ నోట్ చేసుకున్నారు. వారు సి.ఎం.తో డిస్కస్ చేస్తారు. జీరో అవర్‌లో మీకు సమాధానం రాదు.

శ్రీ ఎన్.చి. కృష్ణయ్య:- వాళ్ళకు అవుతే (టి.డి.పి. సభ్యులనుద్దేశించి) గంటల తరబడి యిస్తారు. వీరికి (కాంగ్రెస్ సభ్యులనుద్దేశించి) వందల గంటలు అనుమతి ఇస్తారు.

(మైక్ డిస్కనెక్టు చేయబడింది)

న్యాయమైన విషయాలు మాట్లాడుతూ వుంటే మైక్ కూడా యివ్వరా?

మిస్టర్ స్పీకర్:- మీరు రోజుల తరబడి మాట్లాడమన్నా మాట్లాడతారు. ఇంక అవకాశం యివ్వబడదు. వారు నోట్ చేసుకున్నారు. రామమోహనరావుగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ జె. రామమోహనరావు:- అధ్యక్షా, అధ్యక్షా, నా కాన్‌స్టిట్యూయెన్సీలో వున్న హార్లిక్స్ ఫ్యాక్టరీ సుమారు 60 రోజులుగా లాకౌట్‌లో వుంది. ప్రభుత్వ దృష్టికి ఈ విషయం తీసుకురాగా కార్మిక శాఖ మంత్రిగారు దాన్ని యిల్లీగల్ లాకౌట్‌గా ఎనౌన్స్‌చేసి తక్షణమే తెరవవలసిందిగా యాజమాన్యాన్ని ఆదేశించారు. కార్మిక శాఖామంత్రిగారు అక్టోబర్ నెలలో అక్కడకు వచ్చి, జిల్లా యంత్రాంగంతోబాటుగా కూర్చొని సమస్యను పరిష్కారం చేసి లాకౌట్ ఎత్తివేయవలసిందిగా చెప్పడం జరిగింది. లాకౌట్ ఎత్తివేయవలసిందిగా ఆర్డర్స్ యిచ్చిన తరువాత వారు మరొక క్రొత్త సమస్యను సృష్టించి 48 మందిని సస్పెండ్ చేసి, వారు లోపలికి రావడానికి వీలులేదని నూతన ఆంక్షలను పెట్టారు. కార్మిక శాఖ మంత్రిగారు కలుగచేసుకొని అటువంటి ఆంక్షలు లేకుండా చేయవలసిందిగాను, ప్రస్తుతం అమలులో వున్న 144 సెక్షన్ ఎత్తివేయవలసినదిగాను తమద్వారా కోరుతున్నాను. ప్రస్తుతం మూడు రోజులనుండి రాష్ట్ర ఐ.ఎన్.టి.యు.సి. ప్రధాన కార్యదర్శి అమరణ నిరాహారదీక్షలో వుండడమే కాకుండా, 300 మంది కార్మికులు అరెస్టులో వున్నారు. ఆందోళన కార్యక్రమాలు, సామూహిక నిరాహారదీక్షలు సాగుతున్నందున, ప్రభుత్వం పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- అధ్యక్షా, మన రాష్ట్రంలో పబ్లిక్ సెక్టార్‌కు చెందిన ఏ.పి. స్కూటర్స్ సంస్థలోని 540 మంది ఉద్యోగులకు గత ఐదు మాసాలుగా జీతభత్యాలు అందడం లేదు. గౌరవ మంత్రివర్యులు శ్రీ రాంభూపాల్‌చౌదరిగారు కూడా సభలోనే వున్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రతతోబాటుగా నెలవారీ జీతాలు అందే విధంగా, మంత్రిగారు నోట్ చేసుకొని పరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాను. జీతభత్యాలు లేక ఉద్యోగులు ఆందోళనగా వున్నారు.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- అధ్యక్షా, నోట్ చేసుకున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, పిటిషన్ సమర్పిస్తున్నాను. కొత్తగూడెంలోని పాల్వంచకు సంబంధించిన కేటిపియస్ కార్మికులు పర్మినెంట్ చేసే విషయంలో హైకోర్టు ఆర్డర్స్ కూడాతెచ్చుకున్నారు. వారు దాదాపుగా 15 సంవత్సరాలుగా పనిచేస్తూవున్నందున హైకోర్టు ఆర్డర్‌ను యింప్లిమెంట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ గౌరవ సభాపతికి అందచేశారు)

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, పిటిషన్‌తోబాటుగా తాళం చెవిని కూడా పంపుతున్నాను. తాళం చెవి మాత్రం నా దగ్గర వుంది. తాళం పగలగొట్టబడింది. న్యూ ఎం.ఎల్.ఏ. క్వార్టర్స్‌లోని రూం నెం. 85 తాళం బద్దలు కొట్టి దొంగతనం చేయడం జరిగింది. శ్రీ మోహన్‌లాల్ డే, ఎక్స్ ఎం.ఎల్.ఏ., హైదరాబాదుకు ఉస్మానియా యూని వర్శిటీ పరీక్షలు వ్రాయడానికి వచ్చారు. ఈనెల 17వ తేదీన 85 నంబరు రూం ఎలాట్ చేయ బడింది. రెండు రోజుల తరువాత 19వ తేదీ నాడు ఆయన 6.30 గంటలకు రూం నుండి బయటకు వెళ్ళి 8.30కి రూం దగ్గరకు రాగా తాళం బద్దలు కొట్టబడి వుంది. రూ. 4 వేలు దొంగలింపబడింది. ఆయన సైఫాబాద్ పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ యిచ్చారు. ఆయన తాళం యివ్వలేనందుకు బాధపడుతూ తాళం చెవి నాకు అందచేసి, స్పీకర్‌గారికి అంద చేయవలసిందిగా కోరారు. ఈ విషయంలో యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్ మరియు తాళం చెవిని సభాపతికి అందచేశారు)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ గ్రామ సేవకుల సంఘం వారు మూడు రోజుల నుండి రాష్ట్రంలో నిరాహారదీక్షలు చేస్తున్నారు. ఇంతకుముందు నటరాజన్ కమీషన్‌ను వేయగా వారు నెలకు రూ. 800 జీతం యివ్వవలసిందిగా రికమెండ్ చేశారు. కానీ యింతవరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. వారు రోజుకు 15 గంటలు పనిచేస్తున్నారు.

(పిటిషన్ సభాపతికి అందచేశారు)

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, లెక్చరర్స్ సమస్యల విషయంలో తమకు పిటిషన్ పంపుతున్నారు. దయచేసి కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(సభాపతికి పిటిషన్ పంపడం జరిగింది)

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, హైదరాబాదు పట్టణంలో సివిల్ కోర్టులు, యితర కోర్టుల అడ్వకేట్లు స్ట్రయిక్ చేస్తున్నారు. ఆ విషయంలో పిటిషన్ పంపుతున్నాను.

(సభాపతికి పిటిషన్ అందచేయడం జరిగింది)

## ప్రభుత్వ బిల్లులు

### (1) 1993, ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సుంకం (సవరణ) బిల్లు

Sri K. Rosaiah (Deputising the Minister for Power):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 1993."

Mr. Speaker:- Motion moved. Now the question is that:

"That leave be granted to introduce the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### (2) 1993, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు సవరణ బిల్లు

Minister for Transport (Dr. M.V. Mysoora Reddy):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1993."

Mr. Speaker:- Motion moved. Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### (3) 1993, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల రికార్డు మరియు పట్టాదారు పాసు పుస్తకముల (సవరణ) బిల్లు

Minister for Revenue (Sri K. Ram Reddy):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 1993."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 1993."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, రాష్ట్ర అధికార భాష సంఘ అధ్యక్షుడేమో అసలు ఈ రాజకీయ నాయకులకు *** లేదా లేకపోతే ప్రజాప్రతినిధులకు లేదా, ఎందుకు తెలుగును అమలుజరపడానికి పోట్లాడరు అంటూ ఆయనేమో ప్రకటనలు ఇస్తూ ఉంటే, మనం మాత్రం ఇంకా ఈ "బెగ్గింగ్"లోనే ఉన్నాము. అసలు ఈ సమస్య ఎట్లా తీరుతుంది? అసలు ఇది "ఆంగ్ల దేశ శాసనసభా?" లేకపోతే "ఆంధ్రప్రదేశ్ శాసనసభా" తెలుగును అమలుజరపక పోతే, ఎందుకు ఆ అధికార భాషా సంఘం? కొద్దిగా తగలబెట్టండి. దానిని, పంచాయితీ లేకుండా పోతుంది. తెలుగును అమలుజరపడం లేదంటూ ఆయనేమో ఊరేగుతుంటాడు, మనం మాత్రం హాయిగా ఆంగ్లంలో చర్చించుకొంటున్నాము. అసలు మీకైనా రావాలి, మాకైనా రావాలి. ఎన్నిసార్లు తెలుగులో చెప్పమని అడిగినా ప్రయోజనం లేకుండా పోతున్నది. మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడులో చూడండి.

**(4) 1993, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు, బిల్లు**

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, "1993 ఆంధ్రప్రదేశ్ (పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధంచేయు) బిల్లును ప్రవేశపెట్టడానికి అనుమతి కోసం ప్రతిపాదిస్తున్నాను."

Mr. Speaker:- Motion moved.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సార్ మీకు తెలుగు బాగా వస్తుంది. మీకు ఎందుకు ఆ జబ్బు వచ్చిందో నాకు తెలియదు.

మిస్టర్ స్పీకర్:- ఎవరు ఈ బిల్లుకు సహకరిస్తారో "అవును" అనండి. ఎవరు వ్యతిరేకిస్తారో "లేదు" అనండి.

(విరామము)

ప్రతిపాదన స్వీకరించబడినది మరియు ముసాయిదా బిల్లు ప్రతిపాదింపబడినది.

శ్రీ కె. ప్రభాకరరావు:- స్పీకర్ సార్, పెద్దాయన రాఘవరెడ్డిగారు పొరపాటున ఒక మాట అన్నారు- "మీకు ఆ జబ్బు ఎందుకు వచ్చింది" అని. దానిని మాత్రం ప్రొసీడింగ్స్‌లో నుండి తొలగించండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నేను అన్నది ఇంగ్లీష్‌లో మాట్లాడే జబ్బు ఎందుకు వచ్చిందని.

***Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- నేనేమి బాధపడటం లేదు. వారు ఆ భావనలో అనలేదని అంటున్నారు. కాబట్టి వారి విజ్ఞతకే వదిలిపెట్టుతున్నా.

శ్రీ కె. ప్రభాకరరావు:- సార్, శ్రీపాదరావుగారిని అనకపోయినా, అది ఛైర్‌ను అవమానించినట్లే.

---

## ప్రభుత్వ తీర్మానం

"భారత రాజ్యాంగంలోని 368వ పరిచ్ఛేదంయొక్క (2) ఖండపు ప్రతిబంధంలోని (బి) ఖండముయొక్క పరిధి క్రిందకు వచ్చునట్టి, 1992, భారత రాజ్యాంగ (డెబ్బై ఏడవ సవరణ) బిల్లు ద్వారా చేయతలపెట్టిన సవరణను, పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన రూపంలో ఈ సభ ధృవీకరిస్తున్నది."

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, తమరి అనుమతితో, సభా నాయకులు గౌరవనీయులు శ్రీ విజయభాస్కరరెడ్డిగారి తరఫున, భారత రాజ్యాంగంలోని 368వ పరిచ్ఛేదం యొక్క (రెండవ) ఖండపు ప్రతిబంధంలోని (బి) ఖండముయొక్క.....

(సభలో నవ్వులు)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాఘవరెడ్డిగారు అన్నది - తెలుగులో మాట్లాడమని అన్నారు కాని, తెలుగు జబ్బు తెచ్చుకోమనలేదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, "భారత రాజ్యాంగంలోని 368వ పరిచ్ఛేదంయొక్క (2) ఖండపు ప్రతిబంధంలోని (బి) ఖండముయొక్క పరిధి క్రిందకు వచ్చునట్టి, 1992, భారత రాజ్యాంగ (డెబ్బై ఏడవ సవరణ) బిల్లు ద్వారా చేయతలపెట్టిన సవరణను, పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదించిన రూపంలో ఈ సభ ధృవీకరిస్తున్నది" యీ తీర్మానమును ప్రతిపాదిస్తున్నాను. అధ్యక్షా, బహుశా, గౌరవ సభ్యులందరికీ తెలుసు. ఇట్ యీజ్ ఏ వెరీ సింపుల్ మ్యాటర్. రెంట్ కంట్రోలు విధానంలో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో చాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దానిపై, ఇటీవల సుప్రీంకోర్టు కూడ తీర్పు ఇవ్వడం జరిగింది. వాటన్నింటినీ దృష్టిలోపెట్టుకొని వివిధ రాష్ట్రాలలో ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసుకొనే సౌకర్యం కల్పిస్తూ, రాజ్యాంగానికి సవరణను ప్రతిపాదించవలసివచ్చినది. కాబట్టి దానిని సభ వారు ఆమోదించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఈ తీర్మానం సభ ముందు ఉంది. ఈ తీర్మానానికి సహకరించే వారు "అవును" అనండి, సహకరించని వారు "లేదు" అనండి.

(విరామము)

తీర్మానము స్వీకరింపబడినది.

## ప్రభుత్వ బిల్లు

## 1993, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ) బిల్లు

శ్రీ ఎం. నర్సింహారెడ్డి:- అధ్యక్షా, తమరి అనుమతితో, 1993, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ) బిల్లును పరిశీలనలోకి తీసుకోవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

Mr. Speaker:- Motion moved. Now, discusion.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు శాసనపు బిల్లు ప్రతిని శాసనసభలో ప్రవేశపెట్టారు. కాని దీంట్లో 93వ పరిచ్ఛేదం ప్రకారం శాసనసభ నియమావళి....

(ఈ దశలో బిల్లుపై చర్చించడానికి శ్రీ బి. అప్పల సూర్యనారాయణకు అవకాశం ఇవ్వవలసిందిగా శ్రీ పి. అశోకగజపతిరాజు సభాపతిని కోరడం జరిగింది)

సార్, వారు మాట్లాడుతానంటే, నాకేమి అభ్యంతరం లేదు కానీ, నేనొక విషయాన్ని తమరి దృష్టికి తీసుకొనివస్తాను. బిల్లును ప్రవేశపెట్టారు. శాసనసభ నియమావళి ప్రకారం ఆర్థిక వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మరి ఈ బిల్లుకు ఆర్థిక వివరణ లేదు. కాబట్టి ఆ బిల్లును ప్రవేశపెట్టి, చర్చించే అవకాశం లేదు అనే మాటను తమరి దృష్టికి తీసుకొనివస్తున్నాను. అసలు ఎంత ఖర్చు అవుతుంది? తరువాత, అదనపు కమీషనర్, అదనపు డిప్యూటీ కమీషనర్ కావలసి వస్తుందని అంటున్నారు. మరి దానికి ఖర్చు ఎంత? అట్లాగే, దాంట్లో రూ. 500ల నుండి రూ. 25 వేల వరకు సీలింగ్ పెట్టామన్నారు. కాబట్టి దయచేసి మంత్రిగారిని వివరించమనండి. మరొక్క అంశం - ఈ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టినపుడు ఆ బిల్లుకు సంబంధించిన పూర్వపు చట్టంలో ఏయే క్లాజులు ఉన్నాయి, ఏ యే పరిచ్ఛేదాలు ఉన్నాయో పూర్తిగా పేర్కొనలేదు. పార్లమెంటులో ఈ బిల్లు ఏ విధంగా ప్రవేశపెట్టబడిందో, రోశయ్యగారు ప్రవేశపెట్టిన తీర్మానం ఎలా ఉందో చూడండి. పూర్వపు చట్టంలోని క్లాజులన్నీ చెప్పి, వాటిని సవరిస్తే ఏమవుతుందో వివరించవలసి ఉంటుంది. అటువంటి వివరణ లేకుండా ఈ సవరణను మాత్రమే ప్రవేశపెట్టితే సభ్యులు ఎలా తెలుసుకోవాలి? కాబట్టి క్లాజు వారీగా చర్చపెట్టితే, అమెండ్‌మెంట్ వల్ల ఏమి జరుగుతుంది అనేది అర్థం అవుతుంది. అప్పుడు మాత్రమే చర్చలో పాల్గొనడానికి సభ్యులకు సౌలభ్యం కలుగుతుంది. కాబట్టి ఏదో ఆదరా, బాదరాగా "ఎస్" "నో" అనే పద్ధతి లేకుండా క్లాజు వారీ చర్చ పెట్టవలసిందిగా మనవిచేస్తున్నాను. ఇందులో ఆర్థిక వివరణ లేదు. అట్లాగే క్లాజువారీ వివరణ సరిగా లేదు. 1.20 మ.

మిస్టర్ స్పీకర్:- మీరు స్టడీ చేసి మాట్లాడితే బాగుంటుంది. దానిమీద ఏమి చేయాలనేది ఒక సెకండయినా విచారిస్తారా?

శ్రీ బి. అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, ఈ ఎమెండ్‌మెంట్‌ను మేము వ్యతిరేకిస్తున్నాము. ఎమెండుమెంటు క్లియర్‌గా లేదు. కాబట్టి దానిని ఫాలో అవడం చాలా కష్టం.

شری ابراھیم بن عبداللہ مسقطی - یہہ بل کس لئے لایا گیا ہے اس تعلق سے منسٹر صاحب کو چاہیئے کہ کچھ مختصر سا بیان دیں ۔

مسٹر اسپیکر - پھر آپ لوگ ہی بات کرنا شروع کر دیئے ہیں اسلئے ۳ اور ۴ ممبرس بات کرینگے تو کچھ سمجھ میں نہیں آتا ۔

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, రాఘవరెడ్డిగారనేది, దీనిని అసలు ప్రవేశపెట్టే హక్కే వారికి లేదని. ఆ అవకాశమే లేదంటున్నారు. బిల్లు అసంపూర్తిగా వుంది; సంపూర్ణంగా లేదు. బిల్లు సంపూర్ణంగా ప్రవేశపెట్టినపుడే చర్చకు అవకాశం వుంటుంది. ఆర్థిక వివరణ లేనప్పుడు ఈ బిల్లు సంపూర్ణమైనది కాదు. కాబట్టి చర్చించే అవకాశం లేదనే టెక్నికల్ అబ్జక్షన్ చేస్తున్నాం.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, దీనికి ఆర్థిక వివరణతో ఎలాంటి సంబంధమూ లేదు. It is purely administrative matter. దీనిలో కొన్ని అంశాలున్నాయి కంపేరిటివ్ స్టేట్‌మెంట్స్ కూడా తెప్పించాను. మొదట అధికారాలు ఎవరికి వున్నాయో, యిప్పుడవి ఎవరికి సంక్రమించాయో యిందులో వుంది. Second or third grade municipality. Exceeding Rs. 5,000/- but not exceeding Rs. 20,000/-. Committee consisting of the Chairman, Commissioner and not less than three but not more than seven Councillors. ఇప్పుడు వీటిని కమీషనరుకు అప్పచెప్పాము. The Committee consisting of the Chairman, Commissioner and not less than three but not more than seven councillors, chosen in this behalf by the Council. రూ. 5 వేల నుంచి రూ. 20 వేల లోపువి కమిటీకి అప్పచెప్పాము. రాష్ట్రంలోని అన్ని పుర పాలక సంఘాలకు వర్తించు, 1965లో వున్న అన్ని కార్పొరేషన్లకు వర్తించు మరియు హైదరాబాదు పురపాలక సంఘానికి వర్తించు అనేక నిబంధనలు కాలదోషం పట్టినవి వున్నాయి. ముఖ్యంగా కమీషనరుకు సిబ్బందిపై ఏ విధమైన నియంత్రణ కలిగివుండలేక పోతున్నాడు. గుమాస్తా హోదాకు పైన గల సిబ్బందికి అర్జిత సెలవు మంజూరు చేసే విషయంలో కూడ పురపాలక సంఘ స్థాయి కమిటీ సమక్షంలో వుండవలసి వస్తోంది. కొన్ని పవర్సు కౌన్సిల్ ముందుకు తీసుకురాకుండా కమీషనరే క్లియర్ చేస్తే రేపు ఎవరైనా ఛాలెంజి చేస్తే కమీషనరే పోయి అక్కడ జబాబు అవుతాడు గాని ప్రతిదానికి ఛైర్మనుగాని, మేయరు గాని పోవడానికి లేకుండా వుంటుంది. సిబ్బంది పైన క్రమ శిక్షణ చర్య బాధ్యత కమీషనరు తీసుకునేటట్లు కొన్ని నిబంధనలు చేశాము. ఇప్పుడు 'ఇన్‌ఫ్లేషన్' వల్ల ధరలు చాలావరకు పెరిగాయి. కనుక కొంతవరకు కమీషనరుకు అప్పగిస్తూ, అంతకంటే పై వాటిని కౌన్సిలుకు అప్పగిస్తూ కొన్ని నిబంధనలు చేశాము. It is proposed to vest the Commissioner with the power of signing the agreement. ఎస్టిమేట్సు కమిటీ వారు రికమెండు చేసిన ప్రకారం జిల్లా పరిషత్తులలో ఇదివరకు అమలులో వున్నట్లు అగ్రిమెంటు మీద, కాంట్రాక్టుల మీద కమీషనరు సంతకం చేసేవాడు. కౌన్సిల్‌లో ఛైర్మన్ సంతకానికి బదులు కమీషనరుకు అధికారాలు యిచ్చాం. It is proposed to exempt educational institutions and charitable

hospitals from the levy of property tax. ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, ఛారిటబుల్ ప్రాపర్టీస్‌ను టాక్సు నుంచి మినహాయించాము· It is proposed to give 30% rebate from annual rental value for the buildings of the above eara. 40 సంవత్సరాలకు ఎక్కువ వున్న యిళ్ళకు 30 శాతం రిబేటు యివ్వడానికి ఏర్పాటుచేశాము· It is proposed to reduce penalty from 5% per month to 2% per month in case of delayed payments. యాక్టులో 'డిలేడ్ పేమెంట్స్' కొరకు పెనాల్టీ 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించాము· It is proposed to empower the Government to alter the schedules to A.P. Municipal Act. యాక్టులో షెడ్యూల్స్‌ను మార్పుచేసే అధికారాలు రాష్ట్ర ప్రభుత్వానికి యివ్వాం· It is proposed to introduce suitable provisions to improve the effectiveness of tax collecting machienry and to plug the leakage of revenue. మునిసిపల్ టాక్సుల్లో లీకేజీలు కాకుండా వాటిని ఆపడానికి, రెవిన్యూ రావడానికి విరుద్ధంగా లేకుండా ఏర్పాటుచేశాం· It is proposed to transfer functions of municipalities to the A.P. infrastructure Corporation in respect of industrial estates. It is proposed to give rebate of 5% from annual rental value for buildings situated in municipalities.

ఇంతవరకు ఎపాయింట్‌మెంట్స్ విషయంలో ప్యానల్ కమిటీలకున్న అధికారాలకు బదులు జిల్లా సెలక్షన్ కమిటీలు పంచాయతీరాజ్ వ్యవస్థలో ఏ విధంగా వున్నాయో అదే విధంగా యిక్కడ కూడా మునిసిపాలిటీలలో డిస్ట్రిక్టు సెలక్షన్ కమిటీలను పెట్టాలని ధృవపరుస్తున్నాము· ఎప్పుడూ ఈ ప్యానల్ కమిటీ మీద టీచర్స్ నియామకాల విషయంలో గొడవలు వస్తున్నట్లు పత్రికలలో వస్తున్నాయి·

అందువల్ల ఈ సవరణలలో ఫైనాన్షియల్‌గా ఏదీ సంబంధంలేదని మనవిచేస్తున్నాను·

(అధ్యక్ష స్థానంలో శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ వున్నారు)

I request the House to pass this Bill.

శ్రీ సి· నర్సిరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఫైనాన్సు స్టేట్‌మెంట్ అవసరం లేదన్నారు· పెనాల్టీ 5 శాతం నుంచి 2 శాతానికి తగ్గించామంటున్నారు· ఏదో ఫైనాన్షియల్ ఇన్‌వాల్వ్‌మెంట్ కనిపిస్తోంది· వారు చెప్పినదానిని బట్టి తేడా వస్తుంది· తగ్గడమో పెచ్చడమో వుంటుంది· ఒకవేళ లేదనుకుందాం·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:- పెనాల్టీ లెవీ చేసేటప్పుడు యిప్పుడున్న 5 శాతాన్ని 2 శాతానికి తగ్గించాం·

శ్రీ సి· నర్శిరెడ్డి:- దానివల్ల ఫైనాన్షియల్ యింప్లికేషన్స్ వుండవా? పెరగటమో తగ్గటమో వుంటుంది కదా? ఈ బిల్లు మాకు యిచ్చేటప్పుడు ఫైనాన్షియల్ ఇన్‌వాల్వ్‌మెంట్ లేదనో, వుందనో ఒక వివరణ యివ్వవలసిన అవసరం లేదా? అలా చెప్పకుండా ఈ బిల్లు అసంపూర్తిగా వున్నట్లు భావించబడుతుంది కదా? ఎందుకు పెట్టలేదని అడుగుతున్నారు·

**Sri M. Narasimha Reddy:-** This Bill was introduced in the last Session. This is the Second Reading of the Bill. పోయిన అసెంబ్లీలో ఈ బిల్లు ఇంట్రొడ్యూస్ చేశాము· అసెంబ్లీలో ఎస్టిమేట్స్ కమిటీ వారు కొన్ని
1·30 మ· రికమెండేషన్స్ యిచ్చారు· ఇట్లా అయితే పురపాలక సంఘాలలో పరిపాలన సక్రమంగా జరగడానికి అవకాశం ఉందని ఎస్టిమేట్స్ కమిటీ చేసిన నిర్ణయం ప్రకారం ఈ విధంగా చేశాము· వారి అధికారాలు ఎవరికో ఇవ్వాలని కాదు· ఓవరాల్ కంట్రోల్ ఛైర్మన్‌కే ఉంటుంది· మెంబర్స్‌కు ఉంటుంది· ఒక కమీషనర్ మీద యాక్షన్ తీసుకోవాలంటే కమిటీ కూర్చోడానికి ఇబ్బంది అవుతుంది కనుక కమీషనర్‌కు డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవడానికి అధికారాలు ఇచ్చాము· ఇందులో పెద్ద ఆర్థిక ప్రమేయం ఏమీ వుండదు· ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కనుక చర్చకు పోకుండా ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా మరీ మరీ కోరుతున్నాను·

శ్రీ డి· అప్పల సూర్యనారాయణ:- అధ్యక్షా, ఇటీవల లోకల్‌బాడీలను డీసెంట్రలైజేషన్ చేయాలి, రాజ్యాంగ ప్రతిపత్తి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఎన్నుకోబడిన వాళ్లకు అధికారం ఇవ్వాలని అనుకొంటున్న సందర్భంలో ఈ బిల్లు చూస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకోబడిన ఛైర్మన్‌మీద నమ్మకం లేదు కాబట్టి కమీషనర్‌కు ఎక్కువ అధికారం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో పెట్టిన బిల్లు అని మినిస్టరుగారికి తెలియచేస్తున్నాను· ఏదన్నా డెవలప్‌మెంట్ యాక్టివిటీ, ఎగ్రిమెంట్ కావాలంటే వెయ్యి రూపాయల బిల్లు అయితేనే మునిసిపాలటీ తరఫున ఛైర్మన్ ఎగ్రిమెంట్‌కోసం వాళ్లు ఇవ్వరు· ఇందులో మునిసిపల్ ఛైర్మన్ ఎంటర్ కాకుండా కమీషనరే ఎంటర్ కావాలనే ఉద్దేశ్యంతో, ఈ ఛైర్మన్‌గారిని డెవలప్‌మెంటల్ యాక్టివిటీలతో ఎటువంటి పవర్స్ లేకుండా వుంటే అజమాయిషీ ఏ విధంగా జరుగుతుందని ఈ సందర్భంగా మినిస్టరుగారిని అడుగుతున్నాను· ఇంతకు ముందు డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవాలంటే కమీషనర్ తీసుకోవచ్చు· అయినా ఎడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ అంతా ఛైర్మన్‌గారి వద్దనే ఉండేది: ఈ రోజు అది కూడా లేకుండా ఈ 56 సి·సి·ని పెట్టి **To exercise disciplinary control over the employees of the Municipal Councils who shall be subordinate to the Commissioner** - అంటే ఎడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ ఛైర్మన్‌కు లేకపోతే తనక్రింద ఉన్న కమీషనర్‌కు గానీ, స్టాఫ్‌ను గానీ ఏ విధంగా కంట్రోల్ చేస్తారు? కాబట్టి మాపార్టీ ఈ బిల్లును పూర్తిగా వ్యతిరేకిస్తున్నది· ఈ డీసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్స్ చేయడం అనేది ప్రజాస్వామ్యంలో ప్రజలతో ఎన్నుకోబడిన వాళ్లకు అత్యధిక అధికారాలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకుపోతున్న

తరుణంలో కమీషనర్‌కు పవర్స్ ఇచ్చే ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము. ఇంతకు పూర్వం కమీషన్ పెట్టేవారు. అప్పుడు ప్రమోసన్ గానీ, ఇచ్చే వేతనాలుగానీ కౌన్సిల్ శాంక్షన్ చేసిన తరువాత కమీషనర్‌గారు ఛైర్మన్‌గారికి ఫైల్ పంపితే ఆయన పర్మిషన్ యిచ్చేవారు. అటువంటిది కమీషనర్‌గారు ప్రమోషన్ వంటి అంశాలలో ఛైర్మన్‌గారి ఇన్‌వాల్వ్ లేకుండా చేయ వచ్చును అని ఈ 74లో కనిపిస్తోంది. ఈ విధానం ఛైర్మన్‌గారి స్థానంలో కమీషనర్‌గారిని చూపిస్తూ, ఛైర్మన్‌గారి పవర్స్ తీసివేసే విధానంగా కనిపిస్తోంది. ఏదన్నా షెడ్యూల్ మార్చాలి అంటే, ఈ విధానం మోడిఫై చేస్తున్నాము, మీ అభిప్రాయం ఏమిటి అని చర్చించినప్పుడు ఆ షెడ్యూల్ మీద లెజిస్లేచర్ పాస్ చేస్తే అది గజిట్ నోటిఫికేషన్‌గా వచ్చిన తరువాత ఇంప్లిమెంట్ అయ్యేది. అటువంటిది లేకుండా గవర్నమెంట్ పవర్ ఇచ్చి, నిర్ణయం మార్చివేద్దామని చర్య తీసుకొని తరువాత సింపుల్‌గా లెజిస్లేచర్‌లో పెడితే సరిపోతుంది అనుకొంటున్నట్లు కనిపిస్తోంది. గవర్నమెంట్ ఒక సర్క్యులర్ ఇచ్చి దానిని ఇంప్లిమెంట్ చేద్దామని, షెడ్యూల్స్ మార్చాలి అనుకొన్నప్పుడు అది లెజిస్లేచర్ పాస్ చేయవద్దు, కౌన్సిల్‌కు రావద్దు అనే విధానం కనిపిస్తోంది. కమీషనర్ బైలాస్ మార్చే పవర్స్ ఉంది. దానిని మోడిఫై చేయాలన్నా, ఆల్టర్ చేయాలన్నా వాళ్లు మార్చుకోవచ్చు అనిపిస్తోంది. మునిసిపాలిటీ కౌన్సిలర్స్ తదితరులకు ఉన్న పవర్స్ తీసివేసి గవర్నమెంట్, కమీషనర్‌లకు అధికారాలు యిస్తే మునిసిపాలిటీలకు ఎటువంటి పవర్స్ లేకుండా నిర్వీర్యం చేద్దామనే ఉద్దేశ్యంతో ఈ ఎమెండ్‌మెంట్ తెచ్చారని మనవిచేస్తున్నాను. ఎంప్లాయిమెంట్ గురించి ప్యానల్ కమిటీ వుంది. కమిటీ వున్నా ఛైర్మన్ కలక్టరుగానీ, డి.ఇ.ఓ.గానీ పెట్టి అప్పాయింట్ చేసుకోవడం జరుగుతోంది. ఈ జీతాలన్నీ గవర్నమెంట్ భరిస్తుంది. పంచాయతీలలో కూడా గవర్నమెంట్ భరిస్తుంది. మునిసిపాలిటీ వారికి సంబంధించి జీతభత్యాలు కూడా ప్రభుత్వం వారే ఇస్తున్నారు కాబట్టి మునిసిపాలిటీలకు ప్రతిపత్తి ఉండాలనే ఉద్దేశ్యంతో ఛైర్మన్‌గారు అప్పాయింట్‌మెంట్స్ చేసుకొనే సమయంలో డి.ఇ.ఓ.నో లేక మరో ఎగ్జిక్యూటివ్‌నో ఛైర్మన్‌గా పెట్టి ఆ కార్యక్రమాలు చేపట్టాలని మనవిచేస్తూ, ఈ షెడ్యూలు మార్చడం అనేది Unless and until it is passed by the Legislature it should not be implemented. దొంగదారిలో ఇతర విషయాలు ఇంప్లిమెంట్ చేద్దామనే ఉద్దేశ్యంతో పెట్టడం తప్ప వేరే ఉద్దేశ్యంతో కాదని మనవిచేస్తున్నాను. ఇందులో ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ కొంత ఉంటుంది కాబట్టి నేషోర్‌లలో ఎంత ఎగ్జంప్షన్ యివ్వడం జరిగింది. దాదాపు 40 ఏండ్లు దాటిన తరువాత కొంత ఎగ్జంప్షన్ ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ ఉంటుంది, మాకు మెజారిటీ బలం ఉంటుంది కాబట్టి మీరు ఏమిచెప్పినా మేము చేయుము అనే ఉద్దేశ్యంతో దీనిని ప్రవేశపెట్టడం జరిగిందని చెబుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్య వాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:— ఈ బిల్లు దగ్గర కేంద్రీకృతం అయిన అధికారాలను వికేంద్రీకరణ చేసే ఉద్దేశ్యంతో తీసుకురాబడింది. కానీ ఇది అమలుజరగడం చాలా కష్టం. కారణాలు చాలా వివరించారు. ఫలానా కారణం చేత ఈ కేంద్రీకృతమయిన అధికారాన్ని మేము తీసుకుంటున్నాము అన్నారు. దీనివల్ల అధికార దుర్వినియోగం జరగడానికి అవకాశం

ఉందని నేను అభిప్రాయపడుతున్నాను. మా పార్టీ కూడా అదే అభిప్రాయంతో వుంది. ప్రజలతో ఎన్నికయిన వారిచేతుల్లోనుంచి తీసివేసి గవర్నమెంట్ కమీషనర్‌కు ఇవ్వాము అంటే అధికార దుర్వినియోగం అవుతుంది అని భయ సందేహాలు మాకు కలుగుతున్నాయి. దీనిని ఎట్లాచేస్తారు అనే విషయం చూడాలి. రెండవది ఇదివరకు ఐదురెట్లు వున్న అపరాధ పన్ను రెండు రెట్లకు తగ్గించడం రాయితీగా చెబుతున్నారు గానీ, చిన్న కన్సెషన్ ఇచ్చి ఇంతపెద్ద లాభం పొందడం కొంచెం కష్టమయిన విషయం. ఇందువలన ఫైనాన్షియల్ ఇంప్లికేషన్ ఉందా లేదా అంటే ఆర్థికపరమైన వివరాలు మాకు ఇవ్వాలి అని రాఘవరెడ్డిగారు అన్నారు. మా అందరి అభిప్రాయం అదే. ఇది ప్రమాదకరమైన బిల్లు కాదని అంటున్నారుగానీ, ఈ రోజు చూస్తూ నానాటికీ అభివృద్ధి చెందుతున్న టౌన్లు చాలా వున్నాయి. నోటిఫైడ్ మునిసిపాలిటీలు వున్నాయి. కార్పొరేషన్లు వున్నాయి. ఇది పెద్ద సముద్రం లాంటిది. గ్రామాలలో వున్న ప్రజలు టౌన్‌షిప్‌లకు అలవాటుపడి వస్తున్న సందర్భంలో ఇటువంటి అధికారాలు
1.40 వాళ్ళకు ఇవ్వడం అనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో న్యాయా అనే విషయాన్ని
మ. ఆలోచించాలని మనవిచేస్తున్నాను. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నమ్ముకుని ఉన్న మనం ఈ మునిసిపాలిటీలను అప్‌గ్రేడ్ చేసే కేంద్రీకృతమైన అధికారం మన దగ్గర ప్రస్తుతం అమలులో ఉన్న చట్టాలలోనే ఉన్నది. దానిని తగ్గించడం అనేది తిరోగమనమైన చర్యే కాని, పురోగమనమైన చర్య కాదు. ఈ విషయంలో దీనిని మనం పురోగమనంగా తీసుకుంటున్నామంటే అది ఆత్మ వంచనే. తిరోగమనమైన ఈ చర్యకు పూనుకోవడం అనేది ఏ మాత్రం సమంజసం అయిన చర్య కాదని నేను మనవిచేస్తున్నాను. అయితే ఇపుడు నోటిఫైడ్ ఏరియాలు కూడా ఉన్నాయి. నోటిఫైడ్ ఏరియాలకు ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ మునిసిపాలిటీలకు ఉండే స్టేటస్ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ఆ విషయంలో మీరు శ్రద్ధ తీసుకోవడం లేదు. ఈ విషయంలో మాత్రమే శ్రద్ధ తీసుకుంటున్నారు. దానివల్ల ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్‌గా లేని మునిసిపాలిటీలు ఎంత అవస్థల పాలు అవుతున్నాయి? వారి శానిటేషన్ విషయంలో, వారికి కావలసిన అవసరాల విషయంలో ఎన్ని బాధలు పడుతున్నారో, వాటిని అడిగే దిక్కే లేదు. పేరుకు మాత్రం నోటిఫై చేసి వదిలేస్తే వారికి కావలసిన ఏ హక్కు కూడా పొందలేకపోతున్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాలలో ఏదో రకమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్న హక్కులు తీసివేసే పద్ధతికి దిగజారడం ఏ మాత్రం న్యాయం కాదని మనవిచేస్తున్నాను. ఫైనాన్షియల్ ఇన్‌వాల్వ్‌మెంట్ లేదని ఒక్క మాట చెబితే సరిపోదు. కాని అధికారాలు డబ్బుకన్నా అధికమైనవి. అధికారాల ద్వారా ఎంతటివారినైనా వంచన చేయడానికి వీలుంటుంది. అందులో చిత్తశుద్ధి కలిగిన, నిజాయితీ కిలిగిన, చట్టాన్ని సద్వినియోగపరిచే వారు, మీరు ఇచ్చిన చట్టాన్ని పుచ్చుకుని ఉంటారు అనుకోవడం చాలా పొరపాటు. అందువల్ల దీనిని ఈ రకంగా తిరోగమన పద్ధతిలో ఈ చట్టాన్ని తీసుకురావడం ఏ మాత్రం సమంజసం కాదని, భవిష్యత్తులో ఇది దుర్వినియోగం పాలవుతుందని మనవిచేస్తున్నాను. మీకు మెజారిటీ ఉండవచ్చు, అయినా మా అభిప్రాయం కూడా మీరు పరిగణించాలి. దీనిలో లొసుగులు ఏ రకంగా వున్నాయో పరిశీలించేందుకు కనీసం కొద్ది సమయమైనా తీసుకుని దీనిని సెలక్టు కమిటీకి పంపడం అవసరం. తొందరపడి ఒక నిర్ణయం తీసుకోకూడదని మనవిచేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. జగపతిరావు:- అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను. ఎప్పుడో 1955లో, 1965లో, దాదపు 40, 50 సంవత్సరాల క్రింద రూపొందించిన చట్టంలో ఉన్న లొసుగులను తీసివేయడానికి, ఇది ఉపయోగపడుతుందని నేను దృఢంగా నమ్ముతున్నాను. గౌరవ శాసనసభ్యులు కొంతమంది దీనిలో ఫైనాన్షియల్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఉంది అని అన్నారు. అన్ని క్లాజులు చూసిన తరువాత అడిషనల్ కమీషనర్లు, డెప్యూటీ కమీషనర్ల నియామకం విషయాన్ని సంబంధించిన క్లాజులో ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఉండవచ్చు అనే అనుమానాన్ని వ్యక్తం చేసిన వారి మీద నిజమే కావచ్చు కాని The Government may appoint Additional Commissioners or Deputy Commissioners wherever necessary. అవసరం ఉంటే నియామకం చేసుకునే అధికారం కావాలని అడిగారు తప్పితే, పోస్టులు క్రియేట్ అయి, ఆ మునిసిపాలిటీలలో అధికంగా సిబ్బంది భారం పెరిగి ఫైనాన్షియల్ ఇన్‌వాల్వ్‌మెంట్ అవుతుందని ఇక్కడ ఎక్కడా లేదు. ఎందుకంటే, మునిసిపాలిటీలలో ఉండే లొసుగులలో ముఖ్యంగా మనం రోజూ చూసేది ఏమిటంటే వారు ఇళ్ళు నిర్మించుకునే అధికారాలలో గాని, నియామకాలు చేసుకునే అధికారంలో కాని, పెనాల్టీ వేసుకునే అధికారంలో కాని, టాక్సులు వేసుకునే అధికారంలో కాని, లేక టాక్సులు రివిజన్ చేసే అధికారాలలో కాని చాలా లొసుగులు ఉన్న మాట నిజమే, ఆ లొసుగుల ఆధారంగా చాలా మంది కోర్టుకు వెళ్ళడం, మునిసిపల్ కమీషనర్ల అధికారాన్ని ప్రశ్నించడం మనం చాలా తరచుగా పట్టణాలలో చూస్తున్నాము. To provide some teeth to the Commissioner and more power to the Commissioner and to the Municipalities this amendment is incorporated. కాబట్టి చాలా పురాతనమైన లొసుగులను తీసివేసి, సామాన్యంగా పౌరులకు ఉపయోగపడే మునిసిపాలిటీలను వాటి బేస్‌మెంట్స్ స్ట్రెంగ్తెన్ చేసి, ఇల్లీగాలిటీలను అరికట్టి, వాటిని ఒక మంచి కన్‌సెప్ట్ ప్రకారం స్వయం పరిపాలనా దృక్పథంతో, ఒక బడ్జెటరీ ప్రొవిజన్స్‌తో స్ట్రెంగ్తెన్ చేయడానికి ఉపయోగపడే చట్టం నేను దీనిని నమ్ముతున్నాను. కాబట్టి దీంట్లో ఫైనాన్షియల్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందని నేను అనుకోవడం లేదు. గతంలో మనం చేసిన పొరపాట్లు – కమీషనర్ల పవర్స్‌లో కాని, ఛైర్మన్ల పవర్స్‌లో కాని పానెల్ కమిటీ పవర్స్‌లో కాని, సబ్ కమిటీ పవర్స్‌లో కాని ఉండే లొసుగులను తీసివేసే చట్టంగా నేను భావిస్తూ, దీనిని సమర్థించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు, కొందరు గౌరవ సభ్యులు ఇందులో ఏ విధమైన ఆర్థిక వివరణ అవసరం లేదు, దీంట్లో ఆర్థికపరమైన ఇన్‌వాల్వ్‌మెంట్ ఇమిడిలేదని అన్నారు. ఇది నాకు ఏమీ అర్థం కావడం లేదు. ఇపుడు వారు చెప్పినట్లుగా ప్రభుత్వం అడిషనల్, డెప్యూటీ కమీషనర్లను అవసరాన్ని బట్టి నియమించుకోవచ్చు అని ఉంది. అలా నియమిస్తే, వారు డబ్బులు తీసుకోకుండా పనిచేస్తారేమో నాకు తెలియదు. అలాగే, ఈ ఆస్తి పన్ను బాకీపడినపుడు, 5 శాతం ఉన్న వడ్డీని రెండు శాతానికి తగ్గిస్తే, అందులో కూడా ఏ విధమైన ఆర్థిక ఇన్‌వాల్వ్‌మెంట్ ఇమిడి లేదు అని అంటే... అది వారికే తెలియాలి కాని నాకు అర్థంకావడం లేదు. తగ్గదు, పెరగదు అని చెప్పడం చాలా కష్టంగానే

కనిపిస్తున్నది, అది సభ్యుల విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. నాకు ఉన్నటువంటి మరొక సమస్య ఏమిటంటే, ఇపుడు మనం రాజు తప్పు చేయడు అనుకునే సిద్ధాంతంలోకి వెళ్ళుతున్నాము. ఎందుకంటే, ప్రజాస్వామ్యం మీద మంత్రివర్గానికి విశ్వాసం తగ్గుతున్నది; అని అనుకోవలసి వస్తున్నది. ఎందుకంటే, మాకు మాత్రం అన్ని అధికారాలు ఉండాలి, మునిసిపాలిటీల విషయానికి వస్తే, ఆ అధికారాలు కట్టిపెట్టాలి. వారు తప్పులు చేస్తారు, మనం చేయమని ఆలోచించే పద్ధతిలో ఈ బిల్లు ఉన్నదని చెప్పక తప్పదు. ప్రజాస్వామ్యం అనేది మనం ఆలోచించినపుడు, మనకు ఏ మాత్రం తప్పు జరిగినా, అది పార్టీలకు అంట కట్టవలసి వస్తుంది. మీరు శాస్త్రం ఏమి చెప్పినా, పార్టీరహితంగా ఎన్నికలు జరిపినా, అంతకంటే ఎక్కువ ఇన్‌వాల్వ్ అయి, ఆ పార్టీ ఎన్నికలలో దూరి, దానిని కలుషితం చేయడానికి మనమే ప్రధాన కారణం అనే సంగతి గుర్తెరగకుండా చిన్నవాళ్ళు ఎన్నిక అయ్యారు కాబట్టి, వారు తప్పులు చేస్తారు కాబట్టి అధికారిదే రైటు అని చెబితే – నేను అంటున్నాను, మొత్తం సమాజంలోనే ఈ అవినీతి, ఈ అరాచకం ఇమిడి ఉన్నది అని చెప్పడానికి ఈవాళ ఉన్న పరిపాలనే కారణమని నేను, మా పార్టీలో కూడా భావిస్తున్నాము. ఈనాడు ఉన్న ఈ అవినీతికి ఈ పరిపాలన చేస్తున్న వారే కారణమని అనుకొంటున్నాను. ఎక్కడికక్కడ సరియైన కఠిన చర్యలు తీసుకుని ఉంటే, ఈ పరిస్థితులు రావు. కొన్ని జెర్రిపోతులు పడ్డాయి, బొంత తగలబెడదామనే పరిస్థితి వస్తోంది. ఎలుకలు ఉన్నాయి, గుడిసెలు తగులబెట్టుమనే పరిస్థితి వస్తున్నది. ఈ అధికారాలు కమీషనర్లకు ఇస్తే, కమీషనర్లు సరిగా ఉంటారా అని అడుగుతున్నాను. కమీషనర్లను ప్రభుత్వం నియమిస్తుంది. గట్టిగా ఉండే ఐ.ఎ.ఎస్. అధికారులను మనం ఉండనిస్తున్నామా? అసలు మన పరిపాలనలో చట్టాన్ని గౌరవించి, కాపాడి, నిబద్ధతగా ఉండే అధికారులను ఉండనిస్తున్నామా? మనం ఏమి చెబితే అది చేసేటటువంటి కమీషనర్లను మనం రేపు తెచ్చి పెట్టుకుంటాము. ఆ కమీషనర్ పై వారి ఆదేశాలను మాత్రమే అమలుచేస్తాడు, ఎన్నికైన వారు గంగలోకి పోతారు, అని నేను చెప్పదలచుకున్నాను. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేక బిల్లుగా నేను అర్థం చేసుకుంటున్నాను. దీనిని సెలక్టు కమిటీకి పంపి, అధికారులు, మనం కలిసి కూర్చుని చర్చించినాక, అవసరమైతే పాస్ చేద్దాము. ఇదే సమావేశాలలో చివరి రోజుకు ఈ బిల్లును వాయిదా వేయండి. అధికారులు మనం, అందరం కలిసి ఒకటి రెండు సార్లు సమావేశమైతే, అపుడు దీంట్లో తప్పులు ఎత్తి చెప్పగలుగుతాము. అపుడు అధికారుల ముందు మంత్రిగారు రియలైజ్ అయితే మాకు అభ్యంతరం లేదు. అంతే కాని ఆదరా బాదరాగా ఇది వరకే బిల్లు ప్రవేశపెట్టాము అంటే బాగుండదు. బిల్లు ప్రవేశపెట్టినట్లు భావించబడింది – అంటే, ఆ భావనలో మనకు ఉన్న హక్కులు అన్నీ పోయాయి. బిల్లు ప్రవేశపెడుతున్నందుకు చాలా సంతోషం. ఇప్పటికైనా ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపించండి. వారం, పది రోజులలో ప్రపంచం మునిగిపోయింది లేదు. అసలు మీరు ఎన్నికలు లేకుండా ఈ సంస్థను దివాళా తీయించి నడుపుకుందామని అనుకున్నారు. ఇప్పటికి సంవత్సరం నుంచి ఇదే మంత్రిగారు ఇదే శాసన సభలో ఎన్నికలకు ఎన్నో తేదీలు నిర్ణయించినా, అవి ఏమీ నిలువ లేదు. హైకోర్టు ముందు మీరు పెట్టుకున్న తేదీల్లు కూడా నిలువ లేదు. ఇపుడు ఏదో నేను కట్టుబడి ఉంటానని చెప్పి, మాకు సర్వాధికారాలు ఇవ్వండి అంటే, ఈ అధికారాలన్నీ కళ్ళు మూసుకుని అప్పగించడానికి శాసనసభ అంగీకరించకూడదనే నా అభిప్రాయం. మనం ఈ

పద్ధతిలో అంగీకరిస్తే, ఒక విధంగా పూర్తిగా మన చేతులు కట్టేసుకుని, వారికి అధికారాలు అప్పగించడమవుతుందని నేను భావిస్తూ, దీనిని సెలక్టు కమిటీకి పంపించి చర్చించాలని. అంతవరకు దీనిని ఆమోదించకూడదని చెప్పి, దీనిని మా పార్టీ తరఫున వ్యతిరేకిస్తున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి:– అధ్యక్షా, ఈనాడు మునిసిపల్ శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ ఎమెండ్‌మెంట్స్ బిల్లుతో చాలావరకు ఏకీభవిస్తున్నాను, కానీ ఎన్నికయిన ప్రజాప్రతినిధులకు, అధికారాలు తగ్గించి కమీషనర్సుకి అధికారాలు ఇవ్వడం అనేది మాత్రం సమంజసంగా లేదు. దీని గురించి పునరాలోచన చేయాలి. బిల్లుని సెలెక్టు కమిటీ అనండి లేకపోతే రెండు, మూడు రోజులలో అందరి నాయకులతో సమావేశం ఏర్పాటుచేసి కొద్దిపాటి సవరణలు చేసి ఈ బిల్లును పాస్ చేసుకోండి, ఆ విధంగా చేస్తే బాగుంటుందనే అభిప్రాయపడుతున్నాను. అవినీతి అనేది ఈనాడు మనం చేస్తున్నాము, మున్సిపల్ ఛైర్మన్‌గానీ, ఇతర అధికారులుగానీ ఉండవచ్చు, కానీ ఎన్నికయిన ప్రజాప్రతినిధులకు అధికారాలు తగ్గించి కమీషనర్సుకి అధికారాలు ఇస్తే ఇక ఆ ఛైర్మన్ ఎందుకు ఉన్నట్లు, ఎందుకోసం వారు ఎన్నిక కావడం? అసలు వారికి ఏ అధికారాలు లేకపోతే. అన్ని అధికారాలు అధికారులకు ఇస్తే, మున్సిపాలిటీలకు ఎన్నికలు జరపవలసిన అవసరం లేదు. రెండు సంవత్సరాలు జరిగినట్లే ఇట్లే జరపండి. కమీషనర్లకు అధికారాలు ఇవ్వండి. మున్సిపాలిటీలు రద్దుచేయండి. అలాంటి ప్రతిపాదనలు తీసుకురండి. మున్సిపాలిటీలలో ప్రజాప్రతినిదులు ఉన్నప్పుడు తగిన గౌరవాధికారాలు వారికి కావాలి, వారు ఏదయినా తప్పుచేస్తే వారిని మందలించి శిక్షించే అధికారాలు పెట్టుకోమనండి. వారికి పూర్తి అధికారాలు తీసివేసి నిర్వీర్యంచేసి ప్రజాస్వామ్య వ్యవస్థను నడపవద్దని మనవి చేస్తున్నాను. ఎన్నో సందర్భాలలో ఈ మున్సిపల్ కౌన్సిలర్స్ రెజల్యూషన్ పాస్ చేసే టైమ్స్, ప్రభుత్వం రిజెక్టు చేసి పంపుతున్నారు. ఇది మంచా, చెడా, సబబా, కాదా అనేదే కాకుండా పైవారి ఇష్టాఇష్టాలతో ఆధారపడి వారు ఏది అనుకుంటే దానికి ఆమోదం తెలపడం, లేకపోతే రిజెక్టు చేసి పంపుతున్నారు. దీనిని కూడా ఆలోచించాలి. మున్సిపల్ కౌన్సిలర్స్ ప్రభుత్వానికి ఏదయితే ప్రతిపాదనలు పంపుతున్నారో అవి ఎంతవరకూ సమంజసంగా ఉన్నాయో లేదో, ఏదయినా కారణం చెప్పి వాటిపై చర్యతీసుకుంటే బాగుంటుందని మీకు మనవిచేస్తున్నాను. వరంగల్, కర్నూల్ మరియు గుంటూరు ఈ మూడింటినే మాత్రమే కార్పొరేషన్లుగా గుర్తించడానికి ఎలిజిబిలిటీ ఉందని ఈ మధ్యనే పేపర్లలో ప్రకటన చూడడం జరిగింది. కానీ మిగతా పట్టణాలు ఉన్నాయి. వీటిలో కూడా జనాభా రీత్యా, ఆదాయ వనరుల రీత్యా ఎక్కువగానో, ఇంచుమించు సమానంగానే ఆ పట్టణాలతో ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. వాటి గురించి ఏమీ ప్రతిపాదించకుండా ఈ మూడింటిని మాత్రమే ఎందుకు ప్రతిపాదించారు. ఈ విషయము కూడా మంత్రిగారు ఆలోచన చేయాలి. ఏ ఏ పట్టణాలకు ఎలిజిబిలిటీ ఉందో వాటన్నింటికీ ఒకే విధంగా గుర్తింపు ఇవ్వాలి అని ఈ సందర్భంగా కోరుతున్నాను. ఈ బిల్లులో అంతకుమించి మంచి విషయాలు ఇన్‌కార్పొరేట్ చేశారు. వారికి ధన్యవాదాలు తెలుపుతూ, ముఖ్యంగా ఈ ప్రజాప్రతినిధులకు అధికారాలు తగ్గించవద్దనే, దానిని పునరాలోచించి ఈ బిల్లును పాస్ చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ, ఈ అవకాశాన్ని ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- ఇదివరకూ హైకోర్టు ఇచ్చిన కొన్ని తీర్పులూ, డిసిప్లినరీ యాక్షన్ విషయాలుగానీ అలాగే ఇతర పరిపాలన చిక్కుల నుండి బయటపడడం కోసం డిసిప్లిన్‌ని సమర్థవంతంగా ఇంపోజ్ చేయడం కోసం ఈ సవరణ తీసుకువచ్చాము అన్నారు. ఇదే సమయంలో జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రభుత్వం ఈ సభ ముందు ఉంచిన ఉద్దేశ్యాలను మేము శంకించడం లేదు కానీ ఆ ఉద్దేశ్యాలు సక్రమంగా నిర్వహించడానికి ఈ బిల్లు తోడ్పడుతుందా అనేదే కాస్త సందేహించాల్సి వస్తుంది. మిత్రులు చెప్పినట్లు ఇది పరిమితమయిన సమయం లోపల సెలెక్టు కమిటీకి పంపితే చాలా ప్రయోజనకరంగా ఉంటుంది, చాలా విషయాలు చర్చించవచ్చు. ఉదాహరణకు సెక్షన్ 328 సవరణలో ఏదయితే ఉందో ప్రాపర్టీ ట్యాక్స్ విధించే విషయమై షెడ్యూల్స్ మార్చే అధికారం శాసనసభ ముందు పెట్టకుండానే వారు చేసి ఆ తరువాత శాసనసభ ఆమోదం పొందవచ్చుననే రకంగా ఉంచుతున్నారు. బహుశా ఎన్నికయిన ప్రతినిధులకు ఉండవలసిన ప్రాధాన్యతను ఇది తగ్గించడం అనేది ఇందులో కూడా అగుపడుతుంది. పన్నులు అనేది షెడ్యూలు అనేది ఒకటి, రెండు రోజులలో అర్జెంట్‌గా చేయాలి అనేది కాదు. మార్కెట్ విలువ పెరిగినప్పుడు ప్రాపర్టీ ట్యాక్స్ షెడ్యూల్‌లో మార్పులు రావాలి అన్నప్పుడు శాసనసభలో పెట్టవచ్చు, చర్చించవచ్చు, మెజారిటీ ఉంది, సవ్యంగా ఏమయినా సూచనలు ఉంటే తీసుకోండి లేకపోతే ఎన్ని రకాల కట్టుదిట్టాలు ఉన్నప్పటికీ ఈ ప్రాపర్టీ ట్యాక్స్ విధించే విషయాల్లో అనేక రకాల అవకతవకలు జరుగుతున్నాయని మనవిచేస్తున్నాను. కాదూ, ఈ రకంగా హౌస్ ముందు ప్రవేశపెట్టకుండానే తమంతటామే చేసి అధికారాలను అధికారులకు కల్పించడం భావ్యం కాదు. అదే విధంగా ఎన్నికయిన కార్పొరేషన్‌లలో ఛైర్మన్‌గానీ, మిగతావారియొక్క అధికారాలు తగ్గించే ప్రయత్నం ఏమీ చేసినా ప్రజాస్వామికంగా ఉండదు. ఒక అంశంలో మాత్రం అంగీకరించవచ్చు. ఛైర్మన్ క్యాజువల్ వేకెన్సీ ఏర్పడితే ప్రత్యక్ష ఎన్నిక కాదు, ప్రత్యక్ష ఎన్నిక జరపాలంటే వెనువెంటనే జరిగేది కాదు. 3 నెలల నుండి 6 నెలల అన్నారు, అది సవ్యంగా ఉంది, అటువంటివి పెట్టవచ్చు. మిగతా విషయాలు జాగ్రత్తగా పరిశీలించాలి. మిత్రులు రాఘవరెడ్డి చెప్పినట్లు దీనిని సెలెక్టు కమిటీకి పంపించండి లేదా అధికారులనూ, ఫ్లోర్ లీడర్స్‌ని కూర్చోపెట్టి ఎక్రాస్ ది టేబుల్ చర్చించి శాసనసభలో ఆమోదించవచ్చు. దీనిని వచ్చే సెషన్స్ వరకూ వాయిదా వేయమని అడిగే ప్రసక్తి లేదు.

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- పురపాలక శాఖామంత్రి ఈ బిల్లు ఎందుకు ప్రవేశపెడుతున్నారో మాకు అర్థంకావడం లేదు. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజా ప్రతినిధులు ఉండాలి. ఎన్నికలు జరగాలి. అలా అయితే మున్సిపల్ కార్పొరేషన్లు బాగుపడే పరిస్థితి ఉంది. ఎన్నికలు జరపకుండా అధికారుల చేత నడిపించడానికి ఈ బిల్లు తీసుకురావడం వల్ల మాకు అనుమానం కలుగుతుంది. ఎందుకంటే బయట పురపాలక శాఖామాత్యులు రోజూ చెబుతున్నారు తాను వెంటనే జూన్, జూలై నెలలో ఎన్నికలు నిర్వహిస్తాను అనీ, సమగ్రమయిన చట్టాన్ని తీసుకువస్తాను అని పదే పదే చెప్పినా ప్రభుత్వం ఇప్పుడు కేవలం కమీషనర్లకు

అధికారం ఇచ్చి బిల్లును తీసుకురావడం రాజ్యాంగంలో ఇది ఎంతవరకూ సమంజసం అని మీద్వారా అడుగుతున్నాను. దీనికి ప్రభుత్వం స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. కానీ ఎన్నికలను ప్రక్కకు పెట్టి ఇలా చేయడంవల్ల మేము మా పార్టీ తరఫున దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. అయినప్పటికీ ప్రభుత్వం ఒక బిల్లును తీసుకువచ్చింది. మున్సిపాలిటీలలో, కార్పొరేషన్లలో జీతభత్యాలకు సరిపోలేని అస్తవ్యస్త పరిస్థితిలో దిగజారింది. ముఖ్యంగా హైదరాబాదుకి వచ్చినప్పుడు 'బల్దియా, ఖాయా, పియా చల్ దియా' ఈ రకంగా తయారయింది. మేము ఎన్నిసార్లు చెప్పినప్పటికీ, కార్పొరేషన్లలో కార్పొరేటర్స్ ఉన్నప్పటికీ ఎన్ని సలహాలు చెప్పినా వారు పట్టించుకొన్న పాపాన పోలేదు. మీద్వారా వారికి కొన్ని సూచనలు చెప్పదలచుకొన్నాను. కార్పొరేషన్లో పనిచేసే కొంత లిస్టు ఇచ్చారు. కమీషనర్ మొదలుకొని మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ వరకూ 35 పోస్టుల వరకూ ఉన్న లిస్టు ఉంది. అందులో హైదరాబాద్ సిటీకి వచ్చినప్పుడు ఇక్క 6 జోన్స్ ఉన్నాయి. మంత్రులకు చెపుతున్నాను కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు, ఒక అడిషనల్ కమీషనర్ ఒక ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ ఉండాలి. ఒక సిటీ ప్లానర్ ఉండాలి. వీరు ఉన్నట్లయితే చట్టబద్ధంగా ఈ రోజు ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ ఆపగలుగుతారు. వ్యాల్యుయేషన్ ఆఫీసర్లను సిటీ మొత్తములో ఎక్కువగా నియమించాలని కోరుతున్నాను మంత్రిగారు ఒక ప్లే గ్రౌండ్‌లో కమ్యూనిటీ హాలుకి శంకుస్థాపన చేస్తే కార్పొరేషన్ వారు అదే స్థలంలో కాంప్లెక్స్ కట్టుకోవడానికి కూడా పర్మిషన్స్ ఇస్తున్నారు. ప్లే గ్రౌండ్ విషయంలో పూర్తిగా ఒక అడిషనల్ కమీషనర్‌ని వేసినట్లైతే బాగుంటుంది. ప్రతిష్ఠమైన కమీషనర్స్‌ని నియమించినప్పుడు మనము ఏదైనా సాధించుతామని చెపుతున్నాను. ఎన్నికలు పెట్టమని మేము డిమాండ్ చేస్తున్నాము, కోర్టు ఆదేశించిన ప్రకారంగా ఎన్నికలు పెట్టాలి. నాలుగు సంవత్సరాలు పోతోంది ఎన్నికలు జరప కుండా కమీషనర్‌కి అధికారాలు కట్టబెట్టి ఈ ప్రభుత్వం కూర్చొంటోంది, అనే అనుమానం కలుగుతోంది.

శ్రీ డి. వీరభద్రరావు:- అధ్యక్షా, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అధికారాలు ఇచ్చే బదులు ఈ బిల్లులో అధికారాలు తగ్గించ డానికి ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా లెజిస్లేచర్‌లో ఉండేటటువంటి ఆస్తి పన్ను అనుసూచికల సవరణ అధికారాన్ని పూర్తిగా ప్రభుత్వానికి డెలిగేట్ చేస్తూ ఒక అమెండ్‌మెంట్ ఇందులో సూచించారు. రెండవది మునిసిపల్ ఛైర్మన్‌లకు ఉండే ప్రధానమైన అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ తీసివేస్తూ ఆ అధికారాలన్నీ మునిసిపల్ కమీషనర్‌కి అప్పచెపుతున్నారు. అంతే కాకుండా అప్పాయింట్‌మెంటులలో అవినీతి పేరుకుపోయిన పరిస్థితులు ఉన్నా గతంలో కౌన్సిల్‌తో కూడిన కమిటీకి అప్పాయింట్‌మెంట్ చేసే అధికారం ఉండేది, ఇప్పుడు దీనిని తొలగించి ప్రభుత్వం ఏదో ఒక ప్యానల్ ఏర్పాటుచేసి ఆ ప్యానల్‌కి పూర్తి అధికారాలు అన్నీ ఈ అమెండ్‌మెంట్‌లో తీసుకురావడం జరిగింది. దీనిని బట్టి చూస్తే పంచాయితీరాజ్ సంస్థలలో జిల్లాపరిషత్ అధికారాలను తీసివేయడం జరిగింది. జిల్లా ప్రణాళికా బోర్డు అధికారులు తీసివేయడం జరిగింది. ఈ రోజు ఈ మునిసిపాలిటీలలో ఉండే ప్రజాప్రతినిధులకు ఉండే

అధికారాలు తొలగించడానికి సంపూర్ణమైన ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా గతంలో అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ అనే అటువంటిది కమీషనర్‌కి ఉండాలని అన్నారు, ఇది బాగానే ఉంది. కానీ, ఆయనకు హెల్త్ ఆఫీసర్‌పైన కానీ, డి.పి.ఓ. పైన కాని కంట్రోల్ ఉండడం లేదు, వీరిలాంటి వారిపై ఏమైనా డిసిప్లినరీ యాక్షన్ ఇనీషియేట్ చేయాలంటే ఆ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన డైరెక్టరుకో, ఆరు సర్కిల్స్‌లో ఆరుగురిని, ఒక ఐ.ఎ.ఎస్. అధికారిని ఒక అడిషనల్ కమీషనర్‌గా పెడితే అక్కడ ఉన్న ప్రజలయొక్క స్థితిగతులు కానీ, అభివృద్ధి పన్నుల విషయంలో కానీ, టాక్స్ కలెక్షన్స్‌లో అంతా మెరుగుపరచుటకు అవకాశం ఉంటుంది. హైదరాబాదు పరిస్థితి చూసినట్లయితే విశాఖపట్టణంలో ఉన్న ప్రాపర్టీ టాక్స్ కంటే, విజయవాడలో ఉన్న ప్రాపర్టీ టాక్స్ కంటే తక్కువ శాతం వసూలు చేస్తున్న సందర్భం అద్దంపట్టినట్లు తెలుస్తుంది. "ఈనాడు" దినపత్రికలో మనం చూశాము పాత పట్టణములో ఉన్న "బార్కస్" ప్రాంత వాసులు టాక్స్ కట్టరు, కరెంటు టాక్స్ కట్టరు, అసలు అక్కడ లా అండ్ ఆర్డర్ లేదు, ఈవేళ హైదరాబాద్ సిటీకి ఆ బార్కాస్ మరొక ప్రాంతంగా తయారౌతుంది. అలాంటి ప్రదేశం కార్పొరేషన్ అధీనములో ఉన్నా, ఈ అధికారులు ఏమి చేస్తున్నారని అడుగుతున్నాను. 5 శాతం ఉన్న ఈ పెనాల్టీని మేము రెండు శాతం తగ్గించామని చెపుతున్నారు, ఈ ప్రభుత్వానికి ఈ మంత్రిగారికి మరొకసారి గుర్తు చేస్తున్నాను, ప్రాపర్టీ టాక్స్ కట్టకపోతే కోర్టు నుంచి ఆర్డరు తీసుకువస్తే వారికి కామూషీగా ఒక మాట కూడా చెప్పకుండా మూడు సంవత్సరాల ప్రాపర్టీ టాక్స్ తీసుకొని చప్పుడు కాకుండా వసూలు చేయడం జరుగుతోంది. పది సంవత్సరాలు గానీ, 20 సంవత్సరాలు కానీ ప్రాపర్టీ టాక్స్ కట్టవలసిన వాళ్ళు మూడు సంవత్సరముల టాక్స్ కట్టకుండానే మరి అడిగే అధికారం లేదని కోర్టునుంచి ఆర్డరు తీసుకువస్తే వసూలు చేయనటువంటి వాళ్ళు ఈవేళ కేవలం రెండు శాతం ఎందుకు పెట్టుకొన్నారని అడుగుతున్నాను. నిజంగా చిత్తశుద్ధి కలిగిన అధికారులతో పని చేయదలచుకొంటే ఈ చట్టంలో రెండు పర్సెంటు అవసరం లేదని చెపుతున్నాను. అయితే కార్పొరేషన్‌కు చెల్లించవలసిన ఆస్తి పన్నుతోపాటు అన్ని పన్నులు మరియు బకాయిలను, అవి భూమిశిస్తు బకాయిలు అయినా ఎట్లో అట్లు వసూలు చేయవలెనని చెప్పారు అది కేవలం చెప్పడానికి మాత్రమే ఉంది కానీ వసూలు చేస్తున్నారా అని అడుగుతున్నాను. ఇప్పుడు ఉన్న ఈ ప్రాపర్టీ టాక్స్‌ని ఈ కోర్టుల యొక్క ఆర్డర్స్‌తోటి మీరు ఏ మాత్రం పెనాల్టీ చేయలేకపోతున్నారు. హైదరాబాదు సిటీ కార్పొరేషన్‌కి 100 కోట్లు వచ్చే ప్రాపర్టీ టాక్స్ ద్వారా కేవలం 1/4 మాత్రమే వసూలు చేయగలుగుతున్నారు. ఈవేళ 75 కోట్ల రూపాయలు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేస్తున్నారా అని అడుగుతున్నాను. జోన్స్ వారీగా అడిషనల్ కమీషనర్స్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్‌ని పెట్టాలని కోరుతున్నాను. సిటీ అభివృద్ధి విషయములో జనాభా పెరుగుతున్నది, కాలనీలు పెరుగుతున్నాయి టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో అక్రమ కట్టడాలు మరియు ఎన్‌క్రోచ్‌మెంట్స్ జరుగుతున్నాయి కాబట్టి టౌన్ ప్లానింగ్‌ని పటిష్టముగా చేయాలంటే ఒక్కొక్క జోన్‌కి ఒక్కొక్క సిటీ ప్లానింగ్ ఆఫీసర్ని ఇవ్వాలని నేను గత 10 సంవత్సరాలుగా డిపార్ట్‌మెంట్ వారికీ, లేక చీఫ్ ఇంజనీర్‌తో వ్రాసి డిసిప్లినరీ యాక్షన్ ఇనీషియేట్ చేయవలసిన పరిస్థితి ఏర్పడుతోంది తప్ప అధికారాలు మునిసిపల్ కమీషనర్ కంట్రోల్‌లో ఉండడం లేదు. కాబట్టి దీనిని మునిసిపల్

కమీషనర్ కంట్రోల్‌లోకి పూర్తి యంత్రాంగాన్ని కమీషనర్ చేతుల్లోకి తెస్తే అది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎం.ఎల్.ఏ.లు ఎం.పి.లు గతంలో కౌన్సిల్‌కి ఎక్స్ అఫీషియో మెంబర్స్‌గా ఉంటున్నారు, ఇప్పుడు స్పెషల్ ఆఫీసర్ల అప్పాయింట్‌మెంట్ అయినప్పటినుంచి ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.లను పిలవడం లేదు అక్కడ వారు ఉన్నప్పటికీ మునిసిపాలిటీ తాలూకు అడ్మినిస్ట్రేషన్ లేకుండా పోతోంది, నాలెడ్జి లేకుండా పోతుంది. మీకు చెప్పవలసిన అవసరం లేదు అన్న రీతిలో బ్యూరోక్రసీ ప్రవర్తిస్తోంది. లాండ్స్ టాక్స్ విషయములో ఆస్థి పన్నుని సవరించిన ప్రయత్నం చేసినప్పుడు దానిపై కమీషనర్ తీసుకొనే నిర్ణయం కోర్టుకి కూడా వెళ్ళడానికి వీలు లేకుండా సవరణలు ఇందులో చేయడం జరిగింది. అయితే ఆస్థి పన్ను ఇంపోజ్ చేసినప్పుడు మునిసిపల్ కమీషనర్ ఏ విధంగా నీతిమంతంగా చేస్తారని అనుకొంటున్నారో అర్థము కావడం లేదు, టాక్స్ వసూలు విషయంలో ఇంపోజ్ చేసే అధికారాలు ఉన్నా పరిస్థితిలో ఇటువంటి వారిపై డిసిప్లినరీ యాక్షన్ తీసకోవడం ఎలా? ఈ యాక్టులో అమెండ్‌మెంట్లు తీసుకువచ్చినట్లైతే బాగుంటుంది. ఇటువంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:-గౌరవసభ్యులు చాలామంది మాట్లాడారు. శ్రీ జె.కె.రెడ్డిగారు శ్రీ ఓంకార్‌గారు, శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారు, శ్రీ రాఘవరెడ్డిగారు, ఇతరులు మాట్లాడారు. ఏదైతే ఇప్పుడు ప్రవేశపెట్టామో, దానిని 56 లోది అయినా కాలదోషం పట్టింది. అయినా ఈ యాక్టులలో ఛైర్మన్‌లకు, మేయర్‌లకు, కౌన్సిల్ లేకపోతే, ఏదైనా పవర్స్ డిక్రీస్ చేసే విషయంలేదు. ఎందుకంటే పాలసీ డెసిషన్స్ ఏవైతే వుంటాయో అవి మొత్తం వాళ్ళే తీసుకుంటారు. ఈవేళ నేను జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కూడా నేను వున్నాను. పాలసీ డెసిషన్స్ మొత్తం జిల్లా పరిషత్ జనరల్ బాడీ తీసుకుంటుంది. ఒక ఊరినుంచి ఒక ఊరికి రోడ్డు వేసినా, రోడ్డు బాగా చేయవలసి వున్నా అక్కడ మునిసిపాలిటీ చేయవలసి వుంది. దానిని మనం బడ్జెట్‌ను బట్టి చేయవలసి ఉంది. ఏది ఎక్కడ ఎలా చేయాలన్నది మాత్రం కమీషనర్లకు అధికారం వుండదు. ఈవేళ పట్టణ ప్రాంతాలలో, ఎక్కడ ఏ ప్రాంతంలో ఏ కార్యక్రమం చేపట్టాలన్నా, ఎక్కడ ఏ సవరణ చేయించాలన్నా అంతా అధికారుల చేతుల్లో వుంటుంది. పాలసీ డెసిషన్ మొత్తం కౌన్సిల్ తీసుకుంటుంది. యింకా యిప్పుడు కమీషనర్స్ టెండర్స్ పిలిచి ఛైర్మన్‌తో అగ్రిమెంట్ ఎగ్జిక్యూట్ చేసినప్పుడు, పని సకాలంలోకాక వేరే కాంట్రాక్టర్లను పెట్టవలసి వచ్చినప్పుడు, కాంట్రాక్టర్లను తొలగించవలసి వచ్చినప్పుడు కాంట్రాక్టరు కోర్టుకు పోయినప్పుడు, ఒక ఎలక్టెడ్ రెప్రజెంటేటివ్ పోయినట్లయితే కమీషనర్ దానిమీద సైన్ చేసినట్లయితే, ఆ కమీషనర్‌పైనే ఆ బాధ్యత వుంటుంది. అదీగాక కమీషనర్‌కు బాధ్యత అప్పగించినప్పుడు వాళ్ళమీద ఛైర్మన్‌గారికి ఒకవేళ ఏదైనా పొరపాటు జరిగి వున్నట్లయితే ఓవరాల్ కంట్రోలింగ్ వుంటుంది. ఛైర్మన్‌గారికి, మేయర్‌కు మొత్తం ఆ ఇన్‌స్టిట్యూషన్ మీద బాధ్యత, కంట్రోల్ వుంటుంది. ఎల్.డి.సి. మీద చర్యతీసుకోవాలన్నా ఈవాళ ఛైర్మన్‌గారు చర్యతీసుకోవాలంటే సాధ్యంకాదు. కాబట్టి కౌన్సిల్ చేతుల్లో, కమీషనర్ చేతుల్లో ఉంటుంది. ఇంకోటి పాత అనుభవం ప్రకారం నాకు ఒక ఎలక్టెడ్ బాడీకి అడ్మినిస్ట్రేటివ్ బడ్జెటరీ కంట్రోలు వున్నప్పుడు, బడ్జెటులో దేనికి ఎంత వుండాలని కంట్రోలు 2.00 మ.

వుండాలి గానే ఎగ్జిక్యూటివ్ యాక్షన్ ప్రకారం తీసుకుంటే అది చక్కగా వుంటుందని నా ఆలోచనా, నా అనుభవం. పెద్ద మునిసిపల్ కౌన్సిల్లో, సదరన్ స్టేట్స్‌లో వున్న పాట్రన్ చూసే, దీనిని మేము రూపొందించాము. ఇందులో ఏమీ తప్పులేదు. ఇందులో వెస్ట్ బెంగాల్ మరియు కేరళలను చూసి కూడా చేయడం జరిగింది. అదీగాక ఎస్టిమేట్స్ కమిటీ రిపోర్ట్స్, వాళ్ళ రెకమెండేషన్స్ కూడా వున్నాయి. ఈవేళ మనం పరిపాలనా వికేంద్రీకరణ అంటున్నాం. ప్రాపర్టీ టాక్స్ రేటు వేసినప్పుడు, ప్రాపర్టీ టాక్స్ కొరకూ, కమిటీ వేసి రేట్స్ రివైజ్ చేసి నప్పుడూ కౌన్సిల్స్‌కు అధికారం ఇస్తాము. అక్కడి బాడీస్ అక్కడ చేసుకుంటాయి. ఎక్కువ వేయాలా తక్కువ వేయాలాన్నది, ఆ అధికారం కౌన్సిల్‌కు వుంటుంది. అంతేగాక యిందులో ఏమీ క్రొత్త విషయాలు లేవు. కనుక దయచేసి ఈ బిల్లును ఆమోదించండని నేను అభ్యర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- మోషన్ మూవ్డ్.

(అంతరాయం)

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- ఫైనాన్షియల్ కాన్స్టంట్ అన్నారు. అదేమీ లేదు. వున్న బడ్జెట్ మేరకే అడిషనల్ కమీషనర్....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అకలీ సమస్య కాదు. కావాలనే చివరి నిమిషంలో ఎన్నికలు మీరు జరుపబోవడం లేదు. ఇల్లు సంగతి ఇల్లాలిని చూస్తే తెలుస్తుందని, వారి ముఖం చూస్తేనే తెలుస్తోంది. ఎన్నికలు జరపడం లేదని. ఎన్నికలు జరిపిన తరువాత వచ్చే బాడీకి ఏ అధికారాలుంటాయో? అసలు మొత్తం కమీషనర్ చేతికే అధికారం యిస్తే....

(అంతరాయం)

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- మీరు ఇలా అంటే ఎలా? అలాంటప్పుడు యిక్కడ ఈ 74వ అమెండ్‌మెంట్ ఎందుకు వస్తుంది. దాని ప్రకారం మనం ఒప్పుకున్నాం. యిక్కడ యిప్పుడు దాని ప్రకారమే ఈ అమెండ్‌మెంట్ ప్రతిపాదన చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పార్లమెంటులో ఏప్రిల్ నుంచే పాస్ అయింది. యిప్పటి దాకా వచ్చాం. అసలు టైము లేదనే, బిల్లు పెట్టడానికి తీరలేదు. దాని ప్రకారం ఎన్నికలు జరపడానికి తీరాలి. ఎన్నికల తరువాత వచ్చే కమిటీకి ఏమి అధికారం వుందో నిర్ణయించ డానికి మాత్రం అకలవుతున్నదంటూ, ఆదరాబాదరా కమీషనర్లకు అధికారాలు యివ్వడానికి మాత్రం తీరింది. లేకపోతే సెలక్టు కమిటీ వేయండి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అవసరం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- సెలెక్టు కమిటీ వేసి అమెండ్‌మెంట్ ఇవ్వాలి. దానిపై ఓటింగ్ ప్రెస్ చేయండి.

Sri P. Ashoka Gajapathi Raju:- In this taxation, I want clarification from the Minister. There are certain social legislations like rent control etc., etc. How does this Act interact with that of those governed under the social legislations. This part has not been defined anywhere. The Minister may enlighten us.

Sri M. Narasimha Reddy:- We have taken special provisions in the case of those Acts like the Rent Control, where the enhancement of the rent has not been made for a couple of years - in such cases, we are giving concessions. We are taking the same rent as is being done.

Sri P. Ashoka Gajapathi Raju:- Other social legislations are also there. Because, the social legislation will compound this problem.

Sri M. Narasimha Reddy:- We are exempting the Institutions from the levy of taxes. Educational Institutions and Hospitals.

Sri P. Ashoka Gajapathi Raju:- Educational Institutions and Hospitals and also there are other organisations.

Sri M. Narasimha Reddy:- We are exempting other institutions if they are found in the public interest. In individual cases, we will examine it.

Sri P. Ashoka Gajapathi Raju:- What is the authority that will determine it, in every single institution?

Sri M. Narasimha Reddy:- The Government will determine.

Sri P. Ashoka Gajapathi Raju:- This will run into thousands of institutions. My request to the Minister is, even at this stage, within the Session also, this Bill can be passed because all these aspects also require to be considered in detail.

Mr. Speaker:- It can also be conceded.

Sri P. Ashoka Gajapathi Raju:- Examining each individual case by the Government is a difficult task and it is a burden to the Minister. 24 hours would not be enough for the Minister to look into them.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, కారణాలు ఏవైనా కీలకమైన బిల్లులు వచ్చినప్పుడల్లా చివరి నిమిషంలో రావడం, హడావిడిగా వేయడం అనే పద్ధతి బాగలేదు.

మిస్టర్ స్పీకర్:- చివరి నిముషం అని కాదు. ఎంతసేపైనా కూర్చుందాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- బిల్లులు వచ్చినప్పుడు సమయం మిగలడం లేదు. అయితే దీనికి కారణం ఎవరు? అందరూ శ్రీవైష్ణవులే. మరి కారణం ఎవరు? అందుకని సమస్యను తమద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు కారణాలు చెప్పారు బాగుంది. యింత కీలకమైన దానిమీద, చట్టం సవరణ చేయబోయే దానిమీద వారం రోజులు పెట్టండి. వారం రోజులు ఒక కమిటీ వేయండి. లేదా ఈ సెషన్స్ అయ్యేలోపు ఒక సెలక్టు కమిటీ వేయండి. వారంలో పూర్తిచేయాలని చెప్పండి. హడావిడి పడకుండా చర్చల ద్వారా మంత్రిగారితో ముఖాముఖీ చర్చలు జరపడం ద్వారా, సభ్యులందరూ అర్థం చేసుకోవడానికి అవకాశం కల్పించండి. దాని స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి అవకాశం యివ్వండి. అందుకని నేను విజ్ఞప్తి చేసేది ఏమిటంటే దయచేసి సెలక్టు కమిటీ వేయండి. టైము పెట్టండి. ఈ సెషన్సులోనే పూర్తిచేద్దాము.

2.20 మ. శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, సెలక్టు కమిటీకి పంపించడానికి అవసరం నాకు ఏమీ కనిపించడంలేదు. ఇది పరిపాలనకు సంబంధించినది. ఏమిటంటే కొన్ని అధికారాలు ఏవైతే ఉన్నాయో ఎలక్టెడ్ బాడీ అధికారాలు 1956 నుంచి ఎట్లా వచ్చిందో కాని అందులో ఇప్పుడు కాంట్రాక్టు ప్రై స్పైన్ చేసే అధికారం ఛైర్మన్ నుంచి కమీషనరుకు, అధికారులను ఇన్వాల్వుచేశాము. ఇప్పుడు ఉండిన యాక్టును సెలక్టు కమిటీకి పెట్టమని కోరినప్పుడు అది కొన్ని సంవత్సరాలుగా ఆచరణలో ఉంటుంది కనుక ఇది పరిపాలనకు సంబంధించినది

Mr. Speaker:- There is an amendment to the Bill given notice of by Sarvasri B. Venkateswara Rao and others.

The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 1993 be referred to the Select Committee."

Sri P. Ashoka Gajapathi Raju.- We have a right to know about the amendment. They have a right to speak on it.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, దానిమీద అందరి అభిప్రాయాలు తీసుకోండి. కారణం మంత్రిగారు ఏమీలేదు అంటున్నారు. దీనిలో క్లాజు వారి చర్చ జరిగితే తప్ప దీంట్లో చాలా ప్రమాదం ఉంది. ఎన్నికైనటువంటి బాడీ కానీ ఎన్నికైనటువంటి ఛైర్మన్ కానీ, ఆ రకమైనటువంటి అధికారులు కుదించి బ్యూరోక్రసీ అధికారాలు అప్పగించే పరిస్థితి ఉంది. అందువల్ల మేము కోరేది ఎమిటంటే సెలక్టు కమిటీకి పంపించాలి దీనిమీద మేము ఒత్తిడి చేస్తున్నాము.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, ఇందాక శ్రీ బద్దం బాల్‌రెడ్డిగారు చెప్పినప్పుడు శ్రీ వెంకటేశ్వరరావు వినలేదు. చిన్న అధికారిని తీసివేసి పెద్ద అధికారులను పెట్టమని అంటే ఐ.ఎ.ఎస్ అధికారులను పెట్టమని. ఏదైనా కాని మనకు మంచి పరిపాలన కావాలి. పట్టణాలు బాగుపడాలి. నాకు ఏమీ లొసుగులు కనబడలేదు పవర్‌ను ఏది అయితే ఉన్నదో ఛైర్మన్‌కు గాని ఎన్నికైన బాడీ కాని అథారిటీతో దానిమీద విత్‌డ్రా చేయలేదు. కమీషనర్ ఎందుకొరకు కాంట్రాక్టు సైనింగ్ అదారిటీ ఇస్తున్నాము. బాద్యత కమీషనరుపై గాని ఇంజనీరుపైగాని లేనప్పుడు అంటే రేపు దానికొరకు అయినా ఒక పని చెడిపోవచ్చు. ఛైర్మన్‌గారు సంతకంచేశారు నాకేమీ బాధ్యత అనుకొంటాడు. కోర్టుకు పిలుస్తూ ఉంటారు అందుకొరకు నేను దక్షణాది రాష్ట్రాలలో ఎన్ని యాక్టులు ఉన్నాయో వాటిని పూర్తిగా పరిశీలించి ఈ యాక్టు తీసుకొంటున్నాము. దీనిలో కొత్తదనం ఏమీలేదు. దీనిని ఆమోదించ మని సభ వారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవండ్డి:- అధ్యక్షా, ఇప్పుడు ఎన్నికైన బాడీలేనప్పుడు ఇప్పుడు అధికారం అది కమీషనరుకు ఉంది స్పెషల్ ఆఫీసరుకు ఉంది. మంత్రిగారికి తొందర వచ్చింది. సెలక్టు కమిటీవేసి ఎన్నిక అయ్యే లోపల, అధికారులు మీరు, మేము చర్చించి దాని సంగతి కాస్త ఆలోచనచేసి మీకు చెబితే ఏది నిజమో మేము చెప్పింది నిజమో ఏ క్లాజులో ఏ అర్ధం వస్తుందో విషయాన్ని చర్చించ వచ్చు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, తమరు రోజు పేపర్లు చూస్తేనే ఉన్నారు. టీచర్ల అప్పాయింట్‌మెంట్‌లో కుంభకోణం జరుగుతోంది అని. రూపాయల్లో వస్తుంది. ఎందుకండి. డిస్ట్రిక్టు బాడీ ఏర్పాటుచేసి ఆ డిస్ట్రిక్టు బాడీలో ఛైర్మన్‌ను పెట్టుకోండి.

శ్రీ ఎన్. రామవరెడ్డి.- అధ్యక్షా, కౌన్సిల్ లేదు, ఛైర్మన్ లేదు. మంత్రిగారికి ఎట్లా అడ్డం వచ్చిందో చప్పండి. కమీషనర్ ఎట్లా వచ్చింది అర్ధం చేసుకోండి కాస్త

శ్రీ ఎం నరసింహారెడ్డి:- అధ్యక్షా, ఎప్పుడు అయితే కౌన్సిల్ ఉండేదో అది చాలా నాకు బాగా కనబడలేదు. దానిమీద అందరూ కూడా ఏకీభవించవలసిందని ఎందుకంటే డెవలప్ మెంట్ యాక్టివిటీస్ పవర్ తప్పకుండా ఎన్నికైన బాడీ చూడవలసిందే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అద్యక్షా, మంత్రిగారి వైఖరికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి పి.ఐ. (ఎం) పార్టీ గా. సభ్యులు వాకౌట్ చేశారు)

(Pause)

Mr. Speaker:- The amendment was moved and the amendment was negatived.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- అధ్యక్షా, ఎన్నికల కోసం ఆదుర్దాలేదు కాని ఈ సవరణ చేయించడానికి తాపత్రయం ఎందుకు? ఎన్నికలు చాలా సుదూర ప్రాంతాల్లో ఉన్నాయి. ఇప్పుడు దగ్గరలో లేవు. తొందర పడకండి. సెలక్టు, కమిటీకి పంపించి ఆమోదం తీసుకొందాము, ఏమి అయిపోతుంది. అందుకని మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. పార్టీ గా. సభ్యులు వాకౌట్ చేశారు)

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"Omit items (ii) and (iii) of sub-clause (26) of Clause 2."

and

"Renumber items (iv) and (v) as items (ii) and (iii) respectively in sub-clause (26) of Clause 2."

Mr. Speaker:- Amendments moved.

The question is:

"Omit items (ii) and (iii) of sub-clause (26) of Clause 2."

(Pause)

The amendment was adopted.

Mr. Speaker:- The question is:

"Renumber items (iv) and (v) as items (ii) and (iii) respectively in sub-clause (26) of Clause 2."

(Pause)

The amendment was adopted.

Mr. Speaker:- The question is:

"That Clause 2, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and the Clause 2 was added to the Bill.

CLAUSES 3, 4, 1 ENACTING' FORMULA & LONG TITLE

Mr. Speaker:- The question is:

"That Clauses 3, 4, 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 3, 4, 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

'That the Andhra Pradesh Municial Laws (Second Amendment) Bill, 1993 be passed."

Mr. Speaker:- Motion moved.

This question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 1993 be passed.

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## ప్రకటన

## 23·12·93 తేదీన చేపట్టబోవు బిల్లుల గురించి

## ANNOUNCEMENTS

Mr. Speaker:- I am to announce that the following Bills will be taken up on the 23rd Decemebr, 1993:

1. The A.P. Record of Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 1993.
2. The A P. (Regulation of appointments to Public Service and Rationalisation of Staff Pattern and Pay Structure) Bill, 1993.

and

3. The A.P. Electricity Duty (Amendment) Bill, 1993.

## సభా కార్యక్రమము

శ్రీ కె జానారెడ్డి:- అధ్యక్షా, తమ అనుమతితో గౌరవ సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను· మన వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఒక ప్రదర్శన జరపబడుతుంది· అక్కడ పరిశోధన గురించి కొత్త వంగడాల గురించి ఇతర అనేక వ్యవసాయ విషయాలను గురించి విజ్ఞానాన్ని అలవర్చుకోడానికి చూడడానికి వేల్పనటువంటి ప్రదర్శన ఏర్పాటు అయినది· సాయంత్రం 4 గంటలకు రాదల్చుకున్న శాసన సభ్యులను తీసుకుపోవడం జరుగుతుంది· ఇక్కడ ఉన్నటువంటి బస్సులలోనే ఎం ఎల్·ఏ· క్వార్టర్సునుంచి తీసుకుపోవడం జరుగుతుంది

## లఘుచర్చ

## రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితి

30 Mr. Speaker.- Now, short discussion on Drought Situation.

శ్రీ డి. వీరభద్రరావు:- అధ్యక్షా, కరువు గురించి ప్రభుత్వం యిచ్చినటువంటి నివేదికను చూడడం జరిగింది కాని ఆ నివేదికలో సంపూర్ణమైనటువంటి వివరాలు ఇవ్వలేదు. మిగిలిన వివరాలు ఉదయానికి సరఫరాచేస్తే ఉపయోకరంగా ఉంటుందని ఆశిస్తున్నాను

శ్రీ కె. రాంరెడ్డి:- అధ్యక్షా, వారు అడిగినట్లుగా ఫర్దర్ యిన్ఫర్మేషన్ ఏదీ వచ్చేదిలేదు. We have directed Collectors to furnish reports. ఇది డిసెంబరు నెల. డిసెంబరు నెలలో డ్రౌట్ గురించి ఎసెస్ చేయడానికి అవకాశంలేదు. వచ్చే జనవరిలో ఏ పరిస్థితులు ఎట్లా వస్తాయో - అయినా డ్రింకింగ్ వాటర్ విషయములో ఎంప్లాయ్‌మెంట్ ప్రొవైడ్ చేసే విషయంలో We have asked how much is required. We are taking all steps for providing drinking water and for employment generation. ఫర్దర్ డీటేల్స్ కావాలంటే టైము తీసుకుంటుంది Therefore, I request డ్రౌట్ గురించి డిస్కషన్ చేసే బదులు యిన్ఫర్మేషన్ పాసాన్ చేయండి

శ్రీ డి. వీరభద్రరావు:- అధ్యక్షా, ఇందులో 47 కోట్లు కరువుకొరకు విడుదల చేసినట్లుగా వుంది. కాని ఏ జిల్లాకు ఎంత యిచ్చారనేది లేదు.

శ్రీ కె. రాంరెడ్డి:- ఆ ఇన్ఫర్మేషన్ వుంది.

Mr. Speaker:- If the Members want Discussion may be taken up. రేపు యీ సబ్జెక్టు మీద డిస్కషన్ అవసరం లేదుగదా

శ్రీ డి వీరభద్రరావు:- జిల్లావారీగా యిన్ఫరేషన్ యివ్వమనండి.

Mr. Speaker:- Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 2.34 p.m. to meet again at 8.30 a.m. Thursday, the 23rd December, 1993)